సోమవారం
23•12•2019
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 178
• పేజీలు : 14 + 16

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE






ఆదివారం రాజ్‌భవన్‌లో విందు సందర్భంగా హాజరైన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులతో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్

## రాజ్‌భవన్‌లో రాష్ట్రపతికి విందు

**హైదరాబాద్, నమసే తెలంగాణ:** శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గౌరవార్థం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఆదివారం రాత్రి రాజ్‌భవన్‌లో విందు ఏర్పాటుచేశారు. కుటుంబసభ్యులతో విందుకు హాజరైన రాష్ట్రపతికి గవర్నర్ పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు.వి ందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు మహమూద్ అలీ, జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, త్రివిధ

మిగతా 2వ పేజీలో

# ప్రగతి లేకుంటే వేటే!

## పల్లె ప్రగతి పరిశీలనకు ఫ్లయింగ్ స్క్వాడ్స్

జనవరి 1 నుంచి గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు.. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో తనిఖీ వ్యవస్థ

ఒక్కో అధికారికి ర్యాండమ్‌గా వివిధ జిల్లాల్లో 12 మండలాలు.. పనిచేయని అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలు.. పల్లె ప్రగతిపై సమీక్షలో సీఎం కేసీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

పల్లె ప్రగతి కార్యక్రమాల పనితీరును పరిశీలించేందుకు జనవరి ఒకటో తేదీ నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను నియమిస్తున్నామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వెల్లడించారు. ఈ ఫ్లయింగ్ స్క్వాడ్స్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాల పురోగతిని వాటి నాణ్యతను తనిఖీచేసి ప్రభుత్వానికి నివేదికలు అందిస్తాయని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమ పురోగతిపై ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ స్వచ్ఛతకు అద్దం పట్టేలా పచ్చనైన పరిశుభ్రమైన పల్లెల కోసం సెప్టెంబర్ మొదటి




వారం నుంచి 30 రోజులపాటు నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమం జనాదరణ పొందిందన్నారు. పల్లె ప్రగతిలో స్థానికులు భాగస్వామ్యం పంచుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలను ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రజలు చూపిస్తున్నంత ఉత్సాహాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు చూపించడం లేదనే ఫిర్యాదులు, సూచనలు తనకు క్షేత్రస్థాయినుంచి అందుతున్నాయని.. అందుకే వందశాతం ఫలితాలను రాబట్టడానికి తనిఖీలు నిర్వహించి.. దిద్దుబాటు చర్యలు చేపడతామని సీఎం తెలిపారు. పరిస్థితులను బట్టి పల్లె ప్రగతి కార్యక్రమ పురోగతిని తనిఖీచేస్తామని కార్యక్రమం ప్రారంభంలోనే చెప్పినట్టు గుర్తుచేశారు. ఇందులో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటుచేసి పనితీరు మెరుగుపరుచుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టంచేశారు.

**అధికారులు, ప్రజాప్రతినిధులదే బాధ్యత**

పంచాయతీరాజ్‌శాఖలో పనిచేసే అన్ని స్థాయిల్లోని సిబ్బందికి వారి జీవితంలో ఊహించని విధంగా పదోన్నతులను కల్పించామని సీఎం గుర్తుచేశారు. గ్రామ కార్యదర్శుల నియామకం చేపట్టడం నుంచి ఎంపీవో, ఎంపీడీవో, డీఎల్పీవో, డీపీవో, జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈవోతోపాటు అన్ని స్థాయిల్లో వ్యవస్థను పటిష్ఠపరిచి శాఖను సజీవంగా తీర్చిదిద్దామని తెలిపారు. వ్యవస్థను బలోపేతం చేసిన తర్వాత ఫలితాలు మెరుగ్గా రావాలని ప్రభుత్వం ఆశించడం సహజమేనన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా 339 కోట్ల రూపాయలను

మిగతా 2వ పేజీలో

## నలుగురు ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ములుగు జిల్లా కలెక్టర్ 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి నారాయణరెడ్డిని బదిలీచేసి.. నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమించింది. నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న 2007 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ఎం రామ్మోహన్‌రావును బదిలీ చేసి, పోస్టింగ్ ఇవ్వలేదు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి పమేలా సత్పతిని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది.ఆ మె

మిగతా 2వ పేజీలో



## విండీస్‌పై ఘనవిజయం

- వరుసగా పదో వన్డే సిరీస్ నెగ్గిన టీమ్‌ఇండియా
- చివరి వన్డేలో 4 వికెట్ల తేడాతో భారత్ గెలుపు
- రాణించిన విరాట్, రోహిత్, రాహుల్

**ప్రియమైన** ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన టీమ్‌ఇండియా విజయంతో ఏడాదిని ముగించింది. పదమూడేండ్లుగా భారత్‌పై సిరీస్ నెగ్గాలని చూస్తున్న కరీబియన్లను మరింత నిరీక్షణకు గురిచేస్తూ.. వెస్టిండీస్‌పై వరుసగా పదో ద్వైపాక్షిక సిరీస్‌ను పట్టేసింది. ముగ్గురు మొనగాళ్లు రోహిత్ శర్మ (63 బంతుల్లో 63; 8 ఫోర్లు, 1 సిక్స్), లోకేశ్ రాహుల్ (89 బంతుల్లో 77; 8 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ విరాట్ కోహ్లీ (81 బంతుల్లో 85; 9 ఫోర్లు) అర్ధశతకాలతో అదరగొట్టడంతో కటక్‌లో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లకు 315 పరుగులు చేస్తే.. లక్ష్యఛేదనలో విరాట్ సేన 48.4 ఓవర్లలో 6 వికెట్లకు 316 పరుగులు చేసింది. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్', రోహిత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

వివరాలు ఆటలో



ఆదివారం జైపూర్‌లో రాజస్థాన్ సీఎం గెహ్లాట్ నాయకత్వంలో సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీ దృశ్యం

## దేశవ్యాప్తంగా ర్యాలీలు

సీఏఏకి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు

రాజస్థాన్‌లో సీఎం గెహ్లాట్ సారథ్యంలో భారీ ర్యాలీ

దేశ రాజధానిలో పలుచోట్ల ప్రదర్శనలు

## దేశమంతటా ఎన్నార్సీ ఉండదు

పార్లమెంట్ లేదా క్యాబినెట్‌లో చర్చించలేదు

ఎలాంటి నిర్బంధ కేంద్రాలు లేవు: ప్రధాని మోదీ వివరణ



ఆదివారం ఢిల్లీ ర్యాలీలో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

5

### గోలీమారో సాలోంకో..!

**సీఏఏకు మద్దతుగా నాగపూర్‌లో భారీ ర్యాలీ**

**దేశద్రోహులను కాల్చిపారేయండంటూ నినాదాలు**

# గోదావరి @ 400 టీఎంసీలు

సీఎం కేసీఆర్ ఆశయ సాధన దిశగా వేగంగా అడుగులు.. ఈ ఏడాదిలో గోదావరి జల వినియోగం 200 టీఎంసీలు

రిజర్వాయర్లలో మరో 200 టీఎంసీలకు పైగా నిల్వ ఉన్న నీరు.. కాళేశ్వరంతో మారుతున్న తెలంగాణ జల ముఖచిత్రం

త్వరలోనే 400 టీఎంసీలకు చేరనున్న వినియోగం

కన్నెపల్లి గ్రావిటీ కెనాల్‌లో పారుతున్న గోదావరి నీళ్లు



**విస్తారంగా** వర్షాలు పడ్డా.. పుష్కలంగా వరద వచ్చినా.. గోదావరిలో ఏడాదికి 90 టీఎంసీల నీటి వినియోగమే గగనం. ఇది నిన్నటి తెలంగాణ. రాష్ట్రం వచ్చి ఆరేండ్లయింది. గోదావరి జలాల వినియోగం అనూహ్యంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి రావడంతో సాగునీటిరంగ ముఖచిత్రమే కొత్త పుంతలు తొక్కుతున్నది. ఇప్పటికే వంద టీఎంసీలకు పైగా గోదావరి జలాల వినియోగాన్ని దాటిన తెలంగాణ.. ఈ నీటి సంవత్సరం ముగిసేలోపు రెట్టింపు వినియోగం దిశగా ముందుకు పోతున్నది. ఏ జలాశయంలోనూ నీటి నిల్వలు తగ్గకుండా కాళేశ్వరం ప్రాజెక్టు భరోసా కల్పిస్తున్నది. ఇప్పటికిప్పుడు 200 టీఎంసీలకు పైగా జలాల వినియోగానికి చేరుకోవడం విశేషం. రానున్న జూన్ నుంచి జలాల వినియోగం మరింత పెరుగనుండగా రెండుమూడేండ్లలో సీఎం కేసీఆర్ సంకల్పానికి అనుగుణంగా ఒక్క కాళేశ్వరంతోనే 400 టీఎంసీల గోదావరి జలాలనువిని యోగించుకొనే స్థాయికి తెలంగాణ చేరుకోనున్నది.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రాష్ట్రంలో వందల కిలోమీటర్ల మేర గోదావరి కళకళలాడుతున్నది. జలాల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్నది. చరిత్రలో ఊహించని విధంగా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. చారిత్రక ప్రాజెక్టులు సజీవ జలధారలతో పునర్జీవం పొందాయి. ఈ ఏడాది కాళేశ్వరం శకం ప్రారంభమైంది. జూన్ 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైన తర్వాత ఎల్లంపల్లి, శ్రీరాజరాజేశ్వర జలాశయంతోపాటు ఎస్సారెస్పీ పునర్జీవ పథకాన్ని కూడా ఈ ఏడాది అందుబాటులోకి తేవడంతో రాష్ట్ర సాగునీటి రంగం కీలక మలుపు తిరిగింది. తాజా నీటి సంవత్సరంలో గోదావరి వరదల తీరు కొంత విచిత్రంగానే ఉన్నది. ప్రాణహితకు కొంత ఆలస్యంగా వరదలు వచ్చినప్పటికీ.. వందల టీఎంసీల కొద్దీ ఉధృతంగా ప్రవహించినప్పటికీ.. ఎగువనుంచి శ్రీరాంసాగర్‌కు చుక్కనీరులేదు. ఈ క్రమంలో ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలిస్తుండగానే కడెం నుంచి భారీగా వరద వచ్చింది. మరోపక్క ఎల్లంపల్లి నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి నీటిని తరలిస్తున్న సందర్భంలో అనూహ్యంగా శ్రీరాంసాగర్‌కు వరద వచ్చింది. ప్రభుత్వం నిరంతరంగా వచ్చిన వరదను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ.. వచ్చిన నీటిని వచ్చినట్లుగా చెరువులకు మళ్లించింది. దీంతో శ్రీరాంసాగర్ చరిత్రలో మొట్టమొదటిసారిగా కాకతీయ కాల్వ చిట్టచివరి భూముల వరకు గోదావరి జలాలు పుష్కలంగా అందడంతో మొట్టమొదటిసారిగా

మిగతా 6వ పేజీలో



## వైభవంగా మల్లన్న కల్యాణం

పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి హరీశ్‌రావు

3

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 93.00 | రిటైల్ లైవ్ | 115.00 |
| డ్రెస్డ్ | 167.00 | స్కిన్‌లెస్ | 190.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 415.00 | రంగారెడ్డి | 415.00 |
| మెదక్ | 415.00 | కరీంనగర్ | 418.00 |
| వరంగల్ | 418.00 | డజన్ ధర | 66.00 |

# సగం బడ్జెట్ స్వాహా!

ఓమ్నిమెడి, తేజాఫార్మా కంపెనీలకు దోచిపెట్టిన ఐఎంఎస్ అధికారులు

మూడేండ్లలో ఓమ్ని మెడికి 203 కోట్లు.. తేజాఫార్మాకు 100 కోట్ల నిధుల అప్పగింత

ఐఎంఎస్ స్కాంలో మరిన్ని చీకటి కోణాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ**



విచ్చలవిడి దోపిడీ.. ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము వచ్చింది వచ్చినట్లే బినామీ కంపెనీల ఖజానాకు బదిలీ.. ఎవరూ పట్టుకోరన్న ధైర్యం.. ఎప్పటికీ పట్టుబడమన్న అహంకారం.. వెరసి ఐఎంఎస్ (ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్) మందుల కొనుగోలు కుంభకోణం కేసులో మాజీ డైరెక్టర్ దేవికారాణి, ఆమె అనుంగు సహచరులు రెచ్చిపోయిన తీరు నిత్యం అవినీతి కేసులను విచారించే అవినీతి నిరోధకశాఖ అధికారులను సైతం విస్మయానికి గురిచేస్తున్నది. స్కాం వెలుగులోకి వచ్చి మూడు నెలలైనప్పటికీ.. ప్రతిరోజూ తిరిగి కొత్తగానే మొదలైనట్టుగానే కనిపిస్తున్నది. దర్యాప్తు లోతులను తవ్వేకొద్దీ కొత్త కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. రోజుకో చీకటికోణం బయటపడుతున్నది. అరెస్టుల సంఖ్య ఒక్కొక్కటిగా పెరుగుతున్నకొద్దీ.. కేసు ఊహించని మలుపులు తిరుగుతున్నది. మందుల కొనుగోళ్లకోసం గత మూడేండ్లలో ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో దాదాపు సగం బడ్జెట్‌ను కేవలం రెండు కంపెనీలకే కట్టబెట్టిన తీరు ఏసీబీ అధికారులను షాక్‌కు గురిచేసింది. ఐఎంఎస్ స్కాంలో ప్రధాన నిందితులుగా ఉన్న ఓమ్ని మెడి, తేజా ఫార్మా కంపెనీలు.. వాటికి అనుబంధంగా నెలకొల్పిన డొల్ల కంపెనీలకు గత మూడేండ్లలో ఏకంగా

మిగతా 6వ పేజీలో

## క్యాష్ లాగే, మీ డిజిటల్ మనీని కూడా భద్రపరుచుకోండి



#OnTheSafeSide

**UPI PINను రహస్యంగా ఉంచుకోండి**
UPI PIN అనేది, మీ ATM PIN లాంటిదే. దాన్ని ఎవరికీ చెప్పకండి

**నమ్మదగిన యాప్‌లను మాత్రమే డౌన్‌లోడ్ చేయండి**
హానికరమైన యాప్‌లతో ప్రమాదం పొంచి ఉంటుంది. అవి మీ స్క్రీన్ మీద టైప్ చేసే పేమెంట్ వివరాలతో సహా, మీ వ్యక్తిగత సమాచారాన్ని యాక్సెస్ చేయగలవు

**BHIM UPI యాప్‌లో లేదా నమ్మదగిన యాప్‌లలో పేమెంట్ చేసేటప్పుడు మాత్రమే మీ UPI PIN ఎంటర్ చేయండి**
ఎవరైనా ఏదైనా వెబ్‌సైట్ లేదా ఫారంలను ఒక లింక్ ద్వారా పంపితే, వాటిలో మీ UPI PIN ఎంటర్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండండి

**డబ్బు అందుకోవడానికి UPI PIN ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు**
మీ డబ్బు అటు వైపు వెళుతోందా, ఇటు వైపు వస్తోందా అన్నది గమనించండి. మీరు వేరొకరికి పేమెంట్ చేస్తున్నప్పుడు మాత్రమే UPI PIN ఎంటర్ చేయాల్సి ఉంటుంది. మీకు డబ్బు వస్తున్నట్లయితే ఆ అవసరం ఉండదు

**కస్టమర్ కేర్‌ను పేమెంట్ యాప్ ద్వారా మాత్రమే సంప్రదించండి**
సరైన కస్టమర్ సపోర్ట్ వివరాల కోసం మీ పేమెంట్ యాప్‌లోని హెల్ప్ లేదా సపోర్ట్ విభాగాలను చూడండి. ఇంటర్నెట్‌లో లభించే అనధికారిక నెంబర్లను ఉపయోగించకండి. అవి మోసపూరితం కావొచ్చు

ప్రజలను అప్రమత్తం చేయడం కోసం Google Pay జారీ చేసిన ప్రకటన

G Pay



ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఇచ్చిన విందుకు హాజరైన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ కూడా ఉన్నారు.



రెడ్‌క్రాస్ సొసైటీ రూపొందించిన మొబైల్ యాప్‌ను రాజ్‌భవన్‌లో ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు. చిత్రంలో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ తదితరులు కూడా ఉన్నారు.



# రాజ్‌భవన్‌లో రాష్ట్రపతికి విందు

మొదటిపేజీ తరువాయి...

దళాల అధికారులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### రెడ్‌క్రాస్ సొసైటీ యాప్‌ను ఆవిష్కరించిన రాష్ట్రపతి

విందు సందర్భంగా రాష్ట్రపతి కోవింద్.. రెడ్‌క్రాస్ సొసైటీ రూపొందించిన మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గుడ్ గవర్నెన్స్.. రెడ్‌క్రాస్ సొసైటీ కోరిక మేరకు యాప్‌ను రూపొందించింది. యాప్‌ను తయారుచేసిన అతికొద్ది రోజుల్లోనే 13 లక్షల మంది సభ్యులుగా చేరినట్టు గవర్నర్ కార్యదర్శి తెలిపారు. రాజ్‌భవన్ స్కూల్‌లో పదోతరగతి చదువుతున్న మృదులకు మొదటి మొబైల్ యాప్ సభ్యత్వ సర్టిఫికెట్ రాష్ట్రపతి చేతులమీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రపతికి తెలంగాణ పుస్తకాన్ని బహూకరించారు. గవర్నర్ తమిళిసై రాష్ట్రపతికి గిరిజనుల నృత్య ప్రదర్శన చిత్ర కళాఖండం బహూకరించారు.

# వచ్చే ఏడాది మూడు ఎమ్మెల్సీలు ఖాళీ

- 2020 ప్రథమార్ధంలో నాయిని, కర్నె ప్రభాకర్, రాములునాయక్ పదవీకాలం పూర్తి
- నిజామాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీకి ఎన్నిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వచ్చేఏడాది గవర్నర్ కోటాలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మాజీ మంత్రి నాయిని నరసింహారెడ్డి, ప్రభుత్వవిప్ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ రాములునాయక్ పదవీకాలం 2020 సంవత్సరం ప్రథమార్థంలోనే ముగియనున్నది. జూన్ 19న నాయిని నర్సింహారెడ్డి, ఆగస్టు 17న కర్నె ప్రభాకర్ పదవీకాలం పూర్తికానున్నది. మరో ఎమ్మెల్సీ రాముల్‌నాయక్ పదవీకాలం మార్చి 2న ముగియనున్నది. రాములునాయక్‌పై ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల కింద అనర్హత వేటు పడగా.. ఆయన కోర్టుకు వెళ్లడంతో తుది తీర్పు రావాల్సి ఉన్నది. పదవీకాలం ముగిసేవరకు తుదితీర్పు రాకుంటే కొత్తవారిని నామినేట్ చేసుకోవచ్చు. వీరితోపాటు నిజామాబాద్ జిల్లాలో స్థానికసంస్థల కోటాలో ఎన్నికైన భూపతిరెడ్డి స్థానం ఇప్పటికే ఖాళీగా ఉంది. ఆయనపై పార్టీ ఫిరాయింపుల కింద అనర్హత వేటుపడటంతో ఆ స్థానం ఖాళీ అయింది. అయితే సరిపడా స్థానికసంస్థలు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఇక్కడ ఎన్నిక జాప్యమవుతున్నది. మున్సిపల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే ఎన్నిక జరుగనున్నది.

# ప్రగతి లేకుంటే వేటే!

మొదటిపేజీ తరువాయి...

ఎప్పటికప్పుడు ప్రభుత్వం విడుదల చేస్తున్నదని చెప్పారు. పల్లెను అభివృద్ధిపథంలో నడిపించే దిశగా జిల్లాల కలెక్టర్లను నిరంతరం అప్రమత్తంచేస్తూ తగిన సూచనలిస్తున్నామని, పంచాయతీరాజ్ చట్టంలో కూడా కలెక్టర్లకు ఆ మేరకు అధికారాలను దఖలుపరిచామని సీఎం తెలిపారు. పచ్చదనం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు గ్రామస్థాయిలో పని వ్యవస్థలను కూడా పటిష్ఠం చేశామన్నారు. గ్రామోద్యోగుల జీతాలు కూడా పెంచినామని చెప్పారు. ఇందుకు సంబంధించి పలు స్కీంలను కూడా అమలుపరుస్తున్నామని.. ఇన్ని రకాల చర్యలు తీసుకున్న తర్వాత కూడా పల్లెల్లో ప్రగతి అనుకున్నవిధంగా ముందుకు పోకపోతే అది కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులదే బాధ్యత అని సీఎం స్పష్టంచేశారు. 'పల్లెలను బాగుచేసుకోవడం కన్నా ప్రభుత్వానికి మించిన పనిలేదు. అధికారుల మీద ప్రజా ప్రతినిధులమీద విశ్వాసంతోనే, వారికి కావాల్సినంత వెసులుబాటును.. సమయాన్నిచ్చినం. అందుకే తనిఖీల కోసం ఆత్రపడలేదు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని భావిస్తున్నం. వచ్చేవారంలో రానున్న నూతన సంవత్సరం జనవరి మొదటి తేదీనుంచి పల్లె ప్రగతి తనిఖీ కార్యక్రమం ప్రారంభించనున్నాం. ఇది ఎవరినీ ఇబ్బంది పెట్టడానికి కాదు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందచేయడానికి మాత్రమే' అని సీఎం కేసీఆర్ వివరించారు.



ఆదివారం ప్రగతిభవన్‌లో పల్లె ప్రగతి కార్యక్రమ పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావు, కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ రఘునందన్‌రావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, డైరెక్టర్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

### సివిల్‌సర్వీస్ అధికారులతో తనిఖీ వ్యవస్థ

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఎస్ క్యాడర్లనుంచి ఉన్నతాధికారులతో తనిఖీ వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి అధికారికి రాండమ్ పద్ధతిలో వివిధ జిల్లాల్లోని 12 మండలాల చొప్పున ఆకస్మిక తనిఖీకోసం బాధ్యతలను అప్పగిస్తామని తెలిపారు. ఎవరికి ఏ మండలాన్ని అప్పగిస్తామనేది ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని చెప్పారు. అకస్మికంగా విడుతలవారీగా నిర్వహించే తనిఖీల ద్వారా పల్లె పురోగతి క్రాస్‌చెక్ అవుతుందని తద్వారా ప్రభుత్వానికి సరైన సూచనలు సలహాలు అందుతాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో అలసత్వం వహించినట్టు రుజువయిన అధికారుల మీద, వంద శాతం పనిచేయని సర్పంచుల మీద, తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఏమాత్రం శషభిషలు కానీ మొహమాటాలు కానీ వుండవని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా అలసత్వం వహించినట్టు తేలిన అధికారులను క్షమించే ప్రసక్తేలేదన్నారు, వారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. తనిఖీల కార్యాచరణను సీఎం కేసీఆర్ వివరిస్తూ 'ఫ్లయింగ్ స్క్వాడ్స్ చేపట్టే ఆకస్మిక తనిఖీల ద్వారా, పల్లె ప్రగతి కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రదర్శించిన చిత్తశుద్ధిని వారి శక్తిసామర్థ్యాలను ప్రభుత్వం అంచనా వేస్తది. పంచాయతీరాజ్ అధికారులకు, ప్రజా ప్రతినిధుల పనితీరుకు ఒక పరీక్ష వంటిదే.. నూతన నియామకాలు చేపట్టి వారికి పదోన్నతులు ఇచ్చి అధికార వ్యవస్థను ఏర్పాటు చేసి, కావాల్సినంత ఆర్థిక వనరులను అందుబాటులోకి తెచ్చిన తర్వాత కూడా గ్రామాల్లో అనుకున్నమేర పని జరగకపోతే దానికి అర్థం లేదు.. ఇంత జరిగినంక కూడా గ్రామాలు బాగుపడకపోతే ఇక జీవితంలో అవి బాగుపడవు. అట్లా కావడానికి వీల్లేదు' అని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. గ్రామాలన్నీ అద్దంలా తీర్చిదిద్దేవరకు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం విశ్రమించదని సీఎం గట్టిగా చెప్పారు. పల్లె ప్రగతి కార్యక్రమం గురించి ప్రభుత్వం సీరియస్‌నెస్‌ను వివరించిన ముఖ్యమంత్రి... 'అత్యవసర పనిమీద బెంగళూరు వెళ్లవలసిన పంచాయతీరాజ్ కమిషనర్ రఘునందన్‌రావు ప్రయాణాన్ని వాయిదావేయించి మరీ సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నం.. అంటే అర్థం చేసుకోవాలె' అని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావు, కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ రఘునందన్‌రావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, డైరెక్టర్ శ్రీదేవి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ముహూర్తం

సూర్యోదయం: 6.45 గంటలకు

సూర్యాస్తమయం: 5.38 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం ద్వాదశి మధ్యాహ్నం 1.41 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం: విశాఖ సాయంత్రం 5.40 వరకు, తదుపరి అనూరాధ, అమృతఘడియలు: ఉదయం 9.14 నుంచి 10.46 వరకు, రాహుకాలం: ఉదయం 8.07 నుంచి 9.29 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 11.50 నుంచి మధ్యాహ్నం 12.34 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.45 నుంచి 3.28 వరకు, వర్జ్యం: రాత్రి 9.33 నుంచి 11.07 వరకు.

# ప్రగతిపథంలో డిఫెన్స్ స్టార్టప్‌లు

- సరికొత్త ఆవిష్కరణలతో సత్తాచాటుతున్న హైదరాబాద్
- రాడార్‌ను పరీక్షించేందుకు నూతన సాంకేతికత
- మానవరహిత హెలికాప్టర్ ఆవిష్కరణ
- టీ-హబ్ చేయూతపై స్టార్టప్ నిర్వాహకుల సంతోషం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

హైదరాబాద్ వేదికగా పనిచేస్తున్న పలు స్టార్టప్‌లు రక్షణరంగంలో దూసుకెళ్తున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన టీఎస్‌ఐపాస్, టీ-హబ్ ద్వారా తమకు ఇతోధిక తోడ్పాటు లభిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆయా స్టార్టప్‌ల నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. టీఎస్‌ఐపాస్ అద్భుతమైనదని, పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రోత్సాహాన్ని అందజేస్తుండటంతో ప్రపంచంలోని అనేక పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయని, రక్షణరంగంలో భారత్-అమెరికా మధ్య భాగస్వామ్యం బలపడటంలో హైదరాబాద్ ముఖ్య భూమిక పోషిస్తున్నదని హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ జోయిల్ రిఫ్‌మన్ ఇటీవల జరిగిన భారత్-అమెరికా రక్షణ ఒప్పందాల సదస్సులో అన్నారు. రక్షణరంగంలో నూతన ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా ఆవిర్భవిస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు వినియోగించే విమానంతోపాటు అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎఫ్-16 యుద్ధ విమాన రెక్కలు, అపాచీ, చినూక్ హెలికాప్టర్ల విడిభాగాలు హైదరాబాద్‌లో తయారవుతున్న విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఆ సదస్సులో గుర్తుచేశారు. రక్షణరంగానికి చెందిన అనేక సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయి. వీటిలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబోరేటరీ (డీఆర్డీఎల్), అడ్వాన్స్‌డ్ న్యూమరికల్ రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ గ్రూప్ (అనురాగ్), డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ లాబోరేటరీ (డీఎల్ఆర్ఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ (బెల్), భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) లాంటి సంస్థలు ప్రధానమైనవి.




మాయ సీఎన్ 50 హెలిక్యాప్టర్

### రాడార్‌ను పరీక్షించేందుకు కొత్త సాంకేతికత



రక్షణ విభాగంలో రాడార్ వినియోగం అత్యంత ముఖ్యం. దీన్ని రూపొందించేందుకు కోట్లు ఖర్చవుతుంది. రాడార్‌ను పరీక్షించడమూ భారీ ఖర్చుతో కూడిన వ్యవహారమే. చిన్న డ్రోన్లను గుర్తించడం ఇప్పటికీ పెద్దసవాలే. ఈ సమస్యకు పరిష్కారంగా మేము నూతన సాంకేతికతను అభివృద్ధిచేశాం. దీని సాయంతో రాడార్‌ను పరీక్షించే సమయంలో ఒక్క ఎయిర్‌క్రాఫ్ట్‌ను వినియోగించకుండా నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించడం సాధ్యమవుతుంది. తద్వారా ఖర్చు తగ్గుతుంది. ఈ సాంకేతికతను అభివృద్ధిచేసి ఇద్దరు క్లయింట్లకు అందజేశాం. నూతన ఆవిష్కరణలు చేస్తున్నవారికి తెలంగాణ ప్రభుత్వం, టీహబ్ తోడ్పాటునందిస్తున్నాయి.

**- సత్యగోపాల్, ఫౌండర్ అండ్ సీఈవో, కాన్‌స్టెల్లి సిగ్నల్స్ ప్రైవేట్ లిమిటెడ్**

### భారత్‌లో తొలి మానవరహిత హెలికాప్టర్



భారత్‌లో తొలిసారి మానవరహిత హెలికాప్టర్‌ను అభివృద్ధిచేశాం. బైక్‌పై 50 కి.మీ. ప్రయాణించేందుకు ఎంత ఖర్చవుతుందో ఈ హెలికాప్టర్ ద్వారా ప్రయాణానికి కూడా దాదాపు అంతే ఖర్చవుతుంది. పెట్రోల్, కిరోసిన్‌తో నడిచేలా దీన్ని అభివృద్ధిచేశాం. రక్షణ, నిఘా కార్యకలాపాలకు, చిన్న ఆయుధాల ప్రయోగానికే కాకుండా అగ్రికల్చర్, రెస్క్యూ, మైనింగ్ రంగాల్లో దీన్ని వినియోగించవచ్చు. ఇప్పుడున్న డ్రోన్లకు దీనికి చాలాతేడా ఉంటుంది. ఈ హెలికాప్టర్ చిన్నగా బైక్‌సైజ్‌లో ఉంటుంది. 9,000 అడుగుల ఎత్తువరకు ఎగురుతుంది. 10 కేజీల బరువును మోసుకెళ్లగలదు. గంటకు 60 కి.మీ. వేగంతో 50 కి.మీ ప్రయాణిస్తుంది. దీన్ని ఎక్కడైనా ల్యాండింగ్, టేకాఫ్ చేసుకోవచ్చు. రెండు గంటలపాటు ఎగురుతుంది. విదేశాల్లో రూ.70 కోట్ల వరకు ధరపలికే ఈ హెలికాప్టర్‌ను స్వదేశంలో రూ.9 కోట్లకే అందుబాటులోకి తీసుకొస్తాం. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇది అందుబాటులోకి వస్తుంది. టీ-హబ్ దేశంలోనే అత్యుత్తమ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తున్నది. **- శ్రీకాంత్ చింతపట్ల, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, హిందుస్థా యుఏవీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్**



నారాయణరెడ్డి



ఎం రాంమోహన్ రావు



అనురాగ్ జయంతి



పమేలా సత్పతి

# నలుగురు ఐఏఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటివరకు ల్యాండ్ అక్విజిషన్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ విభాగం డైరెక్టర్‌గా పనిచేశారు. ఖమ్మం సబ్‌కలెక్టర్‌గా ఉన్న 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతిని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వీ వెంకటేశ్వర్లుకు ములుగు జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్కే జోషి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు.

## దిశ నిందితుల మృతదేహాలకు నేడు రీపోస్టుమార్టం

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** దిశ కేసులోని నలుగురు నిందితుల మృతదేహాలకు హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో సోమవారం ఉదయం రీపోస్టుమార్టం జరుగనున్నది. హైకోర్టు ఆదేశాల మేర కు ఢిల్లీ ఎయిమ్స్ ఫోరెన్సిక్ బృందం.. రీపోస్టుమార్టం నిర్వహించనున్నది. ఆ వైద్యబృందం ఆదివారం హైదరాబాద్‌కు చేరుకున్నది. ఎయిమ్స్ ఫోరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ సుధీర్‌గుప్తా పర్యవేక్షణలో డాక్టర్ ఆదర్శకుమార్, డాక్టర్ అభిషేక్‌యాదవ్, డాక్టర్ వరుణ్‌చంద్ర.. మృతదేహాలకు రీపోస్టుమార్టం నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నట్టు చెప్పారు. ఆ వెంటనే మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉన్నది.




తెలంగాణ కళాభారతిలో ఏర్పాటుచేస్తున్న పీవీ నరసింహారావు ప్రాంగణం హోర్డింగ్

### లోకం పోకడ




ఆ పర్యటనలేవో సంక్రాంతి రోజు చేస్తే ఇంకా బావుంటుంది సార్!

# జ్ఞాన తెలంగాణ నిర్మిద్దాం

- హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్
- నేటినుంచి జాతీయ పుస్తక ప్రదర్శన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 33వ జాతీయ పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం (తెలంగాణ కళాభారతి) వేదికగా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ సోమవారం ప్రారంభిస్తారని తెలిపారు. ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమవారం నుంచి జనవరి 1 వరకు ప్రదర్శన కొనసాగుతుందని, దీనికి పదిలక్షలమంది వస్తారని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సాహిత్యసేవకు గుర్తుగా ఆయన పేరుతో ప్రాంగణం ఏర్పాటుచేశామని, ప్రధాన వేదికకు నోముల సత్యనారాయణ, పుస్తకావిష్కరణల వేదికకు సీ రాఘవాచారి పేర్లు పెట్టామని, మాదిరెడ్డి సులోచన ద్వారం, అబ్బూరి ఛాయాదేవి ద్వారాలను ఏర్పాటుచేశామని చెప్పారు. ప్రవేశ రుసుం రూ.10గా నిర్ణయించామని, విద్యార్థులు, జర్నలిస్టులకు ఉచిత ప్రవేశమని చెప్పారు. పుస్తకాలు కొన్నవారికి మొక్కలను బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించినట్టు గ్రీన్‌చాలెంజ్ కోఫౌండర్ రాఘవ, ప్రతినిధి కిశోర్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ కార్యదర్శి చంద్రమోహన్, నిర్వాహకులు కోయ చంద్రమోహన్, బ్రహ్మం, శోభన్, ఖయ్యూం, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం తెలంగాణ కళాభారతిలో మీడియాతో మాట్లాడుతున్న జూలూరు గౌరీశంకర్

### హైదరాబాద్ బుక్ ఫెయిర్ విశేషాలు

**ప్రదర్శనలో మొత్తం స్టాళ్లు:** 330

**అందుబాటులో ఉండే పుస్తకాలు:** 5 భాషలకు సంబంధించినవి

**సమయం:** సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు.. ఆదివారం, సెలవు రోజుల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు



పుస్తక ప్రదర్శన కోసం సిద్ధమవుతున్న స్టాల్



ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, ప్రసాదాన్ని అందజేస్తున్న మండలిలో చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



కొమురవెల్లి మల్లన్న కల్యాణం సందర్భంగా మంగళ సూత్రాలను చూపిస్తున్న పురోహితులు.. భక్తితో చేతులెత్తి మొక్కుతున్న జనం



మల్లికార్జునస్వామికి సమర్పించేందుకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తలపై ఎత్తుకొని వెళ్తున్న మంత్రి టీ హరీశ్‌రావు. చిత్రంలో మండలిలో చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి కూడా ఉన్నారు.

# వైభవంగా మల్లన్న కల్యాణం

## పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి హరీశ్‌రావు

- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- సీఎం ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి హరీశ్‌రావు
- సీఎం కేసీఆర్‌కు మల్లన్న తలంబ్రాల అందజేత



**సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** తెలంగాణ కొంగుబంగారం కొమురెల్లి మల్లన్న కల్యాణం ఆదివారం కమనీయంగా జరిగింది. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునస్వామివారి ఆలయానికి చెందిన తోటబావి ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ వేడుకకు ఆర్థికశాఖ మంత్రి టీ హరీశ్‌రావు.. కార్మికశాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, మండలి చీఫ్‌విప్ బీ వెంకటేశ్వర్లు, జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డితో కలిసి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. మహారాష్ట్ర తంబులూరు రంబాపూరి మఠంశాఖ సంస్థానాధీశుడు శివానంద శివాచార్యుల పర్యవేక్షణలో కల్యాణ మహోత్సవం జరిగింది. మల్లన్న కల్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవార్ల తరపున మహాదేవుని వంశస్థులు, స్వామివారి తరపున పడిగన్నవారి వంశస్తులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అర్చకులు, ఆలయం నుంచి పోలీసుబొమ్మ, రాతిగీరలతోపాటు ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. మేళతాళాలు, కోలాటం, చెక్కభజనలతో సందడిగా స్వామివారిని ఊరేగించారు. వేదపాఠశాల విద్యార్థుల శివకీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. వీరశైవ ఆగమ పండితులు, పురోహితులు, వేదపాఠశాల విద్యార్థులు స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొమురవెల్లి గ్రామ సంప్రదాయం ప్రకారం సర్పంచ్ సార్ల లత, ఒగ్గు పూజారులు పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలను సమర్పించారు. ఈ వేడుకలో జెడ్పీచైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎస్సీఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ మేక సంతోష్, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయసమితి అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది మల్లన్నసాగర్‌కు నీళ్లు

సీఎం కేసీఆర్ సిద్దిపేట జిల్లాలో నిర్మించిన రెండు రిజర్వాయర్లకు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌గా నామకరణం చేశారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మల్లన్నను దర్శించుకుని, కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం భక్తుల ఆనవాయితీ అన్నారు. మల్లన్న దేవుడు, కొండపోచమ్మ అమ్మవారు భక్తులను ఎలా చల్లగ చూస్తున్నారో, రేపు మల్లన్నసాగర్‌లో, కొండపోచమ్మసాగర్‌లో వచ్చే నీళ్లు రైతులను చల్లగా చూస్తాయన్నారు. గోదావరి జలాలు కాళేశ్వరం విగ్రహాన్ని అభిషేకం చేసుకుని మల్లన్న పాదాలు తాకి మల్లన్నసాగర్‌లోకి అక్కడి నుండి కొండపోచమ్మ రిజర్వాయర్‌కు వెళుతాయన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లకు గోదావరి నీళ్లను వచ్చే కల్యాణానికి తీసుకు వచ్చే విధంగా మల్లన్న దేవుడి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కొమురవెల్లి అంటే గుర్తుకు వచ్చేది పట్నం, బోనం అని చెప్పారు. రంగుల రంగుల పట్నంవేసి మధ్యలో నిమ్మకాయ పెట్టి జంగు కొట్టి పిలిస్తే వచ్చే దేవుడు మల్లన్న అని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రయత్నం వల్లనే మల్లన్న దేవాలయం అభివృద్ధి జరుగుతున్నదని.. గత రెండు, మూడేండ్లలో రూ.30 కోట్ల అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రాబోయే రోజుల్లో మల్లన్న ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పుట్టమట్టితో ఏర్పడి, 500 ఏండ్ల చరిత్ర ఉన్నకొమురవెల్లి మల్లన్న విగ్రహం ఈ ఆలయంలో ఉండటం విశేషమని చెప్పారు. కొమురవెల్లి మల్లన్న జాతరంటే అసలు సిసలైన తెలంగాణ జాతర అని, ఆయన ఆశీస్సులతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలమైందని మంత్రి హరీశ్‌రావు చెప్పారు.

# కరీంనగర్ ఐటీ టవర్ సిద్ధం

- 30న కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- హైదరాబాద్ తర్వాత అతిపెద్ద ఐటీ టవర్
- మూడువేల మందికి ఉద్యోగాలు: మంత్రి గంగుల కమలాకర్



ఈ నెల 30న ఐటీ టవర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కే తారకరామారావు హాజరుకానున్న సమావేశం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్ తర్వాత కరీంనగర్‌లో నిర్మిస్తున్న అతిపెద్ద ఐటీ టవర్ ప్రారంభోత్సవానికి సిద్ధమయింది. దాదాపు మూడువేల మందికి ఉద్యోగావకాశాలు లభించే ఈ టవర్‌ను ఈ నెల 30న ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారయింది. ఈ సందర్భంగా ఐటీటవర్ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నేతృత్వంలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించి.. ఎక్కడి యువతకు అక్కడే ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంచేసిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగానే కరీంనగర్‌లో ఐటీ టవర్ ఏర్పాటుకు 2018 జనవరి 8న ఆయన శంకుస్థాపనచేశారు. ఈ టవర్‌కోసం దిగువమానేరు జలాశయం పక్కన మూడెకరాల స్థలం కేటాయించగా.. రూ.34 కోట్లతో నిర్మాణం పూర్తయింది. 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల ఈ టవర్‌లో ఐదుఫ్లోర్లు ఉన్నాయి. ఈ టవర్ నిర్మాణ పనుల్లో మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక చొరవచూపుతూ వచ్చారు. డిజైన్ల నుంచి మొదలు ఫ్లోరింగ్ వరకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేయడంతోపాటు నిరంతరం పర్యవేక్షించారు. రెండేండ్లలో పూర్తిచేస్తామనే హామీమేరకు పనులు పూర్తిచేయించడంలో కీలకపాత్ర పోషించారు. ప్లగ్ అండ్ పే సిస్టమ్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ టవర్ మొత్తం సెంట్రల్ ఏసీతో ఉంటుంది. ముఖ్యంగా ఒక్కో ఫ్లోర్‌లో ఒక షిఫ్టులో 200ల మంది పనిచేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. అలా ఐదుఫ్లోర్లలో ఒకే షిఫ్టులో వెయ్యిమంది పనిచేసేందుకు కావాల్సిన వసతులు కల్పించారు. మూడుషిఫ్టుల్లో కలిపి మూడువేల మందికి ఇక్కడ ఉద్యోగఅవకాశాలు కల్పించాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, మంత్రి గంగుల కమలాకర్ నిర్ణయించారు. రెండేండ్లలోనే 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల ఐటీ టవర్‌ను ఏర్పాటుచేయడంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతున్నది.

### పదివేల మంది యువతతో బహిరంగ సభ: మంత్రి గంగుల కమలాకర్

మంత్రి కేటీఆర్ చేతులు మీదుగా ఐటీ టవర్ ప్రారంభోత్సవం సందర్భంగా బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించినట్టు మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సభా ఏర్పాట్లతో పాటు ఐటీటవర్ పనులను ఆదివారం పరిశీలించారు. పదివేల మంది యువత హాజరవుతారని, అందుకనుగుణంగా ఏర్పాట్లుచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సీఎం కేసీఆర్ పాలనకు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ విజన్‌కు కరీంనగర్ ఐటీటవర్ నిదర్శనంగా నిలుస్తుందని గంగుల పేర్కొన్నారు. కరీంనగర్ ఐటీ టవర్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి ఇప్పటికే 14 కంపెనీలు ముందుకొచ్చాయని తెలిపారు. టవర్ ప్రారంభం నాటికే యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని చెప్పారు.

## మెట్రో ప్రయాణం మరింత సులువు

- నేటినుంచి క్యూఆర్ కోడ్ టికెటింగ్ అమలు
- ప్రత్యేక యాప్ రూపకల్పన
- వివిధ వ్యాలెట్ల ద్వారా చెల్లింపునకు అవకాశం



**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** మెట్రో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు హైదరాబాద్ మెట్రోరైలు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టికెటింగ్ విధానాన్ని అమల్లోకి తెస్తున్నది. సోమవారం నుంచి క్యూఆర్ కోడింగ్ ద్వారా టికెట్ తీసుకొనే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నది. ఇందుకోసం ఎల్‌అండ్‌టీ సంస్థ సరికొత్త యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టరై.. స్టేషన్‌కు రాకుండానే టికెట్లు పొందే సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. స్టేషన్లలో ఉన్న ఆటోమెటిక్ ఫేర్ కలెక్షన్ (ఏఎఫ్‌సీ) మెషిన్లు ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద క్యూఆర్ కోడ్‌తో స్కాన్ చేసుకొని ప్రయాణించవచ్చు. టికెట్ తీసుకోవడానికి కౌంటర్ల వద్ద క్యూలో నిలబడటం, స్మార్ట్ కార్డులు రీచార్జ్ చేసుకోవడం, కాయిన్స్ తీసుకొని వాటిని జాగ్రత్త పరుచుకోవడం కొంత ఇబ్బందితో కూడిన వ్యవహారం. ఇటువంటి సాధారణ ఇబ్బందులు కూడా లేకుండా ప్రయాణికుల దగ్గర ఉన్న ఆండ్రాయిడ్, ఐవోఎస్ మొబైల్‌ఫోన్ సౌకర్యంతో టికెట్లు తీసుకొనేలా యాప్ తయారుచేశారు. ఈ యాప్‌లోకి వెళ్లి ఎక్కాల్సిన స్టేషన్, దిగాల్సిన స్టేషన్ పేర్లను నమోదుచేస్తే చెల్లించాల్సిన టికెట్ చార్జి కనిపిస్తుంది. పేమెంట్ పూర్తికాగానే యాప్‌లో టికెట్ కనిపించడంతోపాటు మొబైల్‌కు మెసేజ్ వస్తుంది. దీంతోపాటు స్టేషన్ ప్రవేశంలో క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసి మెట్రోరైలు ఎక్కిన తర్వాత గమ్యస్థానానికి సంబంధించిన ఎగ్జిట్ గేట్ ఏఎఫ్‌సీ దగ్గర క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కూడా వ్యాలెట్ నుంచి టికెట్ చార్జి మొత్తం చెల్లింపు జరుగుతుంది.

## బహుమతుల పేరిట బురిడీ

- హైదరాబాద్ వ్యాపారి నుంచి 1.37 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** సోషల్ మీడియాలో పరిచయమైన ఓ మహిళ.. తన వ్యాపారం బాగా నడిచేందుకు దేవుడికి ప్రార్థనలు చేస్తే మంచి బహుమతి ఇస్తానంటూ హైదరాబాద్ వ్యాపారిని మోసం చేశారు. చార్మినార్ సమీపంలోని దివాన్ దేవుడి ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారికి సోషల్ మీడియాలో విక్టోరియా అనే మహిళ పరిచయమైంది. లండన్‌లో ఉండి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానంటూ విక్కీ ట్యాగ్‌లైన్‌తో ఫేస్‌బుక్‌లో పోస్టింగ్ పెట్టింది. దీనికి సదరు వ్యాపారి స్పందించి ఆమెతో చాటింగ్ చేశాడు. వారంలో మెక్సికో ప్రాజెక్ట్ రిజల్ట్ ఉంది, దాని గురించి దేవుడిని ప్రార్థించు అంటూ కోరింది. తన ప్రాజెక్ట్ సక్సెస్ అయితే ఊహించని బహుమతి పంపుతానంటూ నమ్మించింది. వారం తరువాత చాటింగ్ చేసిన ఆ మాయాలేడి.. తన ప్రాజెక్ట్ సక్సెస్ అయినందున బంగారం, చేతి గడియారం, నెక్లెస్, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు, కొన్ని పౌండ్లు బహుమతిగా పంపుతున్నానంటూ చెప్పింది. మరుసటిరోజు ఢిల్లీ విమానాశ్రయం నుంచి కస్టమ్స్ అధికారులం మాట్లాడుతున్నామంటూ వ్యాపారికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు.. లండన్ నుంచి బంగారు ఆభరణాలు, బ్రిటన్ పౌండ్లు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు వచ్చాయని, కస్టమ్స్ చెల్లించి తీసుకోవాలని సూచించారు. దఫదఫాలుగా ఆయనతో రూ. 1,37,499 డిపాజిట్ చేయించారు. ఇంకా డబ్బులు చెల్లించాలని అడగడంతో అనుమానం వచ్చిన సదరు వ్యాపారి.. సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


TS RTC
ఈ-టెండర్ ప్రకటన



నేటి మీ కపిల్‌చిట్స్ తో పొదుపు ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
39 YEARS Safeguarding Trust
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి ఎర్రబెల్లిని గజమాలతో సత్కరిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు



వరంగల్‌లో ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడుతున్న రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి. చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి, ఎంపీ పసునూరి తదితరులు ఉన్నారు.

# రైతు కో-ఆర్డినేటర్లకు విశేషాధికారాలు

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు

రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా అభినందనసభలో మంత్రి ఎర్రబెల్లి

ఆరునెలల్లో ప్రతి ఎకరాకు నీరు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**వరంగల్, నమస్తే తెలంగాణ:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారిగా ఆదివారం వరంగల్‌కు విచ్చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రైతులను చైతన్యవంతులను చేయడానికే సీఎం కేసీఆర్ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు సమన్వయ సమితులను ఏర్పాటుచేశారని అన్నారు. రైతు సమన్వయ సమితి సభ్యులకు రాబోయే రోజుల్లో విశేష అధికారాలు ఇవ్వబోతున్నామని.. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై సీఎం కేసీఆర్ బిల్లు తీసుకొస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో సర్పంచ్‌ల కంటే రైతు సమన్వయ సమితి సభ్యులు పవర్‌ఫుల్‌గా ఉంటారని చెప్పారు. రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను అన్నింటా సమర్థుడైన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అప్పగించడం అభినందనీయమని ఎర్రబెల్లి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా పథకాలతో వ్యవసాయానికి పెట్టుబడి, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని అన్నారు. బీజేపీ నాయకులు రాష్ట్రానికి వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా రైతు సమన్వయ సమితి కృషి చేయాలని సూచించారు.

### వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులు: పల్లా

వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులను జోడించి దేశంలోనే తెలంగాణను మోడల్‌గా నిలుపుతామని రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశం అనుసరిస్తున్నదని చెప్పారు. రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో రాబోయే ఆరునెలల్లో ప్రతిఎకరానికి నీళ్లందిస్తామని తెలిపారు. ప్రపంచం అబ్బురపడేలా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను మూడేళ్లలో పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని చెప్పారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో రైతు సమన్వయ సమితి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. రైతులకు ఎంతమేరకు సేవచేయాలో శక్తి వంచన లేకుండా చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, శంకర్‌నాయక్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, ములుగు, జనగామ జిల్లాల జెడ్పీ చైర్మన్లు మారెపల్లి సుధీర్‌కుమార్, గండ్ర జ్యోతి, కుసుమ జగదీశ్, పాగాల సంపత్‌రెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రైతు సమన్వయసమితి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లావుల లలితా యాదవ్, మాజీమంత్రి బస్వరాజు సారయ్య, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవిందర్‌రావు, ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### టీఆర్‌ఎస్ శ్రేణుల ఘనస్వాగతం..

రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి తొలిసారిగా వరంగల్‌కు వచ్చిన సందర్భంగా టీఆర్‌ఎస్ శ్రేణులు జనగామ జిల్లా పెంబర్తి నుంచి అపూర్వస్వాగతం పలికాయి. పెంబర్తిలోని కాకతీయ కళాతోరణం వద్ద ఎమ్మెల్యే టీ రాజయ్య, జనగామ జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. కళాకారుల నృత్యాలు, డప్పుచప్పుళ్లతో ప్రత్యేక వాహనంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి ర్యాలీగా వచ్చారు. జనగామలో ఎంపీ మాలోత్ కవిత, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎడవెల్లి క్రిష్ణారెడ్డి తదితరులు స్వాగతం పలికారు. రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ మీదుగా వరంగల్‌లోని మడికొండ, కాజీపేట, హన్మకొండ పట్టణాల నుంచి వరంగల్‌లోని సభాస్థలి వరకు టీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి.


శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటి
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, ములుగు గ్రా & మం, సిద్దిపేట్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నోటిసు నం. 02-03/19-20 తేది: 19.12.2019
పని పేరు: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం, దూలపల్లి గ్రామం, గవర్నమెంట్ సీడ్ ఫారం వద్ద ఇంటిగ్రేటెడ్ స్పైస్ ప్రాసెసింగ్ యూనిట్ మరియు ఇతర భవనాల స్థాపన. అంచనా వ్యయం: రూ. 5,71,49,531.00, అంచనా కాంట్రాక్టు విలువ: రూ. 4,40,19,625.00 (1వ పిలుపు), 2) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం, దూలపల్లి గ్రామం, గవర్నమెంట్ సీడ్ ఫారంకు బాహ్య అభివృద్ధి పనులు. అంచనా వ్యయం: రూ. 3,23,50,469.00, అంచనా కాంట్రాక్టు విలువ: రూ. 2,52,33,360.00 (1వ పిలుపు), డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం: 23.12.2019న సా. 5.00 గం||, బిడ్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేది & సమయం: 07.01.2020న మ. 3.00 గం||, బిడ్ల దాఖలుకు చివరి తేది & సమయం: 07.01.2020న సా. 5.00 గం||. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 09.01.2020న మ. 3.00 గం||. ధర బిడ్ తెరుచు తేది: 13.01.2020న సా. 4.00 గం|| సంప్రదించు అధికారి మరియు సంప్రదించు వివరాలు: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ 9441540008. తదుపరి వివరాల కొరకు www.eprocurement.gov.in & https://tender.telangana.gov.in దర్శించగలరు.
సం/-ఎస్టేట్ ఆఫీసర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్
దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ కాంప్లెక్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్-500028. ఫోన్ నం:లు 23391598, ఫ్యాక్స్ నం: 23313136.
Rc.No.TENDERS/1312/2019 టెండరు ప్రకటన తేది: 18-12-2019
2020-21 విద్యా సంవత్సరం కొరకు TSWR విద్యాసంస్థల యొక్క విద్యార్థులకు బహిరంగ టెండర్ ద్వారా దిగువ ఐటంల సరఫరా కొరకు రిజిస్టర్డ్ తయారీదారులు/ పంపిణీదారులు/ అధీకృత డీలర్లు/ ప్రభుత్వ సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. క్ర.సం. 1) టెండర్ పేరు : 26 జూనియర్ కళాశాలల కొరకు ల్యాబ్ ఫర్నీచర్, ముగింపు తేది మరియు సమయం : 06-01-2020న మ|| 3.00 గం.ల కు, సీల్డు టెండర్లు తెరచు తేది మరియు సమయం : 06-01-2020న సా. 4.00 గం||, క్ర.సం. 2) టెండర్ పేరు : 28 TSWR డిగ్రీ కళాశాలల కొరకు కెమిస్ట్రీ, బోటనీ, జువాలజి, మైక్రో బయాలజి కొరకు ల్యాబ్ కెమికల్స్ మరియు ఇతర కన్స్యూమబుల్స్, ముగింపు తేది మరియు సమయం : 07-01-2020న మ. 3.00 గం||, సీల్డు టెండర్లు తెరచు తేది మరియు సమయం : 07-01-2020న సా. 4.00 గం||. ''సెక్రటరి, TSWREI సొసైటీ, హైదరాబాద్'' పేరున పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పైన చూపిన ఐటంల కొరకు క్ర.సం. 1 కొరకు రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) మరియు క్ర.సం. 2 కొరకు రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు మాత్రమే) యొక్క చెల్లింపుపై తేది : 24-12-2019న ఉ|| 11.00 గం|| నుండి సా|| 5.00 గం|| మధ్య అన్ని పని రోజుల్లో సెక్రటరీ, TSWREI సొసైటీ, DSS భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్-500028 కార్యాలయం నుండి నియమ నిబంధనలతో కూడిన టెండర్ షెడ్యూలును పొందవచ్చు. (దీనికి సెక్రటరి యొక్క ఆమోదం కావలెను)
సం/- R.S. ప్రవీణ్ కుమార్, సెక్రటరి
DIPR RO No. 560-pp/CL/Advt/1/2019-20, Dt: 21/12/2019

## పుస్తకం – చెట్టూ

**అక్షరాల విత్తనాలు** నాటి చూడు..
అది మెల్లమెల్లగా చిరు మొక్కలాగా కనిపించినా
ఎదుగుతున్నా కొద్దీ చూడని
అందాలెన్నో దాని చుట్టూరా కన్పిస్తాయి
ఎక్కడెక్కడి నుంచి వచ్చిన పక్షులు
వాలి సేద తీరినట్టు.. నీ అక్షర పుస్తకాన్ని
పాఠక పక్షులు దర్శిస్తాయి!
కాసేపటికే మన మనో ప్రపంచం
ప్రశ్నల రెమ్మలు
ఉన్నట్టుండి అంతరంగంలో
ఒక పూలవాన మొదలవుతుంది
వేకువ ఆకుల మీంచి రాలుతున్న
నీటి బిందు ధ్వనిలా
పుస్తకం చదువుతుంటే..
కళ్ళ కొలనుల్లో విన్పించే కొత్త సవ్వడి
జలదరించే హృదయ భాష పుస్తకం!
పుస్తకంలో పుటను తాకి చూడు
చెట్ల ఆకుల నుంచి దూకుతున్న రశ్మిలా
మన మనస్సు తెరపై అక్షరాల సందడి
ఇలా వచ్చి పుస్తకాన్ని నిమురు
నీలో ఆ అలజడి జీవితకాలం నిలిచిపోతుంది
అవును.. పుస్తకాలు మాట్లాడుతాయి
చెట్టు నీతో సంభాషించినట్టు
అమ్మ అనునయించినట్టు
అక్కున చేర్చుకుంటుంది!
నిశ్చలంగా ఉన్నట్టు కన్పించినా
ఊపిరి పోసేది పుస్తకమే
ఆశను చిగురించేది పుస్తకమే!
కాలుష్యాన్ని పీల్చి ప్రాణవాయువును పంచినట్టు
పుస్తకం మన మనో కల్మషాన్ని కడిగి
కొత్త కాంతి ఆవిష్కరిస్తుంది!
చెట్ల సారం పుస్తక ప్రతులైనట్టు
దాని ఆత్మ ప్రతి పుటలో ప్రతిఫలిస్తుంది
మిత్రులంతా ముఖం చాటేసినా
పుస్తకం మన చెయ్యి పట్టుకుని నడిపిస్తుంది
చెట్టు.. పుస్తకం.. స్థిరంగా ఉన్నట్టున్నా
ఒకటి మనిషిని నడిపించగలదు
ఒకటి మనసును కదిలించగలదు
చెట్టు ఆదర్శం.. పుస్తకం అజరామరం...

**– సుంకర రమేశ్, 94921 80764**
('హైదరాబాద్ బుక్ ఫెయిర్' సందర్భంగా..)



## నిర్లిప్త కాలం

**అనేకులు వచ్చి వెళ్తారు కానీ**
ఒక్కరు మిగిలేదీ అనుమానమే –

ఏ కొందరో దగ్గరవుతారు కానీ
చివరి వరకూ సందేహమే –

ఆకాశం అప్పుడప్పుడూ రాల్చేదేదో
అనుభవించడం వరకే–
ఏదీ మన సొంతం కాదు!

శకలమై తాకుతుందే తప్ప
ప్రేమే సకలమని ఏ జీవితమూ
చాటి చెప్పలేదు –

కరుగుతున్న కాలం సాక్షిగా
పరుగెడుతున్న పరిణామాలను
పక్కన నిలబడి పరికించడం
ఇప్పుడు ప్రతి ఒక్కరి పరీక్షా సమయం –

ఎవరికెవరూ అంతకు మించి కారనేది
మనకు మనమే సర్దిచెప్పుకోవాల్సిన సత్యం!

**– మోహన్ రుషి, 96768 93149**



## చేతుల వంతెన

**దేహం గాయపడ్డప్పుడల్లా**
కట్టుకట్టిన స్నేహం!
ఉడుకెత్తిన జ్వరమానికి
చల్లదనాన్నిచ్చిన చేయి–
వేకువ ఉదయానికి
మెలకువనిచ్చిన కదలిక–
పేగు కదిలిన చప్పుడుకు
అల్లాడిన హృదయం!
కళ్ళలో తొణికిన స్వప్నాన్ని
జారనీయని దోసిళ్ళ సోపతి–
రగిలిన బాధల్లో
కరిగిన కాలం కొవ్వొత్తి–
వాలిన మబ్బుల మధ్య
కోరిన దృశ్యాలు అస్పష్టం
కొత్తగా చిగురించాల్సిన ఆశల మొలక
నిశ్శబ్దంలో స్తబ్దంగా..
అయినా–
ఎక్కడో జ్ఞాపకాన్ని తవ్విన
గునపం చప్పుడు–
తీరాన్ని తాకిన అలల చైతన్యం–
వెలుతురు పిట్టల కౌగిలింతల్లో
చెదిరిన చీకటి తెరల చీలికలు..
తూరుపు ద్వారం ముందు
కలిసిన రెండుచేతుల వంతెన కింద
ఇక్కడో జీవనదిని పారించాల్సి ఉంది–!!

**– మోతుకూరి అశోక్‌కుమార్, 9247380976**

## డామిట్! కథ అడ్డం తిరిగింది!

**అబద్ధాలు**
అందంగా చెప్పాలంటే
అతన్ని చూసే నేర్చుకోవాలి!
ఊరించి ఊరించి
అతనెన్ని భాషల్లో చెప్పినా
దుఃఖం వ్యతిరేకార్థంలో ధ్వనించదు!
ఇక్కడే అంతా బాగుంటే
నన్నూ నా దేశాన్ని వదిలిన నా బిడ్డలకు
పరాయి దేశంలో ప్రవాస జీవితమేమిటి?
ఒకే భాష ఒకే దేశం
నీ ఊహ సరికావచ్చు
కానీ మా బాధలన్నీ ఒకటి కావు!
స్వచ్ఛత ఎర్రతివాచీపై
జారిపడ్డ పూవును ఏరివేయటం కాదు
జీవితం చుట్టూ అలుముకున్న అపరిశుభ్రత?!
ఆకలి అంతుపట్టని రోగాలు
నిరుద్యోగం నిరాశ్రయం ఎన్నేళ్లయినా
ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!
ఉద్వేగాలతో
కాలాన్ని నెట్టుక రాగలవేమో
చరిత్రను నిర్మించలేవు!
భ్రమలెప్పటికీ
ఎగిసిపడే కెరటాల వంటివే
అవి ఆకాశాన్ని అందుకోలేవు!
అబద్ధాలు అలవోకగా చెప్పినా
ప్రపంచం కళ్ళు మూసుకొని
పాలు తాగే పిల్లి కాదు!
అంతా బాగుంది
అనాల్సింది మనం.. వినాల్సింది అతను..
డామిట్! కథ అడ్డం తిరిగింది!!.

**– కోట్ల వెంకటేశ్వరరెడ్డి, 94402 33261**

మన కాలానికి వచ్చేసరికి, సమాజం, చరిత్ర, మానవ పరిణామశాస్త్రం వంటి రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన అధ్యయనాలు, ఆధారాలు అందుబాటులోకి వచ్చాయి. అవి నన్నయకు లేని అదనపు భారాలు మనకు తెచ్చిపెట్టాయి. మహాభారతంగు రించిననా ఆలోచనలకుఅ క్షరరూపమివ్వబోయేసరికి సముద్రంలోకి దూకినట్టు అనిపించింది అందుకే. అలాగని సముద్రంలో తగినంత ముందుకు వెళ్లగలిగాననీ, అందుబాటులోఉ న్నఅ ధ్యయనాలను,ఆ ధారాలను పూర్తిగా వాడుకున్నాననీ, ఆ విధంగా ఈ పుస్తకానికి సమగ్రతను తెచ్చాననీ నేను చెప్పబోవడం లేదు.

# ఏకో రసః అద్భుతమేవ

**'ఏకో రసః కరుణ యేవ'** అన్నాడు భవభూతి. నిస్సందేహంగా ఎవరూ కాదనలేని మాటే ఇది. అయితే, ఇంకో అవస్థలోకి వెళ్లి నేను 'ఏకో రసః అద్భుతమేవ' అంటాను. అద్భుతత్వం నుంచి పుట్టిన అధ్యయనం ఇది. ఇందులోని ప్రతి పదాన్ని, ప్రతి వాక్యాన్ని, ప్రతిఘట్టాన్ని అద్భుతత్వాన్ని దర్శిస్తూ, అనుభవిస్తూ, ఆనందిస్తూ రాశాను. రాస్తున్న ప్రతి క్షణాన్నీ ఉత్సవభరితం చేసుకున్నాను. ఈ వాక్యాలు చదివి ఈ పుస్తక పఠనం మీరు ప్రారంభించగానే తొలి శీర్షికలోనే మళ్ళీ 'అద్భుతం' అనే మాట ఎదురవుతుంది. అది చూసి, ఇంతలోనే పునరుక్తా అని అనుకోవద్దు. ఈ ప్రపంచంలో అడుగడుగునా అద్భుతత్వం తప్ప ఇంకొకటి లేదు. కనుక ఆ మాటకు పునరుక్తి దోషం అంటదు. ఈ అద్భుతత్వాన్ని ఆస్వాదించడానికి ఎలాంటి అర్హత ఉండాలో కూడా ఈ పుస్తకంలోనే చెప్పాను. సందర్భం కనుక మరోసారి చెప్పుకుంటే, తన ప్రమేయం లేకుండా ఈ ప్రపంచంలోకి అడుగుపెట్టి అప్పుడప్పుడే ఊహ తెచ్చుకుంటున్న ఒక పిల్లవాడి కళ్ళతో ఈ ప్రపంచాన్ని చూడాలి. దీని నిన్నటి, నేటి, రేపటి గమనాన్ని ఆశ్చర్యంతో విప్పారిన చూపులతో పరిశీలించాలి. అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. ఇలాంటి ఈ అద్భుతత్వాన్ని ఆస్వాదించడంలోని మజాను మీరు కూడా అనుభవించండని ఇంకోసారి పాఠకులకు ఆహ్వానం పలుకుతున్నాను.

ఈ పుస్తకంలోని అనేక అంశాలతో నలభై ఏళ్ల సహజీవనం నాది. తీరా వాటికి అక్షరరూపమివ్వబోయేసరికి నేను అక్షరాలా ఒక మహాసముద్రంలోకి దూకిన సంగతి క్రమంగా బోధపడింది. అంతలో మహాభారతాన్ని నన్నయగారు సముద్రంతో పోల్చిన సంగతి గుర్తొచ్చి ఆశ్చర్యపోతూ ఆ పద్యాన్ని మరోసారి చూశాను. అంతకుముందు అనేకసార్లు చదివినప్పుడు, ఏదో ఆలంకారికంగా చెప్పి ఉండవచ్చులే అనుకున్న. ఆ పద్యం ఎంతో అనుభవంతో చెప్పాడు కాబోలని ఇప్పుడు అనిపించింది. తన దాకా వస్తే తప్ప తత్వం బోధపడదంటారు ఇందుకే కాబోలు. ఇదీ ఆ పద్యం..

**'అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశాస్త్రముల యశేషపారము ముదంబున బొందను బుద్ధిబాహువిక్రమమున దుర్గమార్థజలగౌరవ భారతభారతీసముద్రము దరియంగ నీదను విధాతృనకైనను నేరబోలునే..'**

స్పష్టంగా కనిపించే నక్షత్రాలను సైతం లెక్కపెట్టడం, అంతు కనిపించని సమస్త వేదశాస్త్రాల అవతలి ఒడ్డును చేరుకోడం, అంత తేలికగా బోధపడని అర్థాలనే నీళ్ళతో నిండిన భారతభారతి అనే సముద్రాన్ని బుద్ధి అనే భుజబలంతో చివరివరకూ ఈదడం బ్రహ్మకైనా సాధ్యమవుతుందా అని ఈ పద్యానికి అర్థం.

ఇంతకీ నన్నయగారికి ఏవి క్లిష్టమైనవిగా అనిపించాయో, ఎందుకు అనిపించాయో ఊహించవలసిందే కానీ స్పష్టంగా తెలియదు. చాలాకాలంపాటు వాక్కు రూపంలో ప్రచారంలో ఉండి, ఆ తర్వాత లిఖితరూపం ధరించిన మహాభారతం వంటి రచనలకు వేర్వేరు ప్రతులు తయారవడం, తద్వారా వేర్వేరు పాఠాలు (పాఠాంతరాలు), చొప్పింపులు (ప్రక్షిప్తాలు) ప్రవేశించడం, పరిష్కరణకు లొంగని చిక్కులు తలెత్తడం సహజమే. ఇవి నన్నయగారి బుద్ధికి బాగానే పని కల్పించి ఉండవచ్చు. ముఖ్యంగా, నీతి–అవినీతి, ధర్మం–అధర్మం వగైరాలకు సంబంధించి తన కాలంనాటి విశ్వాసాలకు భిన్నంగా కనిపించే సంగతులు మహాభారతంలో చాలా ఉన్నాయి కనుక,



అవి నన్నయకు క్లిష్టంగా కనిపించి, వాటిని అన్వయించడానికి పెద్ద కసరత్తే చేసి ఉండచ్చుననడానికి సాక్ష్యాలు కనిపిస్తాయి. ఉదాహరణకు.. సంస్కృతభారతంలో కనిపించే అనేక గణసమాజ లక్షణాలను ఆయన అనువాదంలోకి తీసుకురాలేదు. ఈ పుస్తకంలో కొన్ని చోట్ల వాటిని ఎత్తిచూపాను. ఆ మాటకొస్తే, మహాభారతంతోపాటు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ధర్మశాస్త్రాలతోనూ నన్నయకు లోతైన పరిచయం ఉండటానికే అవకాశం ఉంది కనుక, వాటిలోనూ ఉన్న గణసమాజ లక్షణాలతో మహాభారతంలోని అంశాలను బేరీజు వేసుకునే వెసులుబాటు ఆయనకు తప్పకుండా ఉండే ఉంటుంది. అయితే, అందుకు తగినట్టు సామాజిక, చారిత్రక పరిణామ కోణం నుంచి వాటిని అర్థం చేసుకునే దృష్టి లేకపోవడం ఆయనకు ఒక పరిమితి కావచ్చు. లేదా, తటస్థంగానైనా చేసే అలాంటి పరిశీలనపై సంప్రదాయం విధించిన నిషేధం ఆయనను ప్రభావితం చేసి ఉండవచ్చు.

మన కాలానికి వచ్చేసరికి, సమాజం, చరిత్ర, మానవపరిణామశాస్త్రం వంటి రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన అధ్యయనాలు, ఆధారాలు అందుబాటులోకి వచ్చాయి. అవి నన్నయకు లేని అదనపు భారాలు మనకు తెచ్చి పెట్టాయి. మహాభారతం గురించిన నా ఆలోచనలకు అక్షరరూపమివ్వబోయే సరికి సముద్రంలోకి దూకినట్టు అనిపించింది అందుకే. అలాగని సముద్రంలో తగినంత ముందుకు వెళ్లగలిగాననీ, అందుబాటులో ఉన్న అధ్యయనాలను, ఆధారాలను పూర్తిగా వాడుకున్నాననీ, ఆ విధంగా ఈ పుస్తకానికి సమగ్రతను తెచ్చాననీ నేను చెప్పబోవడం లేదు. నిజానికి నేను వేసుకున్న ప్రణాళికలో అరభాగం మాత్రమే ఈ పుస్తకం. మిగతా అర్ధభాగాన్ని ఎప్పటికి పూర్తి చేయగలనో ఈ క్షణాన నాకు కూడా తెలియదు. ఇదిగాక సర్పయాగం, నర–నారాయణ రహస్యంతో సహా ఇప్పటికే నేను రాసిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. వాటికి పుస్తకరూపమివ్వడం ఇంకో పని. ఇవి గాక, సంస్కృత, ఆంధ్రమహాభారతాల తులనాత్మక అధ్యయనమనే ఇంకొక భారీ ప్రణాళిక నా కళ్ళముందు ఉంది. తలచుకుంటేనే నన్ను అమితంగా ఉత్తేజపరిచే ఈ ప్రణాళికను అసలు ఎప్పటికైనా చేపట్టడం సాధ్యమవుతుందో కాదో కూడా తెలియదు. పురాచరిత్ర, మానవ పరిణామచరిత్రల కోణంలో తెలుగు భారతం కన్నా ఎక్కువ ప్రాముఖ్యం సంస్కృత భారతానికి ఉంది. అలాంటి సంస్కృత భారతాన్ని ఈ పుస్తకంలో పూర్తిగా వినియోగించుకోలేకపోయాను. మొత్తం మీద చెప్పాలంటే మరో జీవితకాలానికి సరిపోయే ప్రణాళికలైతే ఉన్నాయి కానీ, జీవితమే చాలదు. అలాగని, మన పురాణ, ఇతిహాసాల స్వభావరీత్యా నిరాశ చెందాల్సిన అవసరమూ లేదు. వాటి పరిశీలనకు ఏదో ఒక చోట అడ్డుకట్ట పడటమంటూ ఎప్పుడూ ఉండదు. అవి కాలం వెంబడి, తరం వెంబడి కొత్త దృక్కోణాలకూ, వ్యాఖ్యానాలకూ అవకాశమిస్తూ తమ అస్తిత్వాన్ని ఎప్పటికప్పుడు పొడిగించుకుంటూనే ఉంటాయి. కనుక, నా పరిశీలనను భావి పరిశోధకులు అందుకుని మరింత ముందుకు తీసుకువెడతారని నేను నమ్ముతున్నాను. ఈ పుస్తకంలోని అంశాలు భావిపరిశోధనలకు కనీసం సూచికలుగా ఉపయోగపడినా అదే పదివేలని భావిస్తున్నాను. ఎనిమిదేళ్ళ క్రితం నోట్సు రూపంలో రాసుకోవడం ప్రారంభించిన ఈ పుస్తకంలోని అంశాలను **'సారంగ'** అనే వెబ్‌మ్యాగజైన్లో వారం వారం ధారావాహికంగా రాయడం మొదలుపెట్టినప్పుడు అథోజ్ఞాపికలను ఇవ్వడానికి వీలుకాలేదు. ఇప్పుడు వాటిని ఇచ్చాను. చర్చిస్తున్న అసలు విషయానికి ఉన్నంత ప్రాముఖ్యమూ అథోజ్ఞాపికలకూ ఉందనీ, వాటిని కూడా అసలు విషయంతో కలిపి చదువుకోవాలని ప్రత్యేకించి పాఠకులకు మనవి చేస్తున్నాను.

మహాభారత అంశాలతోపాటు ఈ పుస్తకంలో ఇతర అంశాలు కూడా అనేకం ప్రస్తావనకు వచ్చాయి. ధారావాహిక లక్షణానికి అనుగుణంగా ఈ రచనకు ఎన్నుకున్న రూపం అందుకు కలసి వచ్చిన మాట నిజమే కానీ, ఆ అంశాలు మహాభారతవస్తువుకు పూర్తిగా సంబంధం లేనివి కావు. ఆ సంబంధం ఈ పుస్తకంలో పూర్తిగా స్పష్టం కాలేదని ఎవరికైనా అనిపిస్తే, తదుపరి భాగంలో మరింతగా స్పష్టం కాగలదని చెప్పగలను.

కవి, పండితులు, పరిశోధకులను పేర్కొనేటప్పుడు ఇటీవలివారు, వ్యక్తిగత పరిచితులు, పెద్దల విషయంలో 'రు'అనే గౌరవవాచకాన్నీ, వెనకటి వారు, లేదా తెలుగేతరుల విషయంలో 'డు' అనే ఏకవచనాన్ని ఉపయోగించాను. ఎలా ఉపయోగించినా ఎబ్బెట్టుగా తోచకుండా చూడటానికే ప్రాధాన్యమిచ్చాను తప్ప ఎవరిపట్లా ఎంత మాత్రం గౌరవలోపం లేదని విన్నవిస్తున్నాను. మిగతా అంశాలలో కూడా వీలైనంతవరకు ఏకరూపతను పాటించడానికే ప్రయత్నించాను. ఎక్కడైనా పొరపాటున అది లోపిస్తే మన్నించగలరు. ఇంత పెద్ద పుస్తకంలో ఇతరేతర లోపాలు తప్పకుండా ఉంటాయి. వాటిని కూడా పెద్ద మనసుతో తీసుకోగలరని కోరుతున్నాను.

**– కల్లూరి భాస్కరం**

**('మంత్రకవాటం తెరిస్తే మహాభారతం మన చరిత్రే' పుస్తకానికి రచయిత రాసిన ముందుమాటలోంచి కొంత భాగం)**

**ఆవిష్కరణ సభ: సీనియర్ రచయిత కల్లూరి భాస్కరం రాసిన 'మంత్రకవాటం తెరిస్తే మహాభారతం మన చరిత్రే' పుస్తకావిష్కరణ సభ 2019 డిసెంబర్ 29న సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్ బుక్‌ఫేర్‌లో జరుగుతుంది. డాక్టర్ బి. విజయభారతి అధ్యక్షతన జరుగు సభలో వక్తలుగా వాడ్రేవు చినవీరభద్రుడు, పూడూరి రాజిరెడ్డి, కల్లూరి భాస్కరం హాజరవుతారు. అందరికీ ఆహ్వానం.**

**– హైదరాబాద్ బుక్ ట్రస్ట్**

# బహుభాషా కోవిదుడు నోముల

ప్యాంట్‌లోకి దోపిన ఇన్‌షర్టు, భుజాల దాకా వేలాడే జుట్టు, తలపై టోపీ, భుజానికి పుస్తకాల సంచీ, చేతిలో ఒకట్రెండు పుస్తకాలు ఇవన్నీ ఆ మేధోమూర్తి ఆకార లక్షణాలు. పుస్తకాలున్న చేయి కాకుండా మరో చేతిలో పిడికిట నిలిచిన సిగరెట్టు, అందులో నుంచి రింగులు రింగులుగా బయటికి వస్తున్న పొగ, ఆ మనసు కిటికీ నుంచి సుడులు సుడులుగా బయటికి వస్తున్న ఆలోచనల ప్రతిరూపాలు.. ఇవన్నీ రూపుకట్టినవాడే నోముల సత్యనారాయణ. మేధోజీవి 'నడిచే విజ్ఞాన సర్వస్వం'గా నీరాజనం అందుకున్నారు. 'నల్లగొండ రోణంకి'గా పేరు పొందిన ఆ విజ్ఞానఖని గత ఏడాది డిసెంబరు 26న అస్తమించారు. పైన చెప్పినవన్నీ ఆయన రూప విశేషణాలైతే ఆయన చేయెత్తి పలికే 'జయహో' అవతలి వ్యక్తికి జయం కలగాలన్న ఆకాంక్షను బహిర్గతం చేసే ఆత్మీయ పిలుపు. 'జయమిత్ర' సాహిత్య సాంస్కృతిక సంస్థలో కీలకమైన ఆధారస్తంభంగా నిలిచిన నోముల ఆ పిలుపును కాయిన్ చేసి, స్థిరపరిచారు. ఆ పిలుపుతో పాటు పిడికిట సిగరెట్టు ఉన్న చేతిని పైకి ఊపుతూ అభివాదం చేయడం ఆయనకే సొంతమైన శరీరభాష.

బహు భాషావేత్తగా అందరి మన్ననలు పొందిన డాక్టర్ నోముల సత్యనారాయణ 1940 ఆగస్టు 8న నోముల మల్లయ్య, శీనమ్మ దంపతులకు జన్మించారు. ఆయన పదకొండేళ్ల పిల్లవాడిగా ఉన్నప్పుడే తండ్రి మరణించారు. హెచ్చెస్సీ వరకు ఖమ్మంలో చదువుకున్నారు. వరంగల్‌లో 1957లో పీయూసీ పూర్తి చేశారు. ప్రముఖ కవి వరవరరావు పీయూసీలో ఆయన సహాధ్యాయి కావడం విశేషం. 1959లో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న నోముల సత్యనారాయణ 1960లో ఖమ్మంలోఉపాధ్యాయ వృత్తిలో చేరారు. ఆ మరుసటి సంవత్సరం నల్లగొండకు బదిలీ అయ్యారు. ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యాభ్యాసం చేశారు. ఆంగ్ల సాహిత్యంలో స్నాతకోత్తర పట్టా పొందడంతో పాటు పీహెచ్‌డీ చేశారు. **'న్యూ మొరాలిటీ ఇన్ ఇండియన్ ఇంగ్లీష్ నావెల్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఆనంద్, ఆర్.కె.నారాయణ్ అండ్ అరుణ్ జోషి'** అనే అంశంపై డాక్టర్ జన్మోహనాచారి పర్యవేక్షణలో కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు పొందారు.1965లో స్కూల్ అసిస్టెంటుగా పదోన్నతి పొందిన నోముల ఆ తర్వాత ఐదేళ్లకు 1970లో పదోన్నతిపై నాగార్జునసాగర్‌లో ఆంగ్లం సబెక్టులో జూనియర్ లెక్చరర్ అయ్యారు. 1977లో లెక్చరర్‌గా ప్రమోషన్ పొంది, నల్లగొండ నాగార్జున కళాశాలలో నియమితులయ్యారు. 1998లో ఆ కళాశాల ఆంగ్ల శాఖాధిపతిగా ఉద్యోగ విరమణ చేశారు.

తెలుగుతో పాటు ఆంగ్లం, ఉర్దూ, హిందీ భాషల్లో విశేష పాండిత్యం నోముల సొంతం. ఈ పాండిత్యమంతా ఏదో కళాశాలలోనో, ఏ గురువు దగ్గరో నేర్చుకున్నది కాదు, స్వీయ అభ్యసనం చేశారు. 1951లోనే ఉర్దూ రాయడం, చదవడం నేర్చుకున్నారు. ఉర్దూ భాషనూ ఆంగ్లాన్నీ ఆకళింపు చేసుకోవడమే కాదు, ఆయా భాష ల్లో సాహిత్య సృజన చేసిన ధీశాలి ఆయన. ప్రేమ్‌చంద్ మొదలైన హిందీ రచయితల సాహిత్యాన్ని ఆ భాషలోనే అధ్యయనం చేశా రు. పార్శీ, అరబ్బీ మొదలైన భాషలు కూడా ఆయనకు కొట్టిన పిండి. ఫ్రెంచి భాషను కూడా నేర్చుకున్నారు. కన్నడ, మరాఠీ భాషలనూ చదువుకున్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాష ల్లో ఏ భాష నుంచి ఏ భాషకైనా తర్జుమా చేయల దిట్టగా పేరు పొందారు. ఆంగ్ల సాహిత్యాన్ని తెలుగువారికి పరిచయం చేసిన భాషావేత్త ఆయన. అనువాదం, విమర్శ, కథ, కవిత్వం, నాటకం, చిత్రలేఖనం, ఛాయాచిత్రణం, సంగీతం, ప్రయాణం నోములకు అత్యంత ఇష్టమైనవి.

1962 నాటికే వ్యాస రచనలో దిట్ట అనిపించుకున్నారు నోముల. ఆ రోజుల్లోనే పలు స్థానిక పత్రికల్లో ఆయన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 'లక్ష్మీపతి', 'సత్యం'అనే కలం పేర్లతో పలు సాహిత్యవ్యాసాలను రాశారు. **'సృజన'** పత్రిక కోసం 1970 నుంచి 1974 వరకు క్రమం తప్పకుండా సాహితీమూర్తుల రచనలను వామపక్ష భావజాల కోణం నుంచి పరిశీలిస్తూ అనేక వ్యాసాలను రాశారు. కథలు రచించారు. అవన్నీ 'సృజన'లో ప్రచురితమయ్యాయి. సృజన పత్రికలో ప్రచురితమైన వ్యాసాలను **'సామ్యవాద వాస్తవికత మరికొన్ని వ్యాసాలు'** అనే పేరుతో సంపుటిగా వెలువరించారు. నోముల సునిశిత విశ్లేషణాశక్తికి ఈ వ్యాస సంపుటి అద్దం పడుతుంది.

ఉర్దూ భాషలో నిష్ణాతులైన నోముల ఆ భాషలోనూ కవిత్వం రాశారు. రుబాయిలను రచించారు. ఇక్బాల్ మొదలైన పలువురు కవులపై వ్యాసాలు రాశారు. టావ్‌చెంగ్ రాసిన చైనీస్ నవలను **'నా కుటుంబం'** అనే పేరుతో తెలుగులోకి తీసుకువచ్చారు నోముల సత్యనారాయణ. తొలుత సృజన పత్రికలో సీరియల్‌గా ప్రచురితమైన ఆ నవల అత్యంత ప్రాచుర్యం పొంది అనేక పర్యాయాలు ముద్రితమైంది. నోముల అనుభవాలు, అభిప్రాయాల మాలిక **'అన్‌టోల్డ్ లెసన్'** పేరుతో వెలువడింది.



తెలుగు, ఉర్దూ ఉభయ భాషా కవితాసంకలనాలు **'ఏక్ ఔర్ నయా పూల్, మరో కొత్త వంతెన', 'మజహర్ మెహదీ మరో ప్రపంచం'** గ్రంథాల కోసం పలు కవితలను అనువదించారు ఆయ న. ఈ రెండు ద్విభాషా కవితా సంకలనాల రూపకల్పన కోసం ఏర్పాటైన వేర్వేరు సలహామండళ్లకు అధ్యక్షులుగా వ్యవహరించారు. వీటిలో **'ఏక్ ఔర్ నయా పూల్, మరో కొత్త వంతెన'** సంపుటి కోసం సుప్రసిద్ధ కవి కాళోజీ నారాయణరావు కూడా అనువాదం చేయడం గమనార్హం. ప్రముఖ కవులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, కాళోజీ నారాయణరావు, గింజల నరసింహారెడ్డి, వరవరరావు, నందిని సిధారెడ్డి, వేణూ సంకోజు, ఎస్.మనోహర్ రాసిన కవితలను ఈ సంపుటి కోసం ఉర్దూలోకి అనువదించారు. ఉర్దూ కవి రవూఫ్ ఖలిష్ రాసిన ఉర్దూ కవితను తెలుగులోకి అనువదించారు.

సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సుకు సంబంధించిన చరిత్ర పాఠ్యపుస్తకం కోసం తెలుగు నుంచి ఉర్దూలోకి కొన్ని అధ్యాయాలను నోముల తర్జుమా చేశారు.

నోముల సత్యనారాయణ కుటుంబ సభ్యులు **'నోముల సాహితీ సమితి'**ని స్థాపించారు. క్రమం తప్పకుండా ఏటా రాష్ట్రస్థాయిలో కథల పోటీలను నిర్వహిస్తున్నారు. ఉత్తమ కథలకు పురస్కారం అందజేయడమే కాకుండా ఆ కథలను ప్రచురిస్తున్నారు.

సాహిత్యంలో విశేష కృషి చేసినందుకుగాను డాక్టర్ నోముల సత్యనారాయణ అనేక అవార్డులు పొందారు. 2015 సంవత్సరానికి ఏటుకూరి వెంకట నర్సయ్య స్మారక కీర్తి పురస్కారం స్వీకరించారు. 'జయహో' అనే పలకరింపును ఖాయం చేసిన నోములపై దేవులపల్లి కృష్ణమూర్తి, సుదర్శన్, వేణూ సంకోజు తదితరులు రూపొందించిన షష్టిపూర్తి ప్రత్యేక సంచికకు కూడా **'జయహో'** అనే పేరునే ఖాయం చేశారు ఆయన మిత్రులు.

వివిధ భాషాసాహిత్యాలను విశేషంగా ఆరాధించే నోముల నిత్య పఠనశీలిగా పేరుగాంచారు. ఏ పుస్తక ప్రదర్శనలో అయినా కొత్త పుస్తకాలను కొని మరీ చదివేవారు. తాను కొన్న పుస్తకాలతో పాటు ఇతర కవులు, రచయితలు ఇచ్చిన పుస్తకాలను కూడా వెంటనే చదివేవారు. ఆయా గ్రంథాల్లోని గుణదోషాలను ఆమూలాగ్రం జల్లెడ పట్టేవారు. తాను చదివిన గ్రంథంలోని ఉత్తమ అంశాలను ఆయా రచయితలతో పంచుకోవడం, వివిధ భాషా సాహిత్యాల్లో ఆయా అంశాలతో పోలిక ఉండే అంశాలను చెప్పడం చేసేవారు. రచయితలు తమ అనుభవసారాన్ని అతి తక్కువ పదాలతో రాస్తారని చెప్పేవారు నోముల. సంక్షిప్తతే గొప్ప రచనల విజయరహస్యమని ఆయన అభిప్రాయం. ఎదుటివారు చిన్నవారైనా, పెద్దవారైనా ఎలాంటి భేషజాలు లేకుండా సంభాషించడం నోముల నైజం. హాస్య చతురత కూడా ఆయనలో మెండు. తాను ధూమపానం చేయడంపై 'చెడును కాల్చడం మంచిదే.. అందుకే సిగరెట్టు కాలుస్తున్నా' అని వ్యాఖ్యానించేవారు.

**సాహిత్య సమావేశాల్లో ఆయన చేసే లోతైన, గంభీరమైన ఉపన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకునేవి. సాహిత్యంపై గంటల కొద్దీ విసుగు విరామం లేకుండా సాధికారికంగా మాట్లాడేవారు నోముల. వివిధ గ్రంథాలకు ఆయన రాసిన పీఠికలను చదివితే ఆశ్చర్యం వేస్తుంది.**

సాహిత్య సమావేశాల్లో ఆయన చేసే లోతైన, గంభీరమైన ఉపన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకునేవి. సాహిత్యంపై గంటల కొద్దీ విసుగు విరామం లేకుండా సాధికారికంగా మాట్లాడేవారు నోముల. వివిధ గ్రంథాలకు ఆయన రాసిన పీఠికలను చదివితే ఆశ్చర్యం వేస్తుంది. వివిధ అంశాలపై ఆయనకున్న పట్టును ఆ పీఠికలు బహిర్గతం చేస్తాయి. ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భాషా వాతావరణం, చుట్టూ ఉన్న జంతుజాలం నుంచి కూడా జాతీయాలు, నుడికారాలు వస్తాయని పేర్కొన్నారు నోముల. 'తోక ముడవడం' అనే జాతీయాన్ని వివరిస్తూ సమానార్థక జాతీయాలు ఆంగ్లంలో 'టెయిల్ బిట్వీన్ ద లెగ్స్' అని, హిందీలో 'దుమ్ దబాకే బాగ్‌నా' అని ఉన్నాయని పేర్కొన్నారు.అతి క్లిష్టమైన సాహిత్యానువాదాన్ని, జాతీయాల అనువాదాన్ని కూడా నోముల తేలికగా చేయడానికి అనేక అంశాలపై ఆయనకు ఉన్న సాధికారత కూడా కారణం. వివిధ భాషా సాహిత్యాలపై మక్కువతో స్వీయ అధ్యయనం చేసి, వాటిలోని మాధుర్యాన్ని తెలుగు పాఠకులకు అందజేసిన డాక్టర్ నోముల సత్యనారాయణ తెలుగువారి బహుభాషా కోవిదుడు.

**– డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 94410 46839**

**(డిసెంబర్ 26న నోముల ప్రథమ వర్ధంతి సందర్భంగా.. )**

## పుస్తకాలు

### పరిసరాలు (రెండు భాగాలు)



1940–50 ప్రాంతంలో తెలంగాణలోని కథా రచయితలు 34 మంది రాసిన కథలను వట్టికోట ఆళ్వారుస్వామి రెండు సంపుటాలుగా వెలువరించారు. ఆ కథల ద్వారా తెలంగాణ జనజీవిత సంఘర్షణలను సమాజానికి తెలిపారు. ఆ రెండు సంపుటాలను ఒకే సంపుటంగా తెస్తూ తెలంగాణ సాహిత్యాభిమానులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా ఉండేవిధంగా తీసుకొచ్చిన పుస్తకం ఇది.

**సంపాదకులు: వట్టికోట ఆళ్వారుస్వామి, వెల: రూ. 120**
**ప్రతులకు: తెలంగాణ సాహిత్య అకాడమి, కళాభవన్, రవీంద్రభారతి ప్రాంగణం, హైదరాబాద్-4. ఫోన్: 040-29703142**

### అమెరికులాసా కథలూ.. కమామీషులూ



ఈ సంకలనంలోని కథలు కాస్త వాస్తవం, మరి కాస్త అవాస్తవాలూ కలబోసి రాసినవి. మరి కొన్ని ఆయా సందర్భాలను బట్టి రాసిన కమామీషులు. అంటే మరో మాటలో చెప్పాలంటే వ్యాసాల లాంటివి. అమెరికా జీవితాన్ని విభిన్న రూపాల్లో చిత్రించే ప్రయత్నంలోంచి వచ్చిందే ఈ సంపుటం.

**రచన: వంగూరి చెట్టెన్ రాజు, వెల: రూ. 100, ప్రతులకు: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ రామరాజు (హైదరాబాద్) ఫోన్:9849023852**

### మహా మంత్రి మాదన్న



మాదన్న జీవిత విశేషాలు, పరిపాలనా పద్ధతులు, అంతరంగిక విధానాలు, ఆర్థికనీతి మొదలైన విషయాలు సమగ్రంగా ఈ గ్రంథంలో కూర్చబడినవి. ఆంధ్రదేశ ప్రముఖ వ్యక్తులలో అగ్రస్థానం యౌగంధరాయణుడు, తిమ్మరుసు, అక్కన్న మాదన్న మంత్రులకు ఉన్నది. వాడుకలను చారిత్రకములను పరిశీలించి చర్చిస్తూ రాసిన గ్రంథం 'మాదన్న మహామంత్రి'

**రచన: కె.వి. భూపాలరావు, వెల: రూ.140 ,**
**ప్రతులకు: తెలంగాణ సాహిత్య అకాడమి.**

## ప్రకటన

### ఆవిష్కరణ సభ

**కోడం** పవన్‌కుమార్ సంపాదకత్వంలో వెలువడిన 'ఆకాశానికి పూచిన మందారం' ఆవిష్కరణ సభ 2019 డిసెంబర్ 29 ఉదయం 10 గంటలకు హైదరాబాద్, అంబర్‌పేట–జిందాతిలస్మాత్ రోడ్‌లోని అశోక్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుంది. ఆడెపు లక్ష్మీపతి అధ్యక్షతన జరుగు సభలో ముఖ్య అతిథులుగా కాలేరు వెంకటేశ్, బేతి సుభాష్‌రెడ్డి, ఆవిష్కర్తలుగా జి.కిషన్‌రెడ్డి, వి.హనుమంతరావు హాజరవుతారు.అతిథులుగా డాక్టర్ ఆదాసు ముక్తావాణి, డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ మార్త రమేష్ హాజరవుతారు.

**- లయ పబ్లికేషన్స్**


Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.



epaper.ntnews.com



చికాగోలో కాల్పుల ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో పోలీసులు

## అమెరికాలో మళ్లీ కాల్పుల మోత

- రెండు చోట్ల బుల్లెట్ల వర్షం
- 20 మందికి గాయాలు.. నలుగురి పరిస్థితి విషమం

**చికాగో/బాల్టిమోర్:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. రెండు చోట్ల జరిగిన కాల్పుల్లో 20 మందికి గాయాలయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున చికాగోలోని మేఫ్లేట్ ప్రాంతంలో ఉన్న ఓ ఇంట్లో ఓ వేడుక జరుగుతుండగా దుండగుడు ఒకడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డాడు. దీంతో 13 మందికి బుల్లెట్ గాయాలయ్యాయి. వీరిలో 16 ఏండ్ల బాలుడితో సహా నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. పోలీసులు మాట్లాడుతూ కొద్దికాలం కిందట లూప్ ప్రాంతంలో ఓ దుండగుడి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన లోనెల్ ఇర్విన్ (22) స్మారకార్థం ఆయన జయంతి వేడుకను జరుపుకుంటుండగా వివాదం తలెత్తిందని చెప్పారు. ఓ వ్యక్తి తుపాకీతో కాల్పులకు తెగబడటంతో అక్కడ ఉన్నవాళ్లు బయటికి పరుగులు తీశారని తెలిపారు. ఇదే సమయంలో ఇంటి బయట కూడా మరో వ్యక్తి కాల్పులకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. అనంతరం ఇంటి బయట ఉన్న ఓ వాహనం అక్కడి నుంచి వెళ్తుండగా మరోసారి కాల్పులు జరిగాయని వెల్లడించారు. మొత్తంగా మూడుసార్లు కాల్పులు జరిగాయని, దీంతో 13 మందికి గాయాలయ్యాయని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అరెస్టు చేశామన్నారు. మరోవైపు బాల్టిమోర్ ప్రాంతంలోనూ ఆదివారం కాల్పులు చోటుచేసుకున్నాయి. దీంతో ఏడుగురు గాయపడ్డారు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం

- ఐదుగురిని రక్షించిన సిబ్బంది
- ఆదివారం కావడంతో తప్పిన పెనుముప్పు



**ముంబై, డిసెంబర్ 22:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం విలేపార్లే ప్రాంతంలోని 13 అంతస్తుల లాబ్ శ్రీవల్లి భవనంలో చోటుచేసుకుంది. భవనంలోని 7, 8వ అంతస్తుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో పలువురు ఈ మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తున్నది. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక దళాలు ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఐదుగురిని రక్షించిన సహాయక సిబ్బంది.. భవనంలో ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా అన్న విషయాన్ని పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు, క్షతగాత్రుల వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఈ భవనంలో పలు కార్యాలయాలు కూడా ఉన్నాయి. అయితే ఆదివారం కావడంతో కార్యాలయాలు మూసి ఉన్నాయి. లేకుంటే ప్రమాద తీవ్రత పెరిగేది. మరోవైపు మంటలు భారీగా ఎగిసిపడటంతో నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది.



## నా ముందే నా తండ్రిని చంపారు!

- మంగళూరు పోలీసు ఫైరింగ్ మృతుని కుమార్తె ఆవేదన
- నిరసనల్లో పాల్గొనకున్నప్పటికీ చంపేశారని ఆరోపణ



**బెంగళూరు, డిసెంబర్ 22:** 'నా ముందే నా తండ్రిని పోలీసులు కాల్చి చంపారు' - పౌరసత్వ సవరణ చట్టానికి(సీఏఏ) వ్యతిరేకంగా కర్ణాటకలోని మంగళూరు పట్టణంలో చెలరేగిన హింసలో ఇటీవల చనిపోయిన జలీల్ అనే వ్యక్తి కూతురి ఆవేదన ఇది. దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రారంభమైన సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారడం తెలిసిందే. ఈ క్రమంలో గత గురువారం మంగళూరు పట్టణంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్నది. ఈ క్రమంలో పాఠశాల నుంచి తన ఇద్దరి పిల్లల్ని ఇంటికి తీసుకొస్తున్న 42 ఏండ్ల జలీల్ అనే దినసరి కూలీపై పోలీసులు ఫైరింగ్ జరిపారు. ఎడమ కంటిలోకి బుల్లెట్ దూసుకుపోవడంతో అతను ఘటనాస్థలంలోనే ప్రాణాలు విడిచాడు. తన కండ్ల ముందే పోలీసులు అన్యాయంగా తన తండ్రిని కాల్చి చంపారని జలీల్ కూతురు షిఫాని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఏఏ వ్యతిరేక నిరసనలకు, జలీల్‌కు ఎలాంటి సంబంధం లేదని, 50 మంది నిరసనకారులను కూడా పోలీసులు అదుపుచేయలేక ఫైరింగ్ జరిపారని బాధితుని కుటుంబసభ్యుడు ఒకరు ఆరోపించారు. కాగా, సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో మంగళూరులో ఇద్దరు మరణించిన విషయం తెలిసిందే.

## పోలీసు కాల్పులు నిజమే!

- వెలుగులోకి వచ్చిన వీడియో
- తాము కాల్పులు జరుపలేదన్న యూపీ పోలీసులు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) వ్యతిరేకిస్తూ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన నిరసన సందర్భంగా ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరిపిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఒక నిమిషం 37 సెకండ్ల నిడివి ఉన్న ఈ వీడియోను శనివారం తీశారు. ఓ పోలీసు తుపాకీతో ఆందోళనకారులపై కాల్పులు జరుపుతున్నట్లు ఈ వీడియోలో ఉన్నది. ఇదే సమయంలో కాల్పులు జరుపవద్దంటూ నిరసనకారులు కేకలు వేశారు. అయితే ఉత్తరప్రదేశ్‌లో సీఏఏ నిరసనకారులు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరిపినట్లు ఉన్న వీడియో వెలుగులోకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాన్పూర్ రేంజ్ ఐజీ మోహిత్ అగర్వాల్ స్పందిస్తూ తాము కాల్పులు జరుపలేదని చెప్పారు. 'నిరసనకారులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. బాష్పవాయువును ప్రయోగించారు. అంతేగానీ కాల్పులు జరుపలేదు. వీడియోలో తుపాకీతో పోలీసు కనిపిస్తున్న మాట వాస్తవమే. అయితే నిరసనకారులను భయపెట్టడానికే ఆయన తుపాకీని చేతులో పట్టుకున్నాడు' అని తెలిపారు. మరి వీడియోలో కాల్పుల శబ్దం వినిపిస్తున్నది కదా అని విలేకరులు ప్రశ్నించగా.. ఆ శబ్దం చుట్టుపక్కల ప్రాంతాల్లో వచ్చినదై ఉండొచ్చని సమాధానమిచ్చారు. డీజీపీ ఓపీసింగ్ మాట్లాడుతూ 'పోలీసులు కాల్పులు జరుపడం వల్లే ఈ మరణాలు సంభవిస్తే తప్పకుండా న్యాయ విచారణకు ఆదేశిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. కానీ ఈ మరణాలకు పోలీసుల కాల్పులు కారణం కాదు. వీరంతా క్రాస్ ఫైరింగ్‌లో చనిపోయారు. ఈ విషయం పోస్టుమార్టంలో వెల్లడవుతుంది' అని పేర్కొన్నారు. మరో ఐజీ (శాంతిభద్రతలు) ప్రవీణ్‌కుమార్ స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 400లకుపైగా కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నామని, దీన్ని బట్టి నిరసనకారులు కాల్పులకు తెగబడినట్లు తెలుస్తున్నదని వివరించారు.

# ఆగని ఆందోళనలు

### సీఏఏకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు

రాజస్థాన్‌లో సీఎం గెహ్లాట్ సారథ్యంలో భారీ ర్యాలీ ■ దేశ రాజధానిలో పలు చోట్ల ప్రదర్శనలు

అసోంలో 800 కి.మీ. పాదయాత్రకు కాంగ్రెస్ శ్రీకారం ■ మహారాష్ట్ర, కర్ణాటకలో సీఏఏ అనుకూల ర్యాలీలు

**న్యూఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. జాతీయ పౌర పట్టిక (ఎన్నార్సీ), సీఏఏకు వ్యతిరేకంగా ఆదివారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సుమారు 3 లక్షల మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. దేశ రాజధానిలో పలు చోట్ల ప్రదర్శనలు జరిగాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజలు నిరసన చేపట్టారు. సీఏఏ వ్యతిరేక ఆందోళనలకు హిందూ-ముస్లిం రంగు పులిమారని, తమ గొంతుకను విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు అసోంలో కాంగ్రెస్ పార్టీ 800 కి.మీ. పాదయాత్రకు శ్రీకారం చుట్టింది. మణిపూర్‌లోని దక్షిణ ఇంఫాల్‌లో అక్కడి ప్రభుత్వం రెండు నెలలపాటు నిషేధాజ్ఞలు విధించింది. కర్ణాటక, మహారాష్ట్రలో సీఏఏకి అనుకూలంగా ర్యాలీలు జరిగాయి. బెంగళూరులో సీఏఏ అనుకూల ర్యాలీలో పాల్గొని వస్తున్న యువకుడిపై దుండగులు దాడిచేశారు.



సీఏఏకు వ్యతిరేకంగా ఆదివారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో సీఎం గెహ్లాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ

**జైపూర్‌లో సంవిధాన్ బచావో ర్యాలీ**

సీఏఏ, ఎన్నార్సీకి వ్యతిరేకంగా రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ సారథ్యంలో 'సంవిధాన్ బచావో ర్యాలీ' (రాజ్యాంగాన్ని కాపాడండి) పేరిట ఆదివారం జైపూర్‌లో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ర్యాలీలో సుమారు 3 లక్షల మంది పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. కాంగ్రెస్‌తో పాటు సీపీఐ, సీపీఎం, ఆమ్‌ఆద్మీపార్టీ, సమాజ్‌వాదీపార్టీ, ఆర్‌ఎల్డీ, జేడీఎస్‌కు చెందిన కార్యకర్తలు, మైనార్టీ వర్గ ప్రజలు, యువత పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సభలో సీఎం గెహ్లాట్ మాట్లాడుతూ.. బీజేపీ, ఆరెస్సెస్, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భారత్‌ను హిందుత్వ దేశంగా మార్చడమే వారి ఎజెండా అని ధ్వజమెత్తారు. మోదీ జాతీయవాదం బూటకమన్నారు. అహంకారంతో వారు పాలిస్తున్నారని, భారీ మెజార్టీ ఉన్నందున చట్టాలు చేయొచ్చేమో కానీ ప్రజల మనసులు మాత్రం గెలువలేరని పేర్కొన్నారు.

- మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో సీఏఏ, ఎన్నార్సీకి అనుకూలంగా, వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి. ముంబైలోని ధారవి, మాల్వాణీ ప్రాంతంలో సీఏఏకి వ్యతిరేకంగా వేలాదిమంది మార్చ్ నిర్వహించారు. మరోవైపు, బీజేపీకి గట్టి పట్టున్న ఘట్కోపార్‌లో సీఏఏకి అనుకూలంగా ప్రజలు ప్రదర్శనలు చేపట్టారు.
- కర్ణాటకలోని బెంగళూరులో సీఏఏకి అనుకూలంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొని వస్తున్న వరుణ్ అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు దాడిచేసినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు, సీఏఏకి వ్యతిరేకంగా ఈనెల 19న మంగళూరులో చోటుచేసుకున్న హింసలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.
- ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకున్న హింసాకాండ వెనుక ఇస్లామిక్ సంస్థల హస్తమున్నదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆరోపించింది. గత మూడు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకున్న అల్లర్లలో మృతిచెందిన వారి సంఖ్య ఆదివారం 17కు చేరుకుంది. ఇప్పటివరకు 879 మందిని అరెస్ట్‌చేశామని, ముందస్తు జాగ్రత్త చర్యగా 5,312 మందిని కస్టడీలోకి తీసుకున్నామని పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు.
- సీఏఏకి వ్యతిరేకంగా అసోంలో కాంగ్రెస్ పార్టీ 800 కి.మీ. పాదయాత్రకు ఆదివారం శ్రీకారం చుట్టింది. మరోవైపు భద్రతా బలగాల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన శ్యామ్ స్టాఫోర్డ్‌కు జ్ఞాపకార్థం ప్రజలు సామూహిక అంతిమ సంస్కారాలు నిర్వహించారు.
- పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో సీఏఏకు వ్యతిరేకంగా జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.
- బీహార్‌లోని ముజఫరాపూర్‌లో సీఏఏకి అనుకూలంగా బీజేపీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.
- తమిళనాడులోని పలు ప్రాంతాల్లో సీఏఏకి వ్యతిరేకంగా ఇస్లామిక్ సంస్థలు, సీపీఎం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.
- సీఏఏకి వ్యతిరేకంగా చోటుచేసుకుంటున్న ఆందోళనల నేపథ్యంలో మణిపూర్‌లోని పశ్చిమ ఇంఫాల్‌లో అక్కడి ప్రభుత్వం రెండు నెలలపాటు నిషేధాజ్ఞలు విధించింది.



సీఏఏకి మద్దతుగా ఆదివారం నాగ్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీ

### గోలీమారో సాలోంకో..

సీఏఏకు మద్దతుగా మహారాష్ట్రలోని నాగపూర్‌లో బీజేపీ మద్దతు సంఘం లోక్ అధికార్ మంచ్ ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన నేతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ''సీఏఏను నాగపూర్ స్వాగతిస్తున్నది'' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ''గోలీమారో సాలోంకో (దేశద్రోహులను కాల్చిపారేయండి)'' అంటూ పౌరసత్వ చట్టానికి అనుకూలంగా నినాదాలు చేశారు. స్థానిక యశ్వంత్ స్టేడియం నుంచి సంవిధాన్‌చౌక్ వరకూ సాగిన ఈ ర్యాలీలో పలువురు జాతీయపతాకాన్ని ఎగురవేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు.

### హమ్ కాగజ్ నహీ దిఖాయేంగే!

సీఏఏకి వ్యతిరేకంగా దేశ రాజధానిలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ విద్యార్థులకు సంఘీభావంగా ఆదివారం దక్షిణ ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించారు. ''ఇంక్విలాబ్ జిందాబాద్'', ''హమ్ కాగజ్ నహీ దిఖాయేంగే(మేము గుర్తింపు పత్రాలు చూపించం)'' అంటూ సీఏఏకు వ్యతిరేకంగా నినదించారు. జామియా విద్యార్థుల ఆందోళన ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. సీపీఎం నేత సీతారాం ఏచూరి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన నిర్వహించారు. సీఏఏ వ్యతిరేక నిరసనలకు హిందూ-ముస్లిం రంగు పులిమారని, కానీ తమ ప్రాంత ప్రజల గొంతుకను విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు. 'మా అజెండాను ఇతరులు హైజాక్ చేయడాన్ని అంగీకరించబోం. మా ప్రజల గోడును చెప్పడానికి మేం ఇక్కడికి వచ్చాం' అని త్రిపుర రాజ వంశీయుడు ప్రద్యుత్ దెబ్ వర్మన్ పేర్కొన్నారు. ఎన్నార్సీకి వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద ఎల్‌జీబీటీ కమ్యూనిటీ సభ్యులు ఆందోళన నిర్వహించారు.



సీఏఏకు వ్యతిరేకంగా ఆదివారం చెన్నైలో నిర్వహించిన మార్చ్

# దేశవ్యాప్తంగా అమలు చేస్తామనలేదు

**ఎన్నార్సీపై ప్రధాని స్పష్టీకరణ**

- పార్లమెంట్ లేదా క్యాబినెట్‌లోనూ ఎప్పుడూ చర్చించలేదు
- సుప్రీంకోర్టు ఆదేశంతోనే అసోంలో అమలు
- భారత్‌లో ఎలాంటి నిర్బంధ కేంద్రాలు లేవు
- ఎన్నార్సీ, సీఏఏపై కాంగ్రెస్, అర్బన్ నక్సల్స్ తప్పుడు ప్రచారం
- ఢిల్లీ సభలో మోదీ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ)ను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని ఎప్పుడూ చెప్పలేదని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నార్సీని దేశవ్యాప్తంగా అమలు చేస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలకు భిన్నంగా మాట్లాడిన ప్రధాని, సుప్రీంకోర్టు ఆదేశం మేరకు అసోంలో మాత్రమే అమలు చేశామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎన్నార్సీ అమలు గురించి పార్లమెంట్ లేదా క్యాబినెట్‌లో ఎప్పుడూ చర్చించలేదని స్పష్టం చేశారు. ఎన్నార్సీతోపాటు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు కొన్ని చోట్ల హింసాత్మకంగా మారి కొందరు మరణించిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ఎన్నార్సీతో భారతీయ ముస్లింలకు ఎటువంటి ముప్పులేదని మోదీ అన్నారు. ముస్లింలను నిర్బంధ కేంద్రాలకు తరలిస్తారంటూ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, అర్బన్ నక్సల్స్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలోని అనధికార కాలనీల్లో నివాసముంటున్న సుమారు 40 లక్షల మందికి యాజమాన్య హక్కులు కల్పించినందుకు 'మోదీకి కృతజ్ఞతలు' పేరుతో రామ్‌లీలా మైదానంలో ఆదివారం భారీ బహిరంగ సభను బీజేపీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ విశిష్ఠత' అంటూ ప్రసంగం ప్రారంభించి సుమారు గంటన్నరపాటు మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే అసోంలో ఎన్నార్సీ అంశం ముందుకు వచ్చిందన్నారు. '2014లో మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మేం ఎక్కడా ఎన్నార్సీపై చర్చించలేదు. సుప్రీంకోర్టు ఆదేశంతోనే అసోంలో అమలు చేశాం' అని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్నార్సీ అమలుపై పార్లమెంట్ లేదా క్యాబినెట్‌లోనూ చర్చించలేదన్నారు.

**దేశంలో ఎలాంటి నిర్బంధ కేంద్రాలు లేవు..**

భారత్‌లో ఎలాంటి నిర్బంధ కేంద్రాలు లేవని, దేశంలో ఇంతవరకు ఎక్కడా ముస్లింలను నిర్బంధ కేంద్రాలకు తరలించలేదని మోదీ చెప్పారు. కాంగ్రెస్, అర్బన్ నక్సల్స్ దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దేశవ్యాప్తంగా హింసను రగిలిస్తున్నారని మండిపడ్డారు. 'కనీసం మీ చదువుకు విలువ ఇవ్వండి. సీఏఏలో ఏం ఉన్నదో చదువుకోండి' అని యువతకు సూచించారు. రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్‌లో చేసిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాల్సి ఉందన్నారు. సీఏఏను అమలు చేయబోమంటున్న సీఎంలు చట్టంలో ఏం ఉన్నది అన్నది న్యాయ నిపుణులను అడిగి తెలుసుకోవాలన్నారు. భారత్‌లోని ముస్లింలకు ఎన్నార్సీ, సీఏఏతో ఎలాంటి సంబంధం లేదని, ఎవరి హక్కులనూ హరించలేదని చెప్పారు. చొరబాటుదారులు ఎప్పుడూ బయటపడరని కాని, శరణార్థులు తమ గుర్తింపును ఎప్పుడూ దాచుకోలేదన్నారు. మతం ప్రతిపాదికన ఏ పథకమూ ప్రవేశపెట్టలేదని, దమ్ముంటే తన పనితీరులో వివక్షను ఎత్తిచూపాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.

### 40 లక్షల మంది జీవితాల్లో వెలుగు నింపాం

సమస్యను జటిలం చేయడం బీజేపీ విధానం కాదని, 40 లక్షల మంది జీవితాల్లో వెలుగు నింపే నిర్ణయం తీసుకుని యాజమాన్య హక్కులు కల్పించామని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లైనా భయం, అస్థిరతతో ఢిల్లీ ప్రజలు బతకాల్సి వచ్చింద న్నారు. ఆప్ ప్రభుత్వం అడ్డుకోకపోతే మెట్రో నాలుగో దశను పూర్తి చేసేవాళ్లమని పేర్కొన్నారు.



ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన సభకు హాజరైన బీజేపీ కార్యకర్తలు.. (ఇన్‌సెట్‌లో) నమస్కరిస్తున్న ప్రధాని మోదీ

## యువత భవిష్యత్ నాశనం చేశారు

మోదీ, అమిత్‌షాపై రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ యువత భవిష్యత్ నాశనం చేశారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ)పై మైనార్టీలు, పేదలను రెచ్చగొడుతూ విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఢిల్లీలో జరిగిన సభలో ప్రధాని మోదీ దుయ్యబట్టిన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రియమైన యువతీయువకుల్లారా.. మోదీ, షా మీ భవిష్యత్ నాశనం చేశారు. ఉద్యోగాల లేమి, దేశ వ్యవస్థకు వారు చేసిన నష్టంపై మీ ఆగ్రహాన్ని ఎదుర్కొనలేక వారు మన దేశాన్ని విభజిస్తున్నారు. విద్వేషం మాటున దాక్కుంటున్నారు. ప్రతి భారతీయుడి పట్ల ప్రేమను చాటడం ద్వారానే వారిని ఓడించగలం' అని రాహుల్ ట్వీట్‌చేశారు.



బాధితుల్ని పరామర్శిస్తున్న ప్రియాంక

**బాధిత కుటుంబాలకు ప్రియాంక పరామర్శ**

సీఏఏపై ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హింసాకాండలో మృతుల కుటుంబాలను బిజ్నోర్‌లోని నాహ్టూర్‌లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆదివారం పరామర్శించారు. మరోవైపు ఢిల్లీలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆనంద్ శర్మ మీడియాతో మాట్లాడుతూ సీఏఏ తర్వాత జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ)ను దేశవ్యాప్తంగా అమలుచేస్తామని హోం మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన ప్రకటనతోనే భయానక, అభద్రత వాతావరణం నెలకొన్నాయన్నారు.

## హాంకాంగ్‌ను మించిన హింస!

సీఏఏ వ్యతిరేక నిరసనల్లో నెలరోజుల్లోనే పాతికకు చేరిన మరణాల సంఖ్య

**న్యూఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా దేశంలో పలు చోట్ల నిరసన ప్రదర్శనలు చోటుచేసుకుంటున్నాయి. అయితే, అనుమానిత నేరగాళ్లను చైనాకు అప్పగించే ప్రతిపాదిత చట్టానికి వ్యతిరేకంగా గత ఏడు నెలలుగా హాంకాంగ్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. అక్కడి పౌరులతో భద్రతా సిబ్బంది పూర్తి సంయమనం పాటిస్తున్నారు. కానీ, భారత్‌లో జరుగుతున్న ప్రస్తుత ఆందోళనల ప్రభావం తీవ్రస్థాయిలో ఉన్నది. హాంకాంగ్ ఆందోళనల్లో ఇప్పటివరకూ ఇద్దరు పౌరులు చనిపోగా, సీఏఏను వ్యతిరేకిస్తూ జరిగిన నిరసనల్లో చెలరేగిన హింస కారణంగా ఇప్పటివరకూ దాదాపు పాతిక మంది మృతి చెందారు. గతవారం రోజులుగా ఉధృతంగా సాగుతున్న ఈ నిరసనల్లో చెలరేగిన హింస వల్ల యూపీలో 17, కర్ణాటకలో ఇద్దరు, అసోంలో ఐదుగురు చనిపోయారు. సీఏఏకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రాల్లో మొదలైన నిరసనలు.. జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలోకి ఢిల్లీ పోలీసుల ప్రవేశంతో తీవ్ర రూపం దాల్చాయి.

## యూపీలో 'ప్రతీకార' చర్యలు

**లక్నో:** ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అన్నంత పని చేస్తున్నది. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను వ్యతిరేకిస్తూ ఆందోళనకారులు తెలిపే నిరసనల్లో ధ్వంసమైన ప్రభుత్వ ఆస్తులకు నష్ట పరిహారం వారి ఆస్తులు వేలం వేసి వసూలు చేసి 'బద్లా (ప్రతీకారం)' తీర్చుకుంటామని సీఎం ఆదిత్యనాథ్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోముజఫర్‌నగర్ జిల్లా కేంద్రంలో 67 షాపులను అధికారులు ఆదివారం జప్తుచేశారు. లక్నోలో ఆస్తులకు వాటిల్లిన నష్టాన్ని అంచనా వేసేందుకు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ (ఈస్ట్) ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల కమిటీని నియమించామని కలెక్టర్ అభిషేక్ ప్రకాశ్ చెప్పారు. నిరసనలు హింసాత్మకం కావడానికి బయటి శక్తులే కారణమని యూపీ డిప్యూటీ సీఎం దినేశ్ శర్మ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా ప్రాంతానికి చెందిన పీఎఫ్‌ఐ, సిమీలకు చెందిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. యూపీలో పరిస్థితులను అంచనా వేయడానికి మాజీ ఎంపీ దినేశ్ త్రివేది సారథ్యంలో లక్నోకు వచ్చిన నలుగురు సభ్యుల తృణమూల్ ప్రతినిధి బృందాన్ని పోలీసులు విమానాశ్రయంలోనే నిర్బంధించారు. దీంతో వారు విమానాశ్రయం వద్దే నిరసనకు దిగారు.

## సీఏఏ నిరసనల్లో వెల్లివిరిసిన మతసామరస్యం

అయ్యప్ప భక్తులకు దారిచ్చిన ముస్లిం నిరసనకారులు

**చెన్నై:** పౌరసత్వ సవరణ చట్టానికి(సీఏఏ) వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల్లో మతసామరస్యం వెల్లివిరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏకి వ్యతిరేకంగా తమిళనాడులోని కోయంబత్తూర్‌లో డిస్ట్రిక్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ జమాత్ ఇస్లామిక్ సంస్థల ఆధ్వర్యంలో 15వేల మంది ముస్లింలతో శుక్రవారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. సాయంత్రం నమాజుకు సమయం కావడంతో పాలక్కడ్-పొలాచ్చి రహదారి మీద ముస్లింలందరూ ప్రార్థనకు ఉపక్రమించారు. అదే మార్గంలో ఇరుముడులతో నలుగురు అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్తున్నారు. వీళ్లను గమనించిన వలంటీర్లు ముస్లింలను పక్కకు జరుపుతూ అయ్యప్ప భక్తులకు దారినిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అన్య మతాలను గౌరవిస్తూ, మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచారని ప్రదర్శనకారులను నెటిజన్లు ప్రశంసించారు. మరో ఘటనలో.. విభిన్న దుస్తులు ధరించినంత మాత్రాన తాము వేరుకాదని పేర్కొంటూ సీఏఏకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో పాల్గొన్న కొందరు విద్యార్థులు తమ నుదుటికి పవిత్రమైన బూడిదను పూసుకొని ఆందోళనలో పాల్గొన్నారు.

## ఎఫ్‌ఐఆర్‌లో మృతుల పేర్లు

**మంగళూరు:** పౌరసత్వ సవరణ చట్టానికి(సీఏఏ) వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో చనిపోయిన జలీల్, నౌషీన్‌లను నిందితులుగా పేర్కొంటూ మంగళూరు సిటీ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. గతవారం సీఏఏకు వ్యతిరేకంగా మంగళూరులోని బుందేర్ ప్రాంతంలో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో జలీల్, నౌషీన్ మరణించారు. బాధితులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. 77 మందిపై నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లో వారిద్దరి పేర్లనూ చేర్చారు.

## ఎన్నార్సీపై హోంమంత్రితో విభేదిస్తున్న ప్రధాని

ఎవరి మాటలు నిజమో ప్రజలే తేలుస్తారు: మమతాబెనర్జీ



**కోల్‌కతా, డిసెంబర్ 22:** దేశవ్యాప్తంగా జాతీయ పౌర జాబితా (ఎన్నార్సీ) అమలు చేసే విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వైఖరితో బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతాబెనర్జీ ట్వీట్ చేశారు. 'పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)తోపాటు ఎన్నార్సీ అమలు విషయమై వేదికలపై నేను, ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు బహిరంగమే. దేశాన్ని విభజించే సూత్రంతో దేశవ్యాప్తంగా ఎన్నార్సీ అమలు చేస్తామని హోంమంత్రి (అమిత్‌షా) బహిరంగంగా చేసిన ప్రకటనతో ప్రధాని విబేధిస్తున్నారు. ఎవరు చెప్పేది నిజమో? తప్పో? ప్రజలే తేలుస్తారు' అని ట్వీట్ చేశారు. ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లోనే హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ నిర్దిష్ట గడువు విధించకుండా దేశవ్యాప్తంగా తమ ప్రభుత్వం ఎన్నార్సీ అమలు చేస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సంగారెడ్డిలో 10.4 డిగ్రీలు

రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతున్నది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఆదివారం సంగారెడ్డి జిల్లాలో 10.4 డిగ్రీలు, వికారాబాద్ జిల్లాలో 11.8 డిగ్రీలు, మెదక్ జిల్లాలో 12.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ చలి పెరిగింది. హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 28 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 18.9 డిగ్రీలు, గాలిలో తేమ 46 శాతంగా నమోదైందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

### విశాఖ ఏజెన్సీలో వణికిస్తున్న చలి

**అమరావతి:** విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో చలి తీవ్రత మరింత పెరిగింది. ఆదివారం ఏజెన్సీ ప్రాంతంలోని మినుములూరులో 11 డిగ్రీలు, పాడేరు, లంబసింగి ప్రాంతాల్లో 12 డిగ్రీలు, అరకు, చింతపల్లి ప్రాంతాల్లో 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



ఆదివారం ములుగు జిల్లా వాజేడు ఏజెన్సీలోని ప్రగళ్లపల్లి రహదారిపై కమ్ముకొన్న పొగమంచు

# శాస్త్రవేత్త మండాజి నర్సింహాచారికి నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డు

**మణికొండ:** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్‌ఐఆర్డీ)లో విధులు నిర్వహిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ మండాజి నర్సింహాచారి కేంద్ర వ్యవసాయశాఖ నుంచి నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-2019 అవార్డును అందుకొన్నారు. ఐఏఎస్ అధికారిణి, ఎన్‌ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ (మేనేజ్‌మెంట్) జయలక్ష్మి ఆదివారం ఆయనకు ఈ అవార్డును ప్రదానంచేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. ఫెయిలైన ట్యూబ్‌లైట్‌ను చౌక్, స్టార్టర్ లేకుండా తిరిగి వెలిగించే పద్ధతిని నర్సింహాచారి కనుగొన్నారని, జీరో మెర్క్యూరీ, జీరో బ్లూలైట్‌తో శరీరాన్ని, కంటిని కాపాడటంతోపాటు పర్యావరణానికి హానితలపెట్టని రీతిలో నర్సింహాచారి రూపొందించిన ఈ ఫార్ములా ఎంతో అద్భుతమైనదని ప్రశంసించారు. ఇదే ప్రయోగానికి ఆయన 2015లో కూడా జాతీయ అవార్డును అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ శరవరణ్ రాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఆదివారం శాస్త్రవేత్త నర్సింహాచారికి నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డును అందజేస్తున్న ఎన్‌ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ జయలక్ష్మి



# ఆణిముత్యం మర్రి చెన్నారెడ్డి

శత జయంతి ఉత్సవాల్లో కొనియాడిన విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**శేరిలింగంపల్లి:**

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మహా నాయకుడని, తెలంగాణ ఆణిముత్యమని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి కొనియాడారు. 1969లో ఆయన తెలంగాణ ఉద్యమం చేసి ఉండకపోతే తెలంగాణ అనే పదం కాలగర్భంలో కలిసిపోయి ఉండేదన్నారు. ఆదివారం సాయంత్రం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి శత జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం సందర్భంలో మర్రి చెన్నారెడ్డిపై అనేక విమర్శలు వెల్లువెత్తాయని, అయితే, సీఎం కేసీఆర్ ఏనాడూ ఆ విమర్శలతో ఏకీభవించలేదని చెప్పారు. చెన్నారెడ్డిని మహానాయకుడని కేసీఆర్ అభివర్ణించేవారని తెలిపారు. రాజకీయాల్లోకి రావడానికి మర్రి చెన్నారెడ్డి స్ఫూర్తి అని కేసీఆర్ చెప్తుండేవారన్నారు. రాజకీయాల్లో పదవులు రావడం, పోవడం సహజమని, కానీ నాయకుడిగా చెన్నారెడ్డి సుస్థిరస్థానాన్ని నిలుపుకొన్నారని చెప్పారు. మనిషిని సన్మార్గంలో నడిపించడంలో బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక విలువలు విశేషంగా దోహదపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి విశిష్ట సేవా పురస్కారాలను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ జే గీతారెడ్డి, జస్టిస్ ఈశ్వరయ్య, శాంతి సరోవర్ డైరెక్టర్ కులదీప్ బహెన్, బ్రహ్మకుమారి సుష్మతోపాటు మర్రి చెన్నారెడ్డి తనయుడు రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి వసుధ, అల్లూరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి.



ఆదివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో మర్రి చెన్నారెడ్డి శత జయంతి ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో మాజీ మంత్రి గీతారెడ్డి

# తప్పు చేస్తారు.. కానీ సరిదిద్దరు!

- వన్‌బీ, ఈసీలో ఉన్నా పాస్‌పుస్తకంలో భూమి మాయం
- ఐదుగుంటల భూమి ఆన్‌లైన్ కోసం ఏడాదిగా ప్రదక్షిణ
- రంగారెడ్డి జిల్లా రావిర్యాల రైతు శాంతయ్య ఆవేదన

ధర్మగంట



ఐదు గుంటల భూమి తక్కువ వచ్చినట్లు చూపిస్తున్న రైతు శాంతయ్య

**కొందుర్గు:** రాష్ట్ర ప్రభుత్వం భూ ప్రక్షాళనను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినా కొందరు అధికారుల అలసత్వం రైతులకు శాపంగా మారింది. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామానికి చెందిన రైతు వడ్డె శాంతయ్యకు చెందిన వన్‌బీ, ఈసీలో భూమి రికార్డు ప్రకారం సక్రమంగానే ఉన్నా పాస్‌బుక్‌లో మాత్రం అధికారులు ఐదు గుంటలు తక్కువగా నమోదుచేశారు. ఐదు గుంటల కోసం ఏడాదిగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ఆయన ధర్మగంటను ఆశ్రయించారు.

వడ్డె శాంతయ్య రావిర్యాలకు చెందిన వడ్డె నర్సింహులు వద్ద 27 గుంటల భూమిని 2015లో కొనుగోలు చేశారు. సర్వే నంబర్ 15ఆ3/3 లో 11 గుంటలు, సర్వే నంబర్ 164అ4/3లో ఒక్క గుంట, సర్వే నంబర్ 795/ఆ2లో 15 గుంటలు మొత్తం 27 గుంటల భూమిని షాద్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ సమక్షంలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతంలో డాక్యుమెంట్ ఆధారంగా 2015లో పట్టాదారు పాస్‌పుస్తకాన్ని శాంతయ్యకు తాసిల్దార్ కార్యాలయం నుంచి అందించారు. భూప్రక్షాళన సందర్భంగా అందించిన వన్‌బీలో కూడా సర్వేనంబర్ 795/ఆ2లో 15 గుంటలు ఉన్నట్టు వచ్చింది. కానీ, కొత్త పాస్‌పుస్తకంలో 10 గుంటలు మాత్రమే ఉన్నట్టు నమోదైంది. డాక్యుమెంటు, వన్‌బీ, ఈసీలో సర్వే నంబర్ 795/ఆ2లో 15 గుంటలు ఉన్నప్పటికీ 10 గుంటలు మాత్రమే పాస్‌బుక్‌లో నమోదుకావడంతో రైతు అధికారులను సంప్రదించారు. 2018లో పాసుపుస్తకాన్ని అందించినప్పటి నుంచి తక్కువ వచ్చిన భూమిని సరి చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులుఇచ్చినా పట్టించుకోవడం లేదు. నెలరోజుల నుంచి వ్యవసాయ పనులు వదులుకొని నిత్యం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్టు రైతు వాపోయారు.

### పరిశీలించి పరిష్కరిస్తా..



నేను కొత్తగా వచ్చాను. సదరు రైతు సమస్య ఇటీవలే నా దృష్టికి వచ్చింది. ఆర్‌ఎస్‌ఆర్ పరిశీలించి సమస్య పరిష్కరిస్తా. రైతు ఇప్పటివరకు మాకు ఫిర్యాదు చేయలేదు. రైతు శాంతయ్య వీఆర్వోను మూడుసార్లు కలిసినట్టు నాకు ఇప్పుడే తెలిసింది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తా.

- రాములు, జిల్లేడు చౌదరిగూడ తాసిల్దార్

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ హఠాన్మరణం



**శాయంపేట:** బస్సులో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందారు. వరంగల్ రూరల్ జిల్లా శాయంపేటకు చెందిన రాజ్‌కుమార్ (31) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. గతనెల 14న ఆయనకు వివాహమైంది. పెండ్లి తర్వాత రాజ్‌కుమార్ తన కుటుంబాన్ని హైదరాబాద్‌కు మార్చలేదు. ఆదివారం ఉదయం హైదరాబాద్ వెళ్లేందుకు హన్మకొండలో బస్సు ఎక్కారు. ఘట్‌కేసర్ దాటిన కొద్దిసేపటికే బస్సులోనే గుండెపోటుతో కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్, తోటి ప్రయాణికులు సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెందినట్టు ధ్రువీకరించారు.

# జిల్లాల మధ్య ఈవోడీబీ పోటీ

మరింత మెరుగైన సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సులభతర వాణిజ్య విధానం (ఈవోడీబీ)లో జిల్లాల మధ్య పోటీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రపంచ బ్యాంకు ఈ పోటీని దేశాల మధ్య నిర్వహిస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో జిల్లాల మధ్య ఈవోడీబీ పోటీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈవోడీబీలో రాష్ట్రం ఇప్పటికే అగ్రస్థానానికి చేరుకొని దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ ఈ ఘనత సాధించి ప్రశంసలు పొందిం ది. వాణిజ్యాన్ని సులభతరం చేయడంలో జిల్లాల మధ్య పోటీని నెలకొల్పడం మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, తద్వారా పరిశ్రమలకు ఇంకా తక్కువ సమయంలో అనుమతులు, రాయితీలు అందే అవకాశముంటుందన్న అంచనాతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

### మార్గదర్శకాలపై కసరత్తు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో తీసుకొచ్చిన సంస్కరణలను అతితక్కువ సమయంలో అమలుచేస్తున్న జిల్లాలను మెరుగైన జిల్లాలుగా ఎంపికచేయనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలపై పరిశ్రమలశాఖ ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలను ఏ, బీ, సీ క్యాటగిరీలుగా విభజించి ఒక్కో క్యాటగిరి పరిధిలోని జిల్లాలవారీగా పోటీలు నిర్వహించనున్నారు. పరిశ్రమలు, భవననిర్మాణాలు, భూమి మార్పిడులతోపాటు వాణిజ్య పన్నులకు సంబంధించిన అనుమతులు ఇవ్వడం, తనిఖీలు చేయడం, రాయితీలపై నివేదికలు పంపించడం లాంటి పనులను పారదర్శకంగా నిర్వహించిన జిల్లాలను గుర్తించి ప్రతి క్యాటగిరీలో మొదటి మూడు జిల్లాలను ఎంపికచేస్తారు. ఈ విధానంతో పారిశ్రామికవేత్తలకు మరింత మెరుగైన సేవలు అందడంతోపాటు కష్టపడి పనిచేసిన అధికారులకు గుర్తింపు లభిస్తుంది. ఈ విధానాన్ని అమలుచేసే ముందు జిల్లా అధికారుల అభిప్రాయాలను స్వీకరించి తుది నిర్ణయం తీసుకోవాలని, ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

# అమ్మిండ్రు.. తిరిగి ఆక్రమించుకుండ్రు

- నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం జూనూతులలో భూ పంచాయితీ
- కబ్జాలోకి రానివ్వడం లేదని బాధితుడు బచ్చు లక్ష్మీనారాయణ ఆందోళన

**హైదరాబాబాద్, నమస్తే తెలంగాణ:** పదిహేడేండ్ల క్రితం రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతోపాటు, పట్టాదారుపాస్ పుస్తకం ఉండి.. రైతు బంధు పథకం కూడా అందుకుంటున్న భూమి మీదకు తనను రాకుండా అడ్డుకుంటున్నారని బాధితుడు వాపోతున్నారు. అమ్మిన భూమిని తిరిగి ఆక్రమించుకుని తనను బెదిరిస్తున్నారని పేర్కొంటూ ధర్మగంటను ఆశ్రయించారు. నల్లగొండకు చెందిన లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం జూనూతుల గ్రామంలోని సర్వేనంబర్ 109లో 20 గుంటలు, 112లో 2 ఎకరాలను నాటి ధరల ప్రకారం రూ.1.75 లక్షలకు కొనుగోలు చేశానని, 2002 జూన్ 28న 2214/2002 ద్వారా రిజిస్టర్ చేసుకున్నాని తెలిపారు. వివిధ కారణాలతో భూమిమీదకు వెళ్లలేదని, తర్వాత 2010లో మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారులు పరిశీలించి.. మ్యుటేషన్ చేసి పట్టా ఇచ్చారని చెప్పారు. కొత్త పాస్‌పుస్తకంతోపాటు, రైతు బంధు సాయం కూడా అందుకుంటున్నానన్నారు. భూమి చుట్టూ కడీలు పాతించి సాగు చేసుకుంటున్నానని చెప్పారు. అయితే, నాకు భూమిని విక్రయించిన కంచర్ల శ్యాంసుందర్ రెడ్డి భాగస్థులు కడీలను విరగ్గొట్టి.. ఆ భూమిని తిరిగి ఆక్రమించుకున్నారని.. ఆ భూమి తమదంటూ దౌర్జన్యం చేస్తూ భూమి మీదకు రానివ్వడం లేదని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే ఈ భూమి జోలికి రామని చెప్పి.. తిరిగి కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తన భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదుచేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. 2018లో తన భూమికి ఇంజక్షన్ ఆర్డర్ కూడా వచ్చిందని తెలిపారు. అయినప్పటికీ కబ్జాకు పాల్పడుతున్నారని వివరించారు.

### భూమిని అమ్మలేదు.. మార్టిగేజ్ చేసినం

లక్ష్మీనారాయణ వద్ద చిట్టీ వేశానని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిట్టీ డబ్బులు చెల్లించలేకపోవడంతో ష్యూరిటీగా ఉన్న వ్యక్తిపై తీవ్రఒత్తిడి తేవడంతో ఊర్లో పెద్దమనుషుల మధ్యపంచాయతీ జరిగిందని కంచర్ల శ్యాంసుందర్‌రెడ్డి ధర్మగంటలకు తెలిపారు. ఆరునెలల్లో డబ్బులు ఇస్తానని చెప్పినా.. నమ్మకం లేదన్న లక్ష్మీనారాయణ తన భూమిని తనఖా పెట్టుకున్నారని చెప్పారు. ఈ మేరకు మార్ట్‌గేజ్ డీడ్ చేసుకున్నారని, అయితే ఇప్పుడు మీరు ఇది సేల్‌డీడ్ అంటున్నారని ఆరోపించారు. మార్ట్‌గేజ్ చేసుకున్నాక ఆర్నెళ్ల తర్వాత డబ్బులు తీసుకొని వెళితే ఊర్లోలేరని.. ఐపీ పెట్టి ఎటో పోయారని చెప్పారు. ఇప్పుడు తిరిగి వచ్చి ఈ భూమి తనదని అంటున్నారని పేర్కొన్నారు. మోసంచేసి భూమిని రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు.

- కంచర్ల శ్యాంసుందర్‌రెడ్డి

### ఆ భూమి మాదే

లక్ష్మీనారాయణ చెపుతున్న భూమి వాస్తవంగా తమదని కంచర్ల అంజిరెడ్డి కుమారుడు వెంకటరెడ్డి చెపుతున్నారు. శ్యాంసుందర్‌రెడ్డికి అసలు ఇక్కడ భూమే లేదని అంటున్నారు. శ్యాంసుందర్‌రెడ్డి విక్రయించిన దానిని కబ్జాలోకి తీసుకోవాలి కానీ, మా భూమిని ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నిస్తున్నారు.

- కంచర్ల వెంకటరెడ్డి

### భూమి రిజిస్ట్రేషన్ చేసింది వాస్తవమే

కంచర్ల శ్యాంసుందర్‌రెడ్డి వద్ద లక్ష్మీనారాయణ భూమిని కొనుగోలు చేసినట్టుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నది వాస్తవమే. భూ వివాదంలో జోక్యం చేసుకోలేం. కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాల్సిందే.

- ఎస్సై సైదులు

# గిరిజన సంక్షేమానికి సీఎం కృషి

- ప్రభుత్వ పథకాలతో యువత ఆర్థికంగా ఎదుగాలి
- సీఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీం షాపుల ప్రారంభోత్సవంలో మంత్రి సత్యవతిరాథోడ్

**హఫీజ్‌పేట్/శేరిలింగంపల్లి:** సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, గిరిజన యువత ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదుగాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. సీఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీంలో భాగంగా చందానగర్‌లో సుందర్ భుక్యా ఏర్పాటుచేసిన లాక్మే సెలూన్‌ను, శేరిలింగంపల్లి నల్లగండ్లలో వికారాబాద్‌కు చెందిన చంద్రకాంత్ నెలకొల్పిన ఓరియంటల్ ట్రయిల్ రెస్టారెంట్‌ను ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా మలిచే గొప్ప లక్ష్యంతో రూపొందించిన ఈ పథకం కింద మొదటిదశలో 100 మందికి శిక్షణ ఇవ్వగా.. అందులో 20 మంది ప్రభుత్వ ఆర్థికసాయంతో సొంత ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లను స్థాపించుకొనేందుకు అర్హత సాధించారని చెప్పారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వ ప్రోత్సాహంతో ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా స్థిరపడేందుకు అవసరమైన పథకాలను అమలుచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమాల్లో గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి సోమేశ్ కుమార్, కమిషనర్ క్రిస్టియానా తదితరులు పాల్గొన్నారు.





సీఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీం కింద నల్లగండ్లలో ఓరియంటల్ ట్రయల్ రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్ .. చందానగర్‌లో లాక్మే సెలూన్‌ను ప్రారంభించిన అనంతరం కేశాలంకరణ చేయించుకుంటున్న మంత్రి సత్యవతి రాథోడ్

# కోలుకుంటున్న అచ్చంపేట బాధితురాలు స్వాతి

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** అచ్చంపేట బాధితురాలు స్వాతి క్రమంగా కోలుకుంటున్నట్టు పేట్లబుర్జ్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన వైద్యులు తెలిపారు. శుక్రవారం అచ్చంపేట ఏరియా దవాఖానలో అసైటిస్ సమస్యతో ఉన్న గర్భస్థ శిశువుతో ప్రసవానికి వచ్చిన ఆమెకు క్లిష్ట పరిస్థితి ఎదురవడంతో పేట్లబుర్జ్ ప్రసూతి దవాఖానకు తరలించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పేట్లబుర్జ్ వైద్యులు బాధితురాలి గర్భంలోని మృతశిశువు శరీరభాగాన్ని తొలగించి తల్లి ప్రాణాలు కాపాడారు. ఈ మేరకు ఐసీయూలో ఉన్న బాధితురాలి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆమెను ఆదివారం జనరల్ వార్డుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని వైద్యాధికారులు చెప్పారు.

# సగం బడ్జెట్ స్వాహా!

మొదటిపేజీ తరువాయి...

రూ.302 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. రెండు కంపెనీలకు సగం బడ్జెట్‌ను కట్టబెట్టారంటే.. అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు.

### ఓమ్ని మెడికి రూ.203 కోట్లు

ఐఎంఎస్ ముందుల కొనుగోలు స్కాంలో తెర ముందు వ్యవహారమంతా దేవికారాణి చూస్తే.. తెరవెనుక అసలు సూత్రధారిగా ఓమ్ని మెడీ ఎండీ కంచర్ల శ్రీహరిబాబు అలియాస్ బాబ్జీ వ్యవహరించారు. అందుకు తగిన ఆధారాలను ఏసీబీ అధికారులు సేకరించారు. 'నమస్తే తెలంగాణ'కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. 2016-17లో మొత్తం రూ.167 కోట్ల బడ్జెట్‌లో రూ.42 కోట్లు ఓమ్ని మెడికి కేటాయించినట్లు ఏసీబీ అధికారులు పక్కా ఆధారాలు సేకరించారు. 2017-18 లో దాదాపు సగం బడ్జెట్‌ను కేవలం ఓమ్ని మెడీకే కేటాయించడం ఐఎంఎస్ అధికారుల అవినీతికి పరాకాష్ఠ. 2017-18లో మొత్తం రూ.233 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే అందులో దాదాపు సగం అంటే రూ.100 కోట్లు ఓమ్ని మెడి, దానికి అనుబంధంగా ఉన్న డొల్ల కంపెనీలకు కేటాయించారు. 2018-19లో మొత్తం బడ్జెట్ రూ.203 కోట్లు కాగా రూ.61 కోట్ల మేర మందుల కొనుగోళ్లు ఓమ్ని మెడిద్వారా జరిపినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు.

**విశ్వసనీయ సమాచారం మేరకు గత మూడేండ్లలో బడ్జెట్ కేటాయింపులు (రూ.కోట్లలో)**

| ఏడాది | కేటాయించిన బడ్జెట్ | ఓమ్ని మెడికి కేటాయించినది | తేజా ఫార్మాకు కేటాయించినది |
|---|---|---|---|
| 2016-17 | 167 | 42 | 20 |
| 2017-18 | 233 | 100 | 38 |
| 2018-19 | 256 | 61 | 42 |

### తేజా ఫార్మా ఖాతాల్లోకి రూ.100 కోట్లు?

కుంభకోణంలో పట్టుబడిన తేజా ఫార్మా కంపెనీ ప్రతినిధులు సృష్టించిన డొల్ల కంపెనీలకు రూ.100 కోట్ల కొనుగోలు ఆర్డర్లు కేటాయించినట్టు తెలిసింది. తేజా ఫార్మా ఎండీ రాజేశ్వర్‌రెడ్డి, అతడి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కంపెనీలకు భారీమొత్తంలో మందుల కొనుగోళ్ల ఆర్డర్లు ఇచ్చారు. 2016-17లో కేటాయించిన మొత్తం రూ.167 కోట్ల బడ్జెట్‌లో రూ.20 కోట్లు తేజా ఫార్మా కంపెనీ ఖాతాల్లోకి వెళ్లాయి. 2017-18లో రూ.38 కోట్లు, 2018-19లో రూ.42 కోట్లు కలిపి మొత్తం మూడేండ్లలో రూ.100 కోట్లు ఈ కంపెనీకి అప్పగించినట్టు కీలక ఆధారాలు ఏసీబీ అధికారులు సేకరించారు.

### ఎడాపెడా దోచుకోవడమే:

ఫేక్ ఇండెంట్లు.. ఫేక్ మెడికల్ క్యాంపులు.. మెడికిట్ల కొనుగోళ్ల గోల్‌మాల్.. ఇలా ఏ రూపంలో వీలుంటే ఆ రూపంలో ఎడాపెడా దోచేసిన తీరు, ఏసీబీ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఐఎంఎస్ స్కాం వెలుగులోకి వచ్చినప్పుడు.. తొలుత నకిలీ ఇండెంట్లు పెట్టి వాటిద్వారానే మందులను కొనుగోలు చేసినట్టు రికార్డుల్లో చూపినట్టుగా అధికారులు గుర్తించారు. ఇంకాస్త లోతుగా దర్యాప్తుచేస్తే ఏకంగా మెడికల్ క్యాంపులు పెట్టినట్టు రికార్డులు సృష్టించి కోట్లు మాయం చేసినట్టు తేలిం ది.. మరికాస్త విచారిస్తే మెడికల్ కిట్లను సైతం వదల్లేదని బయటపడింది. ఒక్కో కోణంలో విచారణ చేస్తున్నకొద్దీ.. ఒక్కో అవినీతి వ్యవహారం బయటపడుతూ వచ్చింది. ఇలా పలు మార్గాల్లో తమకు నచ్చిన కంపెనీల్లోకి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మళ్లించి ఉన్న బడ్జెట్‌ను ఊడ్చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.

# గోదావరి @ 400 టీఎంసీలు

మొదటిపేజీ తరువాయి...

ఎస్సారెస్పీ-1, 2 దశల కింద ఉన్న దాదాపు 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించగలిగారు. ఇప్పటివరకు శ్రీరాంసాగర్ ద్వారా కాకతీయ కాల్వ నుంచి 10.607 టీఎంసీలు, వరద కాల్వ నుంచి 2.350 టీఎంసీలు, సరస్వతి కాల్వ నుంచి 0.205 టీఎంసీలు, గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతలకు 0.283 టీఎంసీలు, మిషన్ భగీరథకు రెండు టీఎంసీలు ఇచ్చారు. మరోవైపు శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి లోయర్ మానేరుకు 45 టీఎంసీల వరకు ఇవ్వగా.. అందులో ప్రస్తుత నిల్వలుపోను 25 టీఎంసీల వరకు వినియోగించారు. రాజరాజేశ్వర జలాశయం పరిధిలోనూ వందల సంఖ్యలో చెరువులను నింపారు. కడెం ప్రాజెక్టు కింద ఐదారు టీఎంసీలు వినియోగించారు. దేవాదుల నుంచి నవంబర్ పది వరకు 10 టీఎంసీలను ఎత్తిపోసి 418 చెరువులను నింపారు. అదనంగా మధ్యతరహా ప్రాజెక్టుల కింద 20-30 టీఎంసీల వరకు వినియోగించారు. యాసంగి ప్రణాళికను పరిశీలిస్తే.. శ్రీరాంసాగర్ పరిధిలో 105 టీఎంసీల నీరు వాడారు. దేవాదుల నుంచి మరో ఆరు టీఎంసీలను ఎత్తిపోసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కడెం, శ్రీరాజరాజేశ్వర జలాశయం, మధ్యతరహా చెరువుల కింద వినియోగం లెక్కిస్తే యాసంగి ముగిసే నాటికి 2019-20 నీటి సంవత్సరంలో గోదావరిజలాల వినియోగం 200-250 టీఎంసీల వరకు ఉంటుందని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి.

### ఏడాదంతా నిల్వలు

గోదావరిజలాల వినియోగం డబుల్ సెంచరీ దాటగా.. ప్రస్తుతం జలాశయాల్లో 200 టీఎంసీలకు పైగా నిల్వలు ఉండటం మరో విశేషం. శ్రీరాంసాగర్‌లో 88.66 టీఎంసీలు, శ్రీరాజరాజేశ్వర జలాశయంలో 23.09 టీఎంసీల నిల్వ ఉన్నది. లోయర్ మానేరులో 21.42 టీఎంసీలు, కడెంలో 7.40 టీఎంసీలు, ఎల్లంపల్లిలో 17.54 టీఎంసీల నిల్వ ఉన్నది. కాళేశ్వరం బరాజుల్లో దాదాపు 18 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. గోదావరి బేసిన్‌లో అన్ని ప్రాజెక్టుల పరిధిలోని చెరువులను భారీఎత్తున నింపారు. ఇలా మరో 40-50 టీఎంసీల వరకు నిల్వ ఉన్నది. మధ్యతరహా ప్రాజెక్టులను కూడా పరిగణలోనికి తీసుకుంటే నీటి నిల్వ పరిమాణం 200 టీఎంసీల పైమాటే. యాసంగికి శ్రీరాంసాగర్, శ్రీరాజరాజేశ్వర, ఎల్ఎండీ నుంచి నీటిని విడుదల చేసినా.. ఎప్పటికప్పుడు మళ్లీ వాటిని నిండుకుండల్లా మార్చేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ పునర్జీవ పథకం సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఏడాదంతా ఈ నిల్వలకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాగా నిలుస్తుండటం వల్ల తెలంగాణ రైతాంగానికి శాశ్వతంగా సాగునీటి సమస్య పరిష్కారం అయిందని చెప్పవచ్చు.

### 400 టీఎంసీల మైలురాయికి చేరువలో

తాజా నీటి సంవత్సరంలో గోదావరిజలాల వినియోగం 200 టీఎంసీలను దాటడమంటే వచ్చే నీటి సంవత్సరంలో అది గణనీయంగా పెరుగనున్నది. ఎగువ నుంచి వచ్చే వరదతో సంబంధం లేకుండా కాళేశ్వరం నుంచి పునర్జీవ పథకం ద్వారా శ్రీరాంసాగర్‌ను నింపుతారు. అంటే నిర్ణీత సీజన్‌లో వర్షాకాలం పంటలకు ఎలాంటి ఢోకా ఉండదు. ఈ ఏడాది కాళేశ్వరం జలాలు శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి ఒకవైపు ఎస్సారెస్పీ, మరోవైపు ఎల్ఎండీకి పరుగులు తీస్తున్నాయి. వచ్చే ఏడాది వాటిని కొండపోచమ్మసాగర్ వరకు తరలించేందుకు ప్రభుత్వం పనుల్ని పరుగులు పెట్టిస్తున్నది. తద్వారా ఆ మార్గంలోని వేల చెరువులను నింపి.. ఇప్పటికంటే వినియోగం పెద్దఎత్తున చేయనున్నది. ఈసారి సింగూరు, నిజాంసాగర్‌లకు వరద రాలేదు. అక్కడ సుమారు 40 టీఎంసీల వరకు వినియోగం తగ్గింది. వచ్చే ఏడాది ఇదే పరిస్థితి ఉన్నా.. ప్రత్యామ్యాయమార్గాల ద్వారానైనా వాటికి జీవం పోసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఆ వినియోగమూ జత కానున్నది. తుపాకులగూడెం బరాజ్ పనుల్ని కూడా త్వరితగతిన పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీంతో దేవాదుల ద్వారా మరిన్ని ఎక్కువ రోజులపాటు జలాల ఎత్తిపోత ఉంటుంది. తద్వారా దాని పరిధిలో వినియోగం పెరగనున్నది. ఇలా రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో కేవలం కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారానే 400 టీఎంసీల నీటి వినియోగానికి తెలంగాణ సిద్ధమయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. సీఎం కేసీఆర్ సంకల్పం నెరవేరనున్నది.

## సీతారామ-సాగర్‌కాల్వ అనుసంధానం

- ఖమ్మం జిల్లాలో 70 వేల ఎకరాలకు సాగునీరు
- రూ.86 కోట్లతో ప్రత్యామ్నాయ ప్రణాళిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేందుకు నీటిపారుదలశాఖ తాజాగా ప్రత్యామ్నాయ ప్రణాళికను సిద్ధంచేసింది. మూడుదశల్లో నీటిని ఎత్తిపోసి.. బయ్యారం నుంచి పాలేరుకు గోదావరిజలాల్ని మళ్లించి 2.50 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేందుకు గతంలోనే ప్రణాళిక రూపొందించారు. దీనికి అటవీ భూములు అడ్డొస్తున్నందున నీటి మళ్లింపు ఆలస్యమయ్యే అవకాశమున్నది. ఈ క్రమంలో సీతారామ ప్రధానకాల్వ 101 కి.మీ. వద్ద నుంచి కాల్వ ద్వారా సుమారు 8.9 కి.మీ. దూరం నీటిని మళ్లించి గ్రావిటీతో 51 కి.మీ. వద్ద సాగర్‌కాల్వలో పోసేందుకు అవకాశమున్నదని ఇంజినీర్లు గుర్తించడంతో అధికారులు రూ.86 కోట్ల అంచనా వ్యయంతో ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించినట్టు తెలిసింది. ఈ ప్రణాళిక కార్యరూపందాల్చితే ఖమ్మం జిల్లాలోని 70 వేల ఎకరాల సాగర్ ఆయకట్టుకు వచ్చే వర్షాకాల సీజన్‌లోనే గోదావరిజలాల్ని అందించేందుకు మార్గం సుగమం అవుతుందని అధికారులు చెప్తున్నారు.



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రద్దీ కారణంగా స్వామి వారి దర్శనానికి గంటలకొద్దీ క్యూకట్టారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారికి లక్ష పుష్పార్చనను శాస్త్రోక్తంగా జరిపారు. వివిధ విభాగాల ద్వారా శ్రీవారి ఖజానాకు రూ.20,98,916 ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు. - యాదగిరిగుట్ట, నమస్తేతెలంగాణ

## భద్రాద్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



భద్రాద్రి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల పోస్టర్లను ఆదివారం నిర్మల్‌లో ఆవిష్కరిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

**నిర్మల్ అర్బన్, నమస్తేతెలంగాణ:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భద్రాచల సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఈ నెల 27 నుంచి జనవరి 16 వరకు నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ ఈవో, వేదపండితులు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రి అల్లోల చేతుల మీదుగా ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

## 'నన్ను ఇండియాకు రప్పించండి'

సోషల్ మీడియాలో ఓ గల్ఫ్ బాధితుడి వీడియో

**జగిత్యాల రూరల్ :** 'కేసీఆర్, కేటీఆర్ సార్లు.. నన్ను ఇండియాకు రప్పించండి' అంటూ ఓ గల్ఫ్ బాధితుడు సోషల్ మీడియాలో ఆదివారం పోస్ట్ చేశాడు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆరె మోహన్ ఐదేండ్ల క్రితం కంపెనీ వీసాపై ఉపాధి కోసం సౌదీ వెళ్లాడు. కంపెనీలో జీతం తక్కువ ఉండటం, యజమాని వేధింపులు భరించలేక మూడేండ్లపాటు పని చేసిన తర్వాత కంపెనీ నుంచి బయటకు వెళ్లిపోయాడు. దీంతో కంపెనీ కపిల్(యజమాని) తనపై దొంగతనం కేసు పెట్టడంతోపాటు మూడేండ్ల జీతం ఇవ్వలేదనీ, తన స్నేహితుల వద్ద తలదాచుకుంటున్నట్టు బాధితుడు వాపోయాడు. జీతం ఇవ్వాలని అడిగితే తనపై దాడి చేశారనీ, ఎంబసీకి వెళ్లినా తనను ఎవరూ పట్టించుకోవడం లేదనీ, తనను ఇండియాకు రప్పించాలని వేడుకుంటున్నాడు. ప్రస్తుతం కపిల్‌కు భయపడి దూరంగా రియాద్‌లో తలదాచుకుంటున్నట్టు చెప్పాడు. తనతో పాటు జగిత్యాల మండలం అంబారిపేటకు చెందిన నలుగురు, లక్ష్మీపూర్‌కు చెందిన ఒక్కరు, అంతర్గాంకు చెందిన ఒక్కరు మొత్తం ఏడుగురం ఉన్నామని తెలిపాడు. వీసా గడువు ముగిసిందనీ, ఇండియాకు రావాలంటే తమ వద్ద చిల్లిగవ్వ లేదనీ, తమను వీలైనంత త్వరగా ఇండియాకు రప్పించాలని సీఎం కేసీఆర్‌ను కోరాడు. ఈ విషయంపై బాధితుడి భార్య కళావతిని 'నమస్తే తెలంగాణ' ఫోన్ ద్వారా ఆరా తీయగా మోహన్ దుబాయి వెళ్లి ఐదేండ్లయిందనీ, తాము గ్రామంలోనే వ్యవసాయం చేసుకొని బతుకుతున్నామని వివరించింది. తన భర్త ప్రస్తుతం ఎక్కడ ఉంటున్నాడో తెలియదనీ, తమకు కొడుకు, కూతురు ఉన్నారనీ తన భర్తను ఎలాగైనా ఇండియాకు రప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.



వేడుకుంటున్న బాధితుడు ఆరె మోహన్





ఎర్రబెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

## ప్రతి ఒక్కరిలో సేవాగుణం ఉండాలి

మంత్రులు కొప్పుల, ఎర్రబెల్లి

**భీమదేవరపల్లి:** ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని.. పేదలకు చేసే సేవే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ అర్బన్ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, జెడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్‌తో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే కులాల మధ్య అంతరాలు తగ్గి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 204 గురుకులాలను మంజూరు చేసి బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత చదువులు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు చాడ సరిత, పిట్టల శ్రీలత, వంగ రవి, ఎంపీపీలు కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జక్కుల అనిత, విగ్రహ దాత ఏల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారార్ @ 23 టీఎంసీలు

పంప్‌హౌసుల్లో నడుస్తున్న మోటర్లు
సరస్వతి బరాజ్‌లో 7.39 టీఎంసీల నీరు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని లక్ష్మి పంప్‌హౌస్‌లో గోదావరి జలాలను ఎత్తిపోస్తున్న మోటర్లు

**నమస్తేతెలంగాణ నెట్‌వర్క్:** కాళేశ్వరం ప్రాజెక్టులో పంపులు నిరంతరాయంగా ఎత్తిపోస్తున్నాయి. ఎల్లంపల్లి జలాశయం నుంచి జంట సొరంగాల ద్వారా వస్తున్న నీటిని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారంలోని నంది పంప్‌హౌస్‌లో శనివారం వరకు 4, 5, 6వ మోటర్లు ఎత్తిపోయగా ఆదివారం 6వ పంపును నిలిపివేసి 3వ పంప్‌ను ప్రారంభించారు. ఇక్కడ 3, 4, 5వ పంపులు ఎత్తిపోస్తుండగా నంది రిజర్వాయర్‌కు జలాలు చేరుతున్నాయి. ఇక్కడి జలాశయం గేట్లు ఎత్తడంతో జంటసొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గాయత్రి పంప్‌హౌస్‌కు చేరుకుంటున్నాయి. ఇక్కడి 1, 6, 7వ పంపులు ఎత్తిపోస్తుండటంతో గ్రావిటీ కాల్వ ద్వారా వరద కాల్వకు చేరుకుంటున్నాయి. ఇక్కడి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర జలాశయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఎస్సారార్‌లో ఆదివారం సాయంత్రం ఆరు గంటల వరకు 23.085 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. రివర్స్ స్లూయిస్ (తూముల) ద్వారా దిగువకు ఎల్‌ఎండీకి 9,450 క్యూసెక్కుల నీరు చేరుతున్నది. వరద కాల్వ ద్వారా కూడా 9,450 క్యూసెక్కుల నీరు వస్తున్నది. ఈనెల 5వ తేదీ నుంచి శనివారం సాయంత్రం వరకు 11.115 టీఎంసీల నీటిని ఎస్సారార్‌కు తరలించినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. శ్రీరాజరాజేశ్వర జలాశయం పూర్తి సామర్థ్యం 25.873 టీఎంసీలు కాగా ఆదివారం సాయంత్రం వరకు 23.085 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని లక్ష్మి పంప్‌హౌస్‌లో శనివారం 8, 9,10వ మోటర్ల ద్వారా సరస్వతి బరాజ్‌కు 6,600 క్యూసెక్కుల నీటిని తరలించారు. లక్ష్మి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోసిన గోదావరి జలాలు డెలివరి సిస్టర్న్ నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా సరస్వతి బరాజ్‌కు తరలుతున్నాయి. ప్రస్తుతం సరస్వతి బరాజ్‌లో 7.39 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

## చిన్నారి గొంతులో ఉంగరం

బయటకు తీసిన వైద్యులు.. బాబు సురక్షితం



చిన్నారి (ఇన్‌సెట్‌లో) గొంతులో నుంచి తీసిన ఉంగరం

**ఖలీల్‌వాడీ:** ఆడుకుంటున్న క్రమంలో బాలుడు ఉంగరాన్ని మింగగా, ప్రత్యేక పరికరాల సాయంతో వైద్యులు ఉంగరాన్ని బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా ఝరాసంగం మండలం చీలెపల్లెకు చెందిన అయూం-వసీమాబేగం దంపతులు శనివారం కామారెడ్డి జిల్లా బాన్సువాడకు శుభకార్యానికి వెళ్లారు. ఈ క్రమంలో వారి ఐదు నెలల కుమారుడు యాసిన్ ఆడుకుంటూ ఉంగరాన్ని మింగాడు. అది గొంతులో ఇరుక్కుపోవడంతో ఊపిరి ఆడక విలవిల్లాడాడు. వెంటనే బాబును బాన్సువాడలోని పిల్లల దవాఖానకు తీసుకువెళ్లారు. వైద్యులు చిన్నారి గొంతులో ఏదో ఇరుక్కుపోయిందని గమనించి.. నిజామాబాద్ దవాఖానకు తీసుకువెళ్లాలని సూచించారు. నిజామాబాద్ మనోరమ దవాఖానలో వైద్యులు చిన్నారికి ఎక్స్‌రే తీసి గొంతులో ఉంగరం ఉందని గుర్తించారు. ఈఎన్‌టీ వైద్యుడు సంతోష్ నేతృత్వంలో ప్రత్యేక పరికరాల సాయంతో ఉంగరాన్ని బయటకు తీశారు. చిన్నారి యాసిన్ క్షేమంగా బయటపడటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## గంటల వ్యవధిలోనే తల్లీకొడుకు మృతి

**వర్ధన్నపేట, నమస్తే తెలంగాణ :** గంటల వ్యవధిలోనే తల్లీకొడుకులు మృతి చెందిన ఘటన వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన నీలం ఐలమ్మ(106) శనివారం రాత్రి మృతి చెందింది. అప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె రెండో కుమారుడు కొమురయ్య(70) కూడా ఆదివారం ఉదయం మృతి చెందాడు. తల్లి శవం తీయకముందే కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకున్నది.



డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ, ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్. చిత్రంలో ఎమ్మెల్సీ బాలసాని

## అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**వైరా, నమస్తే తెలంగాణ/కారేపల్లి రూరల్:** అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని.. ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం విశ్వనాథపల్లి , వైరా మండలం గొల్లపూడిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో 7 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు ఇచ్చే పథకం త్వరలో వస్తుంన్నదని, రాబోయే నాలుగేండ్లలో ప్రతి పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

# పైసా ఖర్చులేకుండా ఆరోగ్య సేవలు

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్

**పోచమ్మమైదాన్ (వరంగల్):**



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య శాఖ మంత్రి ఈటల , వేదికపై మంత్రి ఎర్రబెల్లి తదితరులు

పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యసేవలు అందిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల ఎన్‌ఆర్‌ఐ భవనంలో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (తానా) రాష్ట్ర స్థాయి సెమినార్, నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆర్థిక సమస్యలు రాకుండా అనుమతి ఇస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ హాస్పిటళ్ల సమస్యలను దశలవారీగా పరిష్కారిస్తామని తెలిపారు. చిన్న నర్సింగ్ హోంలు, పాత హాస్పిటళ్లను దృష్టిలో పెట్టుకుని నిబంధనల సడలింపుపై చర్చిస్తామని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ సమస్యలను సీఎం కేసీఆర్, మంత్రి ఈటల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బండా ప్రకాశ్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజేందర్‌రెడ్డి, స్టేట్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తానా నూతన కార్యవర్గం**

తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్(తానా) నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ కే అశోక్‌రెడ్డి (వరంగల్), కార్యదర్శిగా డాక్టర్ మోహన్‌గుప్తా( హైదరాబాద్), కోశాధికారిగా డాక్టర్ లింగారావు(హైదరాబాద్), ఉపాధ్యక్షులుగా డాక్టర్ వీ రాకేష్, డాక్టర్ సురేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ జే సుధాకర్‌రెడ్డి ఎంపికయ్యారు.

# ఆపరేషన్ మధ్యలోనే ఆపేసి..

జారుకున్న వైద్యుడు
బంధువుల ఆందోళన

**చిట్యాల:** మహిళ గర్భసంచిలో గడ్డ తొలగించేందుకు ఆపరేషన్ ప్రారంభించిన ఓ ప్రైవేటు వైద్యుడు.. తాను చేయలేకపోతున్నానని మధ్యలోనే నిలిపేసిన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాలలో ఆదివారం వెలుగుచూసింది. బాధితురాలి భర్త మురళి కథనం ప్రకారం.. చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన హైమావతి అనారోగ్యానికి గురికావడంతో రామన్నపేటలోని ఓ వైద్యురాలిని సంప్రదించగా.. గర్భసంచిలో గడ్డలు ఏర్పడ్డాయని ఆపరేషన్ చేయాలని సూచించారు. ఈ క్రమంలో హైమావతి దంపతులు చిట్యాలలోని వైఎంఆర్ దవాఖాన నిర్వాహకుడు డాక్టర్ మోహన్‌రెడ్డిని సంప్రదించారు. ఆమెకు మరోసారి పరీక్షలు నిర్వహించిన వైద్యుడు తానే ఆపరేషన్ చేస్తానని చెప్పాడు. ఈనెల 20న దవాఖానలో చేరగా అదే రోజు సాయంత్రం ఆమెకు శస్త్రచికిత్స చేసేందుకు థియేటర్‌లోకి తీసుకెళ్లాడు. కొంతసేపటి తర్వాత ఆమె భర్త మురళిని థియేటర్‌లోకి తీసుకెళ్లి హైమావతి పొట్టలో పేగులు అతుక్కొని ఉన్నాయని.. ఆపరేషన్ చేయటం కుదరదని చెప్పి కుట్లు వేశాడు. తాను రేపు వచ్చి మాట్లాడతానని, అప్పటి వరకు పేషెంట్‌కు ఏమీ తినిపించవద్దని చెప్పి వెళ్లిపోయాడు. ఆదివారం ఉదయం కూడా డాక్టర్ దవాఖానకు రాకపోవడంతో ఆందోళనకు గురైన ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఈ విషయమై అతడి కుమారుడు ఇంద్రసేనారెడ్డిని ఆరాతీశారు. అతను కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న వైద్యుడు మోహన్‌రెడ్డి సాయంత్రం దవాఖానకు వచ్చి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడటంతో ఆందోళన విరమించారు.

## దుకాణంలోకి దూసుకెళ్లిన లారీ

ఆవు మృత్యువాత..
కారు, బైక్ ధ్వంసం

**వరంగల్ క్రైం:** వరంగల్ నగరంలో ఆదివారం ఓ లారీ బీభత్సం సృష్టించింది. కేయూసీ నుంచి యాదవనగర్‌కు వెళ్లే రహదారిలో హనుమాన్‌నగర్ పెగడపల్లి డబ్బాల జంక్షన్ వద్ద పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి చెన్నైకి బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ.. రోడ్డుపైకి వచ్చిన ఆవును తప్పించే క్రమంలో అదుపు తప్పి ఇండ్లు, దుకాణాల వైపు దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఆవు మృత్యువాత పడగా కారు, బైక్ ధ్వంసమయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు లారీని స్వాధీనం చేసుకోవడంతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.



నిజామాబాద్‌లో నిర్వహించిన క్రిస్మస్ విందులో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## పండుగ ఏదైనా ఘనంగానే..

క్రిస్మస్ విందులో
మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**ఇందూరు:** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తున్నారని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.నిజామాబాద్ నగరంలోని సీఎస్ఐ మైదానంలో ఆదివారం రాత్రి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని పండుగలు ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం తరఫున సహకరిస్తున్నట్టు చెప్పారు. ఈ వేడుకలో మెదక్ చర్చి సల్మాన్ బిషప్, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, రాజేశ్వర్‌రావు, ఆకుల లలిత, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, టీఆర్ఎస్ నాయకుడు రాంకిషన్‌రావు, కలెక్టర్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



అప్పాయిపల్లిలోని ఎంజే-3ఏ కాల్వ పనులను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## ఏదుల ముంపు బాధితులకు రూ.140 కోట్లు

వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి రూరల్:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఏదుల రిజర్వాయర్ ముంపు బాధితుల పరిహారానికి ప్రభుత్వం రూ.140 కోట్లు విడుదల చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా వనపర్తి మండలం కాశీంనగర్‌లో అలుగు పారిన చెరువుకు పూలు చల్లి పూజలు చేశారు. అలాగే అప్పాయిపల్లికి సాగు నీరందించేందుకు చేపట్టిన ఎంజే-3ఏ కాల్వ పనులను పరిశీలించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పల్లె పచ్చని పంట పొలాలతో కళకళలాడాలన్నదే తన ప్రయత్నమని, ఇందుకు నియోజకవర్గంలోని ప్రతి చెరువును నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## ఉపాధ్యాయులకు అండగా సర్కార్

బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

**రామచంద్రాపురం:** ఉపాధ్యాయులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా ఆర్సీపురంలో నిర్వహించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కమిటీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలికాలం

| జిల్లా | కనిష్ఠం | గరిష్ఠం | జిల్లా | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|---|---|---|
| | | | కుమ్రంభీం ఆసిఫాబాద్ | 17.0 | 29.0 |
| | | | మహబూబాబాద్ | 17.0 | 29.0 |
| | | | జనగామ | 17.1 | 27.0 |
| సంగారెడ్డి | 10.4 | 32.1 | వరంగల్ అర్బన్ | 17.5 | 29.0 |
| వికారాబాద్ | 11.8 | 33.8 | పెద్దపల్లి | 18.0 | 27.0 |
| మెదక్ | 12.6 | 30.6 | సూర్యాపేట | 18.0 | 28.0 |
| సిద్దిపేట | 13.9 | 32.7 | ములుగు | 18.0 | 28.0 |
| ఆదిలాబాద్ | 14.5 | 29.5 | రాజన్న సిరిసిల్ల | 18.0 | 29.0 |
| నిర్మల్ | 15.0 | 29.0 | జయశంకర్ భూపాలపల్లి | 18.0 | 29.0 |
| మంచిర్యాల | 15.1 | 31.5 | జగిత్యాల | 18.0 | 29.0 |
| నల్లగొండ | 15.4 | 28.4 | జోగుళాంబ గద్వాల | 18.0 | 30.0 |
| కరీంనగర్ | 15.6 | 34.7 | భద్రాద్రి కొత్తగూడెం | 18.0 | 30.0 |
| యాదాద్రి భువనగిరి | 16.0 | 27.0 | ఖమ్మం | 18.0 | 30.0 |
| వరంగల్ రూరల్ | 16.0 | 27.0 | నిజామాబాద్ | 18.8 | 30.2 |
| వనపర్తి | 16.2 | 34.2 | హైదరాబాద్ | 18.9 | 28.0 |
| నాగర్‌కర్నూల్ | 17.0 | 28.0 | మేడ్చల్ | 18.9 | 28.0 |
| కామారెడ్డి | 17.0 | 28.0 | మహబూబ్‌నగర్ | 19.8 | 31.0 |
| రంగారెడ్డి | 17.0 | 29.0 | నారాయణపేట | 19.8 | 31.0 |



రివాజు కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య బన్న ఐలయ్య, సాహితీవేత్తలు కాత్యాయిని విద్మహే, సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు తదితరులు

## వర్ధమాన సమాజానికి అద్దంపట్టేవే కథలు

ఆచార్య బన్న ఐలయ్య

**సిద్ధార్థనగర్(వరంగల్):** వర్ధమాన సమాజానికి కథలు అద్దం పడుతాయని హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని రాజరాజనరేంద్ర భాషా నిలయం లో గన్నమనేమి గిరిజ మనోహర్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంగిటిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ సంపాదకత్వంలో 'రివాజు' కథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బన్న ఐలయ్య మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక సంఘర్షణలు కథల్లో ఉన్నాయన్నారు. ప్రతి రోజు మనిషి చుట్టూ జరుగుతున్న విధ్వంసం, సంఘర్షణలకు కథలు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంకనాలతో మరిన్ని మెరుగైన కథలు పాఠకులకు చేరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కాత్యాయిని విద్మహే, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, వంగాల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రభుత్వంలో ముదిరాజ్ కులస్థులకు సముచిత గౌరవం దక్కిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగర శివారు ప్రకాశ్‌నగర్‌లో ముదిరాజ్ వన సమారాధన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్‌తో కలిసి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. - ఖమ్మం రూరల్ నమస్తేతెలంగాణ/రఘునాథపాలెం

నమస్తే తెలంగాణ
# ఆట
8
[ కరీంనగర్ ]
సోమవారం 23 డిసెంబర్ 2019
WWW.NTNEWS.COM

## స్పీకర్ కప్‌నకు అతిథిగా పోచారం



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్ రేస్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 'స్పీకర్ కప్'పోటీలకు తెలంగాణ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని మలక్‌పేట రేస్‌కోర్సులో ఆదివారం జరిగిన పోటీలకు కుటుంబ సమేతంగా వచ్చిన స్పీకర్‌ను రేస్ కోర్స్ చైర్మన్ ఆర్.సురేందర్ రెడ్డి ఆహ్వానించారు. అనంతరం పోటీలను వీక్షించిన స్పీకర్.. విజేతకు కప్‌ను అందజేశారు. ఈ రేస్‌కు ప్రతిఏటా స్పీకర్ హాజరవడం సంప్రదాయంగా వస్తున్నది.

## మాస్టర్ టోర్నీలో మహబూబ్‌నగర్ అథ్లెట్ల జోరు

ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్:** రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లా అథ్లెట్లు రాణించారు. 5 కిలోమీటర్ల పరుగు పందెం 65 ఏండ్ల పురుషుల విభాగంలో వెంకటయ్య స్వర్ణం సాధించగా.. మహిళల విభాగం 100 మీటర్ల పరుగులో అంజమ్మ, వసంత, సీతమ్మ తమతమ విభాగాల్లో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన రిటైర్డ్ డీఎస్పీ మొగులయ్య గౌడ్ స్మారక రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ టోర్నీ ఆదివారం ముగిసింది. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రాజేశ్వర్, సావరిన్ సర్వీసెస్ చైర్మన్ సుల్తాన్ పాషా, జిల్లా మాస్టర్ అథ్లెటిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ గౌడ్, పరశురాం, డాక్టర్ ప్రేమ్ కుమార్, పేట టీఎస్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

## సచిన్-దాదానే బెస్ట్: చాపెల్





**న్యూఢిల్లీ:** ఈ దశాబ్దంలో వన్డేల్లో పరుగుల వరద పారించిన విరాట్ కోహ్లీ-రోహిత్ శర్మ.. ఆల్‌టైం భారత బెస్ట్ వన్డే బ్యాటింగ్ జోడీ అనే వాదనతో తాను ఏకీభవించడం లేదని ఆసీస్ మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ పేర్కొన్నాడు. కోహ్లీ-రోహిత్ కంటే.. దిగ్గజాలు సచిన్ టెండూల్కర్-సౌరవ్ గంగూలీ జంట 15 ఏండ్ల పాటు నాణ్యమైన పేసర్లను ఎదుర్కొని పరుగులు రాబట్టిందని చాపెల్ అన్నాడు. 'అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్లు రాజ్యమేలుతున్న సమయంలో వారు (సచిన్-గంగూలీ) ఆడారు. పాకిస్థాన్ నుంచి వసీం అక్రమ్-వకార్ యూనిస్, విండీస్ నుంచి ఆంబ్రోస్-వాల్ష్, ఆస్ట్రేలియా నుంచి మెక్‌గ్రాత్-బ్రెట్‌లీ, లంక నుంచి మలింగ-వాస్, దక్షిణాఫ్రికా నుంచి డొనాల్డ్-పొలాక్.. ఇలా అన్ని ప్రధాన దేశాల నుంచి అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. అందుకే వారే అత్యుత్తమ బ్యాటింగ్ జోడీ అంటున్నా' అని చాపెల్ వివరించాడు. వన్డే, టీ20ల్లో 50కుపైగా బ్యాటింగ్ సగటుతో కోహ్లీ అసాధారణమైన రీతిలో ఆడుతున్నాడని ప్రశంసించాడు. నలుగురు అద్భుతమైన బ్యాట్స్‌మెన్ ఆటను ఎక్కువగా చూసే అవకాశం దక్కడం భారత అభిమానులకు అదృష్టమని చాపెల్ పేర్కొన్నాడు.

## అక్షరాలే కాదు ఆటలూ ముఖ్యమే

బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** అక్షరాలు, అంకెలు నేర్చుకుంటేనే పూర్తి అక్షరాస్యత అనే ఆలోచన నుంచి బయటకు రావాలని, శారీరక అక్షరాస్యత కూడా ప్రతి ఒక్కరికీ ముఖ్యమని జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అభిప్రాయపడ్డాడు. శారీరక దృఢత్వాన్ని పెంచుకునేందుకు అందరూ కృషి చేయాలని సూచించాడు. నగరంలోని గాడియం స్పోర్ట్సోపియా పాఠశాలలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్పోర్ట్స్ ఆవిష్కరణ కార్యక్రమానికి గోపీచంద్‌తో పాటు టీమ్ఇండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ హాజరై మాట్లాడాడు. చాంపియన్ అవుతారా లేదా అని ఆలోచించకుండా తల్లిదండ్రులందరూ పిల్లలను ఆటలు ఆడించాలని గోపీచంద్ సూచించాడు. పాఠశాల విద్యలో క్రీడలను తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ కోచ్ సుబ్రమణ్యం రామన్, చెస్ కోచ్ గ్రాండ్ మాస్టర్ ఆర్‌బీ రమేశ్, స్పోర్టోపియా డైరెక్టర్ కీర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



> భారత క్రికెట్ అత్యుత్తమ సంవత్సరాల్లో 2019 ఒకటి. ప్రపంచకప్ సెమీస్‌లో 30 నిమిషాలు మినహా ఏడాదంతా అద్భుతంగా గడిచింది. కాకపోతే ఐసీసీ ట్రోఫీ రాలేదు. అది మినహా మేం ఆడిన తీరు సంతృప్తికరంగా ఉంది. ప్రత్యర్థి ఎవరైనా సమర్థంగా బౌలింగ్ చేసే పేసర్లను సాధించి.. భారత్ అంటే స్పిన్నర్లే అనే దృష్టిని మార్చాం.
> - కోహ్లీ, భారత కెప్టెన్

# దస్ కా దమ్

## విండీస్‌పై వరుసగా పదో వన్డే సిరీస్ నెగ్గిన టీమ్ఇండియా

### చివరి వన్డేలో 4 వికెట్లతో భారత్ గెలుపు.. రాణించిన విరాట్, రోహిత్, రాహుల్



సైనీ (2/58)



కోహ్లీ (85)

**వెస్టిండీస్‌పై అప్రతిహత విజయాల జైత్రయాత్రను కొనసాగించిన భారత్ వరుసగా పదో ద్వైపాక్షిక వన్డేసిరీస్‌ను పట్టేసింది. ఆరంభంలో కట్టడి చేసి ఆఖర్లో అవకాశం ఇవ్వడంతో తొలుత కరీబియన్లు భారీ స్కోరే చేసినా.. సమిష్టి ప్రదర్శనతో కదంతొక్కిన భారత టాప్ త్రయం అలవోకగా మ్యాచ్‌ను ముగించింది. గత రెండు వన్డేల్లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన కెప్టెన్ విరాట్ కోహ్లీ మరోసారి ఛేజింగ్ కింగ్ అనిపించుకుంటే.. రోహిత్, రాహుల్ జోరు కొనసాగించడంతో అచ్చొచ్చిన మైదానంలో భారత్ విజయ ఢంకా మోగించింది. పదిహేనేండ్లుగా సొంతగడ్డపై వరుసగా రెండు వన్డే సిరీస్‌లు ఓడని టీమ్ఇండియా.. ఈ మ్యాచ్‌కు ముందు అచ్చం అలాంటి సంకట స్థితిలోనే కనిపించింది. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా చేతిలో సిరీస్ కోల్పోయిన విరాట్ సేన.. మరోసారి అలాంటి పొరపాటు చేయలేదు. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా విజృంభించింది. విజయంతో 2019ని ముగించిన విరాట్ సేన ఇక వచ్చే ఏడాది సొంతగడ్డపై శ్రీలంకతో సిరీస్ వరకు హాయిగా సేద తీరనుంది.**

**కటక్:** నిర్ణయాత్మక వన్డేలో టీమ్ఇండియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఫలితంగా కరీబియన్లపై వరుసగా పదో ద్వైపాక్షిక వన్డే సిరీస్ నెగ్గి ఏడాదిని ఘనంగా ముగించింది. పదమూడేండ్లుగా సొంతగడ్డపై వెస్టిండీస్‌కు సిరీస్ గెలువనివ్వకుండా వస్తున్న భారత్ ఈసారి కూడా అదే జోరు కొనసాగించింది. ఆదివారం ఇక్కడి బారాబతి స్టేడియంలో జరిగిన ఫైనల్ కాని ఫైనల్లో విరాట్ సేన 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ ఆరంభంలో నెమ్మదిగా ఆడినా.. ఆఖర్లో పూరన్ (64 బంతుల్లో 89; 10 ఫోర్లు, 3 సిక్సర్లు), పొలార్డ్ (51 బంతుల్లో 74; 3 ఫోర్లు, 7 సిక్సర్లు) విజృంభించడంతో 5 వికెట్లకు 315 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ నవదీప్ సైనీ 2 వికెట్లు పడగొట్టగా.. షమీ, శార్దూల్, జడేజాకు ఒక్కో వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యఛేదనలో కెప్టెన్ విరాట్ కోహ్లీ (81 బంతుల్లో 85; 9 ఫోర్లు), రోహిత్ శర్మ (63 బంతుల్లో 63; 8 ఫోర్లు, 1 సిక్స్), లోకేశ్ రాహుల్ (89 బంతుల్లో 77; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకాలతో అదరగొట్టడంతో.. టీమ్ఇండియా 48.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 316 పరుగులు చేసింది. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్', రోహిత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్'అవార్డులు దక్కాయి.

**ఓపెనింగ్ అదుర్స్**

టార్గెట్ ఛేజింగ్‌లో టీమ్ఇండియాకు అదిరిపోయే ఆరంభం లభించింది. గత మ్యాచ్ సెంచరీ హీరోలు రోహిత్, రాహుల్ చెలరేగి ఆడటంతో ఛేదన సాఫీగా సాగింది. రాహుల్ కాస్త నెమ్మదిగా మొదలెడితే.. రోహిత్ మాత్రం స్టార్టింగ్ నుంచే దూకుడు కనబర్చాడు. కాట్రెల్ ఓవర్‌లో రెండు ఫోర్లు దంచిన హిట్‌మ్యాన్ ఆ వెంటనే హోల్డర్‌కు 6,4 రుచిచూపించాడు. కుదురుకున్నాక ఈ జోడీ పోటీపడి పరుగులు పిండుకోవడంతో 16 ఓవర్లలో జట్టు స్కోరు 100 దాటింది. ఈ క్రమంలో రాహుల్ 53 బంతుల్లో, రోహిత్ 56 బంతుల్లో అర్ధశతకాలు పూర్తి చేసుకున్నారు. గట్టి పునాది పడటంతో ఇక విజయం నల్లేరు మీద నడకే అనుకుంటున్న దశలో.. తొలి వికెట్‌కు 122 పరుగులు జోడించాక రోహిత్ ఔటయ్యాడు. కాసేపటికే రాహుల్ కూడా అతడిని అనుసరించాడు.

### చెరో ఏడు పరుగులే..

మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ పెద్దగా ఆకట్టుకోకపోవడంతో.. ఇన్నింగ్స్‌ను నడిపించే భారమంతా కోహ్లీపైనే పడింది. ఇటీవల వరుస అర్ధశతకాలతో జోరు మీదున్న శ్రేయాస్ అయ్యర్ (7) విఫలం కాగా.. రిషబ్ పంత్ (7) ఆకట్టుకోలేకపోయాడు. దీంతో జోరు పెంచిన కోహ్లీ ఎక్కువ శాతం స్ట్రయిక్ తన వద్దే ఉంచుకుంటూ పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలో వన్డేల్లో 55వ హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న కెప్టెన్.. లక్ష్యాన్ని కరిగించే పనిలో పడితే.. మరో ఎండ్‌లో కేదార్ జాదవ్ (9) నిరాశ పరిచాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా (31 బంతుల్లో 39 నాటౌట్; 4 ఫోర్లు) చక్కటి సహకారం అందించడంతో ఇక విజయం తథ్యమే అనిపించింది. అయితే, విజయానికి 23 బంతుల్లో 30 పరుగులు చేయాల్సిన దశలో కోహ్లీ ఔటవడంతో.. కాస్త ఉత్కంఠ నెలకొంది. కాట్రెల్ వేసిన 48 ఓవర్‌లో శార్దూల్ ఠాకూర్ (6 బంతుల్లో 17 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) 6,4 కొట్టడంతో సమీకరణం రెండు ఓవర్లలో 7 పరుగులకు చేరింది. జడేజా మరో ఫోర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

**ఆరంభం అంతంతే..**

పరుగుల పండుగ సాగే పిచ్‌పై మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌కు శుభారంభం లభించింది. ఓపెనర్లు షై హోప్ (42; 5 ఫోర్లు), ఎవిన్ లూయిస్ (21) నెమ్మదిగా ఆడటంతో 14 ఓవర్లు ముగిసేసరికి విండీస్ 56/0తో నిలిచింది. షమీ మార్గదర్శకత్వంలో సైనీ, శార్దూల్ చక్కటి బంతులు విసరడంతో ఆరంభంలో పరుగుల రాక కష్టమైంది. లూయిస్‌ను ఔట్ చేసి రవీంద్ర జడేజా భారత్‌కు తొలి వికెట్ అందించాడు. కాసేపటికే హోప్‌ను షమీ వెనక్కి పంపాడు. భారత ఫీల్డర్ల పుణ్యమా అని లెక్కకు మిక్కిలి జీవనదానాలు పొందిన హెట్‌మైర్ (37; 2 ఫోర్లు, 2 సిక్సర్లు), చేజ్ (38) ఇన్నింగ్స్‌లో వేగం పెంచారు. శార్దూల్ ఓవర్‌లో హెట్‌మైర్ 6,4 బాదితే.. చేజ్ కూడా బౌండ్రీలతో చెలరేగాడు. ఈ దశలో సైనీ వరుస ఓవర్లలో వీరిద్దరిని పెవిలియన్ బాట పట్టించాడు. పూరన్, పొలార్డ్ కుదురుకోవడానికి సమయం తీసుకోవడంతో 40 ఓవర్లు ముగిసేసరికి విండీస్ 197/4తో నిలిచింది.

### సైనీ అరంగేట్రం

గాయం కారణంగా మూడో వన్డేకు దూరమైన పేసర్ దీపక్ చాహర్ స్థానంలో నవదీప్ సైనీ వన్డే అరంగేట్రం చేశాడు. ఇటీవల పొట్టి ఫార్మాట్‌లో తన మెరుపు వేగంతో ఆకట్టుకున్న 27 ఏండ్ల సైనీకి టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ క్యాప్ ఇచ్చి జట్టులోకి స్వాగతం పలికాడు.

### 22 ఏండ్ల రికార్డు బద్దలు

ఒక ఏడాదిలో అత్యధిక అంతర్జాతీయ పరుగులు సాధించిన ఓపెనర్‌గా రోహిత్ శర్మ 22 ఏండ్ల క్రితం రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. తాజా ప్రదర్శనతో ఈ ఏడాది మూడు ఫార్మాట్లలో కలిపి హిట్‌మ్యాన్ 2442 పరుగులు చేశాడు. గతంలో ఈ ఘనత శ్రీలంక ఓపెనర్ సనత్ జయసూర్య (2387; 1997లో) పేరిట ఉండగా.. ఆదివారం 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్దే రోహిత్ రికార్డు బ్రేక్ చేశాడు. అదే ఊపులో ఈ ఏడాది వన్డేల్లోనూ 1490 పరుగులతో టాప్‌లో నిలిచాడు.

### అదే తడబాటు

ఇటీవల పేలవ ఫీల్డింగ్‌తో నిరాశ పరుస్తున్న టీమ్ఇండియా కీలక మ్యాచ్‌లోనూ అదే తడబాటు కొనసాగించింది. ముఖ్యంగా వికెట్ల వెనుక రిషబ్ పంత్ పూర్తిగా నిరాశ పరచగా.. జట్టులో బెస్ట్ ఫీల్డర్‌గా ముద్రపడ్డ రవీంద్ర జడేజా ఓ క్లిష్టమైన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. నవ్‌దీప్ సైనీ వేసిన ఇన్నింగ్స్ 9వ ఓవర్‌లో లూయిస్ ఇచ్చిన క్యాచ్‌ను లాంగ్ ఆన్‌లో జడేజా వదిలేశాడు. క్రీజులోకి వచ్చిరాగానే చేజ్‌ను ఔట్ చేసే చాన్స్ వచ్చినా పంత్ దాన్ని చేజార్చాడు. జడేజా వేసిన 25వ ఓవర్‌లో హెట్‌మైర్ ఇచ్చిన క్యాచ్‌నూ పంత్ వదిలేశాడు. అంతే కాక మ్యాచ్‌లో అతడు పలు మార్లు తికమక పడ్డాడు.



రాహుల్ (77)

రోహిత్ (63)

### 10 ఓవర్లలో 118 పరుగులు

చివరి పది ఓవర్లలో మహ అయితే మరో 60-70 పరుగులు చేస్తారనుకుంటే.. కరీబియన్లు తమలోని పవర్ హిట్టింగ్‌ను బయటకు తీశారు. కుల్దీప్ ఓవర్‌లో సిక్సర్‌తో పూరన్ వరుసగా రెండో అర్ధశతకం పూర్తిచేసుకుంటే.. పొలార్డ్ బాదుడు మొదలెట్టాడు. సైనీ వేసిన 46వ ఓవర్‌లో పూరన్ 4,4,4 కొడితే.. పొలార్డ్ సిక్సర్‌తో షమీకి స్వాగతం పలికాడు. 48వ ఓవర్‌లో 4,4,6 కొట్టిన పూరన్ అదే జోరులో డీప్ పాయింట్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 98 బంతుల్లో 135 పరుగులు రాబట్టారు. ఇక చివరి రెండు ఓవర్లలో పొలార్డ్ శివాలెత్తిపోయాడు. 49వ ఓవర్‌లో 4,4,6తో 16 పరుగులు రాబట్టిన అతడు.. చివరి ఓవర్‌లో మరో రెండు సిక్సర్లు అరుసుకొని స్కోరును 300 దాటించాడు.



పొలార్డ్ (74★)

### స్కోరు బోర్డు

**వెస్టిండీస్:** లూయిస్ (సి) సైనీ (బి) జడేజా 21, హోప్ (బి) షమీ 42, చేజ్ (బి) సైనీ 38, హెట్‌మైర్ (సి) కుల్దీప్ (బి) సైనీ 37, పూరన్ (సి) జడేజా (బి) శార్దూల్ 89, పొలార్డ్ (నాటౌట్) 74, హోల్డర్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు:** 7, **మొత్తం:** 50 ఓవర్లలో 315/5. **వికెట్ల పతనం:** 1-57, 2-70, 3-132, 4-144, 5-279, **బౌలింగ్:** శార్దూల్ 10-0-66-1, షమీ 10-2-66-1, సైనీ 10-0-58-2, కుల్దీప్ 10-0-67-0, జడేజా 10-0-54-1.

**భారత్:** రోహిత్ (సి) హోప్ (బి) హోల్డర్ 63, రాహుల్ (సి) హోప్ (బి) అల్జారి 77, కోహ్లీ (బి) పాల్ 85, అయ్యర్ (సి) అల్జారీ (బి) పాల్ 7, పంత్ (బి) పాల్ 7, జాదవ్ (బి) కాట్రెల్ 9, జడేజా (నాటౌట్) 37, శార్దూల్ (నాటౌట్) 17, **ఎక్స్‌ట్రాలు:** 11, **మొత్తం:** 48.4 ఓవర్లలో 316/6. **వికెట్ల పతనం:** 1-122, 2-167, 3-188, 4-201, 5-228, 6-286, **బౌలింగ్:** కాట్రెల్ 10-1-74-1, హోల్డర్ 10-0-63-1, పాల్ 9.4-0-59-3, చేజ్ 4-0-19-0, పియర్ 7-0-46-0, అల్జారి 8-0-53-1.

**3** **వన్డేల్లో వేగంగా (67 ఇన్నింగ్స్‌ల్లో) 3 వేల పరుగుల మైలురాయి దాటిన రెండో బ్యాట్స్‌మన్‌గా షై హోప్ నిలిచాడు. ఆమ్లా (57) టాప్‌లో ఉన్నాడు.**



## 35 బంతుల్లో 94

బీబీఎల్‌లో క్రిస్ లిన్ మెరుపులు

**సిడ్నీ:** బిగ్‌బాష్ లీగ్ (బీబీఎల్)లో ఆస్ట్రేలియా హార్డ్ హిట్టర్ క్రిస్ లిన్ మెరుపులు మెరిపించాడు. ఇటీవల ఐపీఎల్ వేలంలో ముంబై ఇండియన్స్ గూటికి చేరిన లిన్ ఆదివారం సిక్సర్ల వర్షం కురిపించాడు. లీగ్‌లో భాగంగా బ్రిస్బేన్ హీట్ తరఫున బరిలో దిగిన లిన్ (35 బంతుల్లో 94; 4 ఫోర్లు, 11 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో.. ఆ జట్టు 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సిడ్నీ సిక్సర్స్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 161 పరుగులకే పరిమితమైంది.

## గ్రీన్ చాలెంజ్ అద్భుతం: మిథాలీ



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం అద్భుతమని.. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రశంసించింది. ఈస్ట్ జోన్ డీసీపీ రమేశ్ విసిరిన గ్రీన్ చాలెంజ్‌ను స్వీకరించిన ఆమె ఆదివారం తన నివాసంలో మొక్కలు నాటింది. ఈ సందర్భంగా మిథాలీ రాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని చెప్పింది. బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, ప్రముఖ క్రీడాపాత్రికేయుడు బోరియా మజుందార్, పారిశ్రామిక వేత్త వాణి కోలా, హీరోయిన్ కాజల్ అగర్వాల్‌కు మిథాలీ గ్రీన్ చాలెంజ్ విసిరింది. కాజల్ స్పందిస్తూ.. త్వరలోనే మొక్కలు నాటుతానని ట్వీట్ చేసింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ కో-ఫౌండర్ రాఘవ, కిశోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## షమీ చిరుతలా..

**కటక్:** టీమ్ఇండియా స్పీడ్‌స్టర్ మహమ్మద్ షమీపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. అతడిని చూస్తుంటే తనకు విండీస్ ఆల్‌టైం గ్రేట్ పేసర్ మాల్కమ్ మార్షల్ గుర్తుకొస్తున్నాడని.. షమీ రనప్ మొదలు పెడితే వేటకు వెళ్తున్న చిరుతను తలపిస్తున్నాడని లిటిల్‌మాస్టర్ పేర్కొన్నాడు. 'నన్ను గాఢ నిద్రలో నుంచి ఉలిక్కిపడి లేచేలా చేసే మాల్కమ్ మార్షల్‌ను షమీ గుర్తుకు తెస్తున్నాడు. అతడే నా ఫేవరెట్. బంతి వేసేందుకు షమీ పరిగెడుతుంటే.. ఆకలిగొన్న చిరుత వేటకు బయలుదేరినట్లు ఉంటుంది' అని సన్నీ బదులిచ్చాడు.



గవాస్కర్

## విజయానికి చేరువలో పాక్

**కరాచీ:** సొంతగడ్డపై దశాబ్దం తర్వాత జరుగుతున్న టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు పాకిస్థాన్ మరో మూడు వికెట్ల దూరంలో నిలిచింది. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో టాప్-4 బ్యాట్స్‌మెన్ శతకాలతో మోతెక్కించడం సహ బౌలింగ్‌లో నసీమ్ షా (3/31) రాణించడంతో పాక్ పటిష్ఠ స్థితికి చేరింది. ఆదివారం 476 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక ఆట ముగిసే సమయానికి 212 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయింది. 97కే ఐదు వికెట్లు పడ్డదశలో ఒషాడా ఫెర్నాండో (102 నాటౌట్) అజేయ శతకంతో నిలువడం సహ నిరోషన్ డిక్వెలా (65) చక్కటి సహకారం అందించడంతో లంక కాస్త కుదురుకుంది. ప్రస్తుతం చేతిలో 3 వికెట్లు ఉన్న లంక విజయానికి ఇంకా 264 పరుగులు చేయాల్సి ఉంది. సోమవారం ఆటకు ఆఖరి రోజు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోర్ 395/2తో నాలుగోరోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాక్.. లంక బౌలర్లను ఆటాడుకుంది. కెప్టెన్ అజర్ అలీ (118), బాబర్ ఆజం (100 నాటౌట్) శతకాలతో విరుచుకు పడడంతో మూడు వికెట్లకు 555 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది.



## చాంపియన్ మైరాబా



**ఢాకా:** భారత యువ షట్లర్ మైరాబా లువాంగ్ బీడబ్ల్యూఎఫ్ జూనియర్ విభాగంలో జోరు కొనసాగిస్తున్నాడు. గత నెలలో కొరియా జూనియర్ ఇంటర్నేషనల్ ఓపెన్ చాలెంజ్ నెగ్గిన లువాంగ్.. తాజాగా బంగ్లాదేశ్ జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్ చేజిక్కించుకున్నాడు. ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలో దిగిన మణిపూర్ షట్లర్ తుదిపోరులో 21-14, 21-18తో వరుస గేమ్‌ల్లో కెన్ యాంగ్ ఓంగ్ (మలేషియా)పై నెగ్గి విజేతగా నిలిచాడు.

## జాన్సన్ అండ్ జాన్సన్‌కు ఊరట

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** : క్యాన్సర్ కారకాల కేసులో ప్రముఖ శిశు సంరక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్‌కు ఊరట లభించింది. జాన్సన్ బేబీ పౌడర్‌లో క్యాన్సర్ వ్యాధి కారకాలున్నాయని దాఖలైన లిటిగేషన్ కేసును అమెరికాలోని ఓ జ్యూరి కొట్టివేసింది. మిస్సోరిలోని వికీ ఫారెస్ట్ అనే ఓ మహిళ క్యాన్సర్ బారిన పడటానికి జాన్సన్ బేబీ పౌడర్ కారణం కాదని ప్రకటించింది. కాగా, జాన్సన్‌కు మద్దతుగా ఈ తరహా తీర్పులు రావడం వరుసగా ఇది నాలుగోసారి కావడం గమనార్హం. జాన్సన్ బేబీ పౌడర్ సురక్షితమని, ఇందులో ఆరోగ్యానికి ఏ రకంగానూ హానిచేసే కారకాలు లేవని జ్యూరి స్పష్టం చేసినట్లు ఓ ప్రకటనలో జాన్సన్ సంస్థ తెలియజేసింది.

# గెయిల్‌పై పిడుగు

### రూ.1.72 లక్షల కోట్ల బకాయిలు చెల్లించాలంటున్న టెలికం శాఖ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:**

ప్రభుత్వ రంగ గ్యాస్ యుటిలిటి సంస్థ గెయిల్ ఇండియా లిమిటెడ్‌పై టెలికం పిడుగు పడింది. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తదితర టెలికం సంస్థల తరహాలోనే గెయిల్ కూడా రూ.1.72 లక్షల కోట్ల పాత బకాయిలు చెల్లించాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ (డీవోటీ) కోరుతున్నది. ఈ మేరకు గత నెల గెయిల్‌కు టెలికం శాఖ ఓ లేఖను పంపినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ఐపీ-1, ఐపీ-2 లైసెన్సులతోపాటు ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ (ఐఎస్పీ) లైసెన్స్‌లపై బాకీపడిన రూ.1,72,655 కోట్లను చెల్లించాలని సదరు లేఖలో గెయిల్‌ను డీవోటీ కోరింది. ఈ మొత్తం గెయిల్ నికర విలువ కంటే మూడు రెట్లకుపైగా అధికం కావడం గమనార్హం. ఇక సంస్థ వాస్తవిక ఆదాయం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ.



#### ఖండించిన గెయిల్

మరోవైపు టెలికం శాఖకు మేము చెల్లించేది పెద్ద మొత్తమేమీ కాదని గెయిల్ అంటున్నది. అదికూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి చెల్లించేశామని చెబుతున్నది. 2002లో 15 ఏండ్లకుగాను ఐఎస్పీ లైసెన్సును పొందామని, 2017లో దాని గడువు తీరిపోయిందని స్పష్టం చేసిన గెయిల్.. ఈ లైసెన్సు ద్వారా వ్యాపారమేదీ జరుగలేదని, తమకు పైసా ఆదాయం కూడా రాలేదని వివరించింది. కాబట్టి దీనికి ఎలాంటి చెల్లింపులు జరుపలేమని తేల్చిచెప్పింది. ఇక ఐపీ-1, ఐపీ-2 లైసెన్సులపై 2001-02 నుంచి రూ.35 కోట్ల ఆదాయం వచ్చిందన్నది. అయితే టెలికం శాఖ రూ.2,49,788 కోట్ల ఆదాయం వచ్చిందంటూ భారీ మొత్తంలో బకాయిలను ప్రకటించింది. దీంతో దీన్ని గెయిల్ కొట్టిపారేసింది. భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి టెలికం సంస్థలు.. ప్రభుత్వ లైసెన్సులు, స్పెక్ట్రం వినియోగించుకుని భారీగా ఆదాయాన్ని పొంది ఉండవచ్చేమోగానీ, తమకు ఆ మాదిరి ఆదాయం రాలేదని గెయిల్ తెలిపింది.

#### పవర్‌గ్రిడ్ బాకీ రూ.1.25 లక్షల కోట్లు

మరో ప్రభుత్వ రంగ సంస్థ పవర్‌గ్రిడ్ సైతం రూ.1.25 లక్షల కోట్లు బకాయిపడిందని టెలికం శాఖ చెబుతున్నది. నేషనల్ లాంగ్-డిస్టాన్స్, ఇంటర్నెట్ లైసెన్స్‌లపై ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉందంటున్న డీవోటీ.. ఆ బకాయిల కోసం పవర్‌గ్రిడ్‌నూ సంప్రదించింది. అయితే 2006-07 నుంచి సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్) రూ.3,566 కోట్లు ఉందంటున్న పవర్‌గ్రిడ్.. జరిమానాలతో కలిపి ఇది రూ.22,168 కోట్లేనని స్పష్టం చేస్తున్నది. ఏజీఆర్‌పై సుప్రీం తీర్పుతో టెలికం శాఖకు టెలికం సంస్థలు రూ.1.47 లక్షల కోట్లు బకాయిపడ్డాయి. ఈ ఏడాది అక్టోబర్ ఆఖరు నాటికి లైసెన్స్ ఫీజు బకాయిలు రూ.92,642 కోట్లు రావాలంటున్న డీవోటీ.. స్పెక్ట్రం వినియోగ చార్జీల కింద రూ.55,054.51 కోట్లు ఇవ్వాలంటున్నది. ప్రభుత్వం కేటాయించిన స్పెక్ట్రం లేదా వాయు తరంగాలపై పొందిన టెలికమేతర ఆదాయాన్ని చట్టబద్ధ బకాయిలుగా పరిగణించాలని అక్టోబర్ 24న అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన సంగతి విదితమే. ఈ క్రమంలోనే టెలికం సంస్థలతోపాటు గెయిల్, పవర్‌గ్రిడ్ తదితర సంస్థలకు టెలికం శాఖ నోటీసులను పంపిస్తున్నది. ఇవి టెలికం పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్నది తెలిసిందే.

# ఆందోళనకరం



**నాగ్‌పూర్, డిసెంబర్ 22:**

- దేశ ఆర్థిక పరిస్థితులేం బాగాలేవు
- నగదు కొరత వేధిస్తున్నది
- వేగవంతమైన నిర్ణయాలు కావాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

దేశంలో నెలకొన్న ఆర్థిక మందగమనంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటున్నదని, నగదు కొరతే ఇందుకు కారణమన్న ఆయన వేగవంతమైన నిర్ణయాల అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆదివారం ఇక్కడ పౌరసత్వ సవరణ చట్టం (సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్ లేదా సీఏఏ) అమలుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి గడ్కరీ పాల్గొన్నారు. ఓ స్థానిక సంస్థ చేపట్టిన ఈ ర్యాలీకి బీజేపీతోపాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కూడా మద్దతునిచ్చింది. ఈ సందర్భంగానే గడ్కరీ మాట్లాడుతూ 'నా ఇంట్లో సీనియర్ అధికారులతో మాట్లాడాను. దాదాపు రూ.89 వేల కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పాను. ఏం చేయాలో సూచించలేదుగానీ.. వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రం స్పష్టం చేశాను. దేశ ఆర్థిక వ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటున్నది. నగదు కొరత ఉన్నది. త్వరితగతిన నిర్ణయాలు అవసరం' అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2019-20) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ ఆరేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ 4.5 శాతానికి పరిమితమైన విషయం తెలిసిందే. అంతకుముందు త్రైమాసికం (ఏప్రిల్-జూన్) ఇది 5 శాతంగా ఉన్నది. ద్రవ్యోల్బణం సైతం విజృంభిస్తుండగా, క్షీణించిన వినియోగ సామర్థ్యం ఆధారంగా దేశ వృద్ధిరేటు అంచనాలు అంతకంతకూ తగ్గిపోతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ), ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)సహా మూడీస్, ఫిచ్, బ్యాంక్ ఆఫ్ అమెరికా తదితర రేటింగ్ ఏజెన్సీలు జీడీపీ అంచనాలకు కోత పెడుతున్న సంగతీ విదితమే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా దేశ ఆర్థిక పరిస్థితులపై ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. జీడీపీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్రం చెబుతున్నా.. వాటి ఫలితం మాత్రం కనిపించడం లేదు. దీంతో పరిస్థితులు ఇలాగే దిగజారితే మందగమనం నుంచి మాంద్యంలోకి దేశ ఆర్థిక వ్యవస్థ పడిపోకతప్పదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ వంటి ఆర్థిక మేధావులు హెచ్చరిస్తున్నారు.

### చమురు సంస్థలకు ఆర్ఐఎల్ -బీపీ దెబ్బ!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** దేశంలో అతి పెద్ద సంస్థయైన రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్‌కు చెందిన బీపీలు సంయుక్తంగా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనుండటంతో ప్రభుత్వరంగ చమురు విక్రయ సంస్థలపై ప్రతికూల ప్రభావం పడనున్నదని మోర్గాన్ స్టాన్లీ తన పరిశోధన నివేదికలో వెల్లడించింది. బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ జాయింట్ వెంచర్‌లో బీపీనకు 49 శాతం వాటా ఉండనుండగా, అదే ఆర్ఐఎల్‌కు 51 శాతం ఉండనున్నది. జాయింట్ వెంచర్‌లో 1,400 రిటైల్ పంపులను ఏర్పాటు చేయబోతున్నారు. వచ్చే ఐదేండ్లకాలంలో ఈ సంఖ్యను 5,500కి పెంచుకోబోతున్నట్లు ఇదివరకే ప్రకటించాయి. దేశీయంగా చమురు విక్రయంలో రెండింట మూడోవంతు ప్రభుత్వరంగ సంస్థలే విక్రయిస్తున్నాయి.



హైదరాబాద్‌లోని వాయుపురి కాలనీలో 'వివాహ భోజనంబు' రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ సంతోష్ కుమార్. చిత్రంలో సినీనటుడు సందీప్ కిషన్, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి తదితరులు.

## పర్యాటకానికి ప్రోత్సాహం

### ఆతిథ్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట: ఎంపీ సంతోష్ కుమార్

**వినాయక్‌నగర్ (హైదరాబాద్), డిసెంబర్ 22:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని టీఆర్ఎస్ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. ఆదివారం మల్కాజ్‌గిరి సర్కిల్ వాయుపురికాలనీలో 'వివాహ భోజనంబు' రెస్టారెంట్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆతిథ్య రంగానికి తమ సర్కారు పెద్దపీట వేస్తున్నదని, ముఖ్యంగా సీఎం కేసీఆర్.. గ్రేటర్ హైదరాబాద్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే భాగ్యనగరంలో ఇటీవలికాలంలో హోటళ్ల రంగం వేగంగా విస్తరిస్తున్నదని చెప్పారు. తద్వారా పర్యాటకులు నగరాన్ని సందర్శించడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. హోటళ్ల యాజమాన్యం కూడా కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు సందీప్ కిషన్, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు స్వర్ణరాజ్, పావని, టీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, హోటల్ నిర్వాహకులు అమిత్, యాదగిరి, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిదుడుకులు తప్పవు!

### స్టాక్ మార్కెట్లపై విశ్లేషకుల అంచనా • బుధవారం మార్కెట్లకు సెలవు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:**

వరుసగా రెండువారాలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు ఈ వారంలో తిరోగమన బాటపట్టే అవకాశాలున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. ఆర్థికానికి సంబంధించి పలు అంశాలతోపాటు డెరివేటివ్ కాంట్రాక్టు గడువు కూడా ఈవారంలోనే ముగియనుండటంతో మదుపరులు ముందస్తు జాగ్రత్తతో అమ్మకాలకు మొగ్గుచూపనున్నారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం మార్కెట్లకు సెలవుకావడంతో ఈవారంలో ట్రేడింగ్ నాలుగు రోజులకు పరిమితంకానున్నది. అలాగే సోమవారం నుంచి బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ నుంచి టాటా మోటర్స్, టాటా మోటర్స్ డీవీఆర్, యెస్ బ్యాంక్, వేదాంతాలు వైదొలుగుతున్నాయి. వీటిస్థానంలో అల్ట్రాటెక్ సిమెంట్, టైటన్, నెస్లే ఇండియాలు భర్తీచేయనున్నాయి. ఈ స్థానచలనంతో సూచీలు కరెక్షన్‌కు గురికావచ్చునని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. డిసెంబర్ నెలకుగాను ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్(ఎఫ్అండ్‌వో) కాంట్రాక్ట్ గడువు ఈ గురువారం ముగియనుండటంతో మదుపరులు పెద్దగా కొనుగోళ్లు జరిపే అవకాశాలు లేవని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు ప్రారంభంకావడంతో మదుపరులు హాలీడే మూడ్‌లోకి వెళ్లిపోయారని, దీంతో గడిచిన రెండు వారాలుగా భారీగా నిధులు కుమ్మరించిన విదేశీ పెట్టుబడిదారులు ఈవారంలో పెద్దగా కొనుగోళ్లు జరుపకపోవచ్చన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై ముందస్తు సమావేశాలు కూడా కీలకమని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు ఆశాజనక పనితీరు కనబరిచాయని, కొన్ని రంగాలు మరింత బలోపేతం అయ్యాయని స్యామ్‌కో సెక్యూరిటీస్ అండ్ స్టాక్ నోట్ ఫౌండర్, సీఈవో జిమీత్ మోదీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ కదలికలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిధుల తరలింపు కూడా మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలని ఆయన పేర్కొన్నారు. సోమవారం రిజర్వుబ్యాంక్..రూ.10 వేల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను ఓపెన్ మార్కెట్ ఆపరేషన్(ఓఎంవో) రూట్‌లో విక్రయించే అవకాశాలు కూడా ఉన్నాయి. సెంట్రల్ బ్యాంక్ తీసుకునే నిర్ణయాలు స్వల్పకాలంపాటు మార్కెట్లకు ఉత్తేజాన్ని ఇవ్వనున్నాయని, దీర్ఘకాలిక బాండ్లపై వడ్డీరేట్లు తగ్గుముఖం పడుతుండటం కూడా స్వల్పంగా ప్రభావం చూపనున్నట్లు ఆయన చెప్పారు. గతవారంలో బ్యాంకింగ్, ఆర్థికం, ఐటీ రంగ షేర్లను కొనుగోలు చేయడంతో రోజుకొక రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 41,681.54 పాయింట్లకు, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 12,271.80 వద్ద ముగిసింది. గతవారంలో సెన్సెక్స్ 671.83 పాయింట్లు, నిఫ్టీ 185.10 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.




#### బ్లూచిప్ సంస్థల జోరు

స్టాక్ మార్కెట్ల రికార్డుల హోరులో బ్లూచిప్ సంస్థలు తడిసిముద్దయ్యాయి. టాప్-10 అత్యంత విలువైన సంస్థల్లో ఎనిమిదింటి విలువ లక్ష కోట్లకు పైగా ఎగబాకింది. ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్(టీసీఎస్) భారీగా లాభపడింది. వీటితోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు లాభపడగా, కేవలం హిందుస్థాన్ యునిలీవర్ లిమిటెడ్(హెచ్‌యూఎల్), ఐటీసీ మాత్రం నష్టపోయాయి. టీసీఎస్ రూ.56,604.72 కోట్లు పెరిగి రూ.8,33,986.26 కోట్లకు చేరుకోగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలువ మరో రూ. 18,475.04 కోట్లు అధికమై రూ. 7,09,932.25 కోట్లకు చేరుకోగా, ఆర్ఐఎల్ రూ.10.744.95 కోట్లు పెరిగి రూ. 10,13,892.21 కోట్లకు చేరింది. వీటితోపాటు హెచ్‌డీఎఫ్‌సీ రూ.8,962.42 కోట్లు, ఇన్ఫోసిస్ రూ. 8,836.30 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 5,491.87 కోట్లు, ఎస్బీఐ రూ.4,596.17 కోట్లు, కొటక్ మహీంద్రా బ్యాంక్ రూ. 253.14 కోట్లు చొప్పున లాభపడ్డాయి. కానీ, హెచ్‌యూఎల్ రూ.12,599.2 కోట్లు కోల్పోయి రూ.4,21,510.56 కోట్లకు పడిపోగా, ఐటీసీ రూ.491.58 కోట్లు పతనం చెంది రూ.2,96,479.45 కోట్లకు జారుకున్నది.



## సీఎస్ఎస్‌లో వెయ్యి ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** అమెరికాకు చెందిన టెక్నాలజీ సంస్థ సీఎస్ఎస్ కార్ప్ విస్తరణ బాటపట్టింది. హైదరాబాద్‌తోపాటు నోయిడా, బెంగళూరు, చెన్నైలలో ఏర్పాటు చేసిన కార్యాలయాలను మరింత విస్తరించనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఈ సెంటర్లలో 4,500 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది కాలంలో ఈ సంఖ్యను 5,500కి పెంచుకోనున్నట్లు కంపెనీ సీఈవో మనీష్ టండన్ తెలిపారు. ప్రస్తుతం సంస్థ అనలటిక్స్, ఆటోమేషన్, క్లౌడ్ కన్సల్టింగ్ సర్వీసుల అందిస్తున్న సంస్థ..ప్రతియేటా 25 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, దీంతో వ్యాపారాన్ని ఇతర రంగాలకు విస్తరించాలనే ఉద్దేశంతో మరో వెయ్యి మందిని తీసుకోనున్నట్లు ఆయన పీటీఐకి తెలిపారు. వీరిలో నోయిడా యూనిట్‌లో పనిచేస్తున్న వంద మందిని రెండింతలు పెంచుకోనుండగా, మిగతవారిని హైదరాబాద్, బెంగళూరు యూనిట్‌లో తీసుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయంగా 7 వేల మంది సిబ్బందిని కలిగివున్న సంస్థకు అమెరికాతోపాటు పోలాండ్, మారిషస్, కోస్టా రికా, చైనా,ఫి లిప్పీన్స్‌లో సెంటర్లు ఉన్నాయి.

## ఐడీబీఐకి మంచి రోజులు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** బీమా దిగ్గజం ఎల్ఐసీ ఆధీనంలో నడుస్తున్న ఐడీబీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ప్రాంప్ట్ కరెక్టివ్ యాక్షన్(పీసీఏ) నుంచి బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూలధన నిధులు కేటాయింపులు అధికంగా ఉండటం, దివాలా చట్టం కింద అతిపెద్ద ఖాతాలు తిరిగి వసూలు కావడంతో ఈ పీసీఏ నుంచి బయటపడేందుకు అవకాశం ఉన్నదని బ్యాంక్ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఎస్సార్ స్టీల్, భూషణ్ పవర్ అండ్ స్టీల్, అలోక్ ఇండస్ట్రీస్‌లకు ఇచ్చిన రుణాలు వసూలవనుండటంతో గడిచిన రెండేళ్లుగా మొండి బకాయిల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న బ్యాంక్‌కు భారీ ఊరట లభించినట్లు అవనున్నది. ఇదివరకే బ్యాంక్ మొండి బకాయిలు 6 శాతం దిగువకు పడిపోయాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ నికర ఎన్‌పీఏ 6 శాతం తక్కువగా నమోదయ్యాయి. నిధులు లేక సతమతమవుతున్న ప్రభుత్వరంగ బ్యాంకులను ఆదుకోవడానికి ఇటీవల కేంద్రం ఐడీబీఐ బ్యాంక్‌కు రూ.9,400 కోట్ల నిధులను కేటాయించింది. దీనికి పార్లమెంట్ కూడా ఇటీవల ఆమోదించింది. దీంతో బ్యాంకులో కేంద్రం వాటా 47.11 శాతానికి చేరుకోనున్నది. అలాగే ఎల్ఐసీకి ఉన్న 51 శాతం వాటా కింద మరో రూ.4,743 కోట్ల నిధులను కేటాయించింది. బలహీన బ్యాంకులు, నిరర్థక ఆస్తులు అధికంగా ఉన్న బ్యాంకుల జాబితాను ఇటీవల కేంద్రం రూపొందించింది. గడిచిన ఐదేండ్లకాలంలో ఐడీబీఐ బ్యాంక్‌కు రూ.21,157 కోట్ల నిధులను కేటాయించినట్లు ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వీటితోపాటు ఎల్ఐసీ కూడా రూ.21,624 కోట్లు కేటాయించింది. దీంతో సెప్టెంబర్ 2018లో 17.3 శాతంగా ఉన్న బ్యాంక్ నికర నిరర్థక ఆస్తుల విలువ గత త్రైమాసికం నాటికి 5.97 శాతానికి తగ్గాయి. పీసీఏ జాబితా నుంచి ఇటీవల బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, అలహాబాద్ బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్‌లను తొలగించింది రిజర్వు బ్యాంక్.




# రూ.1.3 లక్షల కోట్లు



### దేశీయ మార్కెట్లో ఎఫ్‌పీఐల పెట్టుబడుల జోరు

### ఈక్విటీల్లోకే రూ.97 వేల కోట్లు.. గత ఆరేండ్లలో ఇదే గరిష్ఠం

**విదేశీ** సంస్థాగత పెట్టుబడుల జోరు కొనసాగుతున్నది. దేశంలో ప్రతికూల పరిస్థితులు, ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన వృద్ధిరేటు, పలు పాలసీలకు మోక్షం లభించకపోయినప్పటికీ దేశీయ క్యాపిటల్ మార్కెట్లోకి లక్ష కోట్లకు పైగా నిధులను కుమ్మరించారు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1.30 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టారు. వీటిలో ఒక ఈక్విటీ మార్కెట్లోనే రూ.97,250 కోట్ల పెట్టుబడులు పెట్టడం విశేషం. గడిచిన ఆరేండ్లలో ఒక ఏడాది ఇంతటి స్థాయిలో ఇన్వెస్ట్ చేయడం ఇదే తొలిసారి. ఇదే సమయంలో డెబిట్ మార్కెట్లోకి రూ.27 వేల కోట్ల నిధులను తరలించిన ఎఫ్‌పీఐలు..రూ.9 వేల కోట్ల నిధులను హైబ్రిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్ రూపంలో చొప్పించారని డిపాజిటరీ వద్ద ఉన్న సమాచారం ద్వారా తెలిసింది. వచ్చే సంవత్సరంలోనూ ఇదే ట్రెండ్ కొనసాగేదానిపై గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేసిన విశ్లేషకులు..అమెరికా-చైనా దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం తగ్గుముఖం పట్టడం, దేశీయ మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉంటే తప్పా ఎఫ్‌పీఐలు వెనకడుగు వేసే అవకాశాలు లేవని స్పష్టంచేశారు. మరోవైపు అంతర్జాతీయంగా వడ్డీరేట్లు తగ్గుముఖం పడుతుండటం, సెంట్రల్ బ్యాంక్ విరివిగా నిధులను చొప్పిస్తుండటం, కార్పొరేట్ల ఆశాజనక ఆర్థిక ఫలితాలు కూడా ఎఫ్‌పీఐలకు జోష్‌నిస్తున్నాయని బజాజ్ క్యాపిటల్ హెడ్ అలోక్ అగర్వాల్ తెలిపారు. అమెరికా-చైనా ట్రేడ్ వార్, క్రూడాయిల్ భగ్గుమంటుండటం, దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల(ఎన్‌బీఎఫ్‌సీ) సంక్షోభం వంటి అంశాలు ప్రతికూల పరిస్థితుల్లోనూ ఎఫ్‌పీఐల పెట్టుబడులు కొనసాగడం విశేషమన్నారు. పలు కీలక అంశాలు..

- మరికొన్ని రోజుల్లో ముగియనున్న 2019లో ఇప్పటి వరకు ఎఫ్‌పీఐలు 19 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టారు.
- ఇప్పటి వరకు ఎఫ్‌పీఐలు నికరంగా కొనుగోలు చేసిన విలువ అక్షరాల రూ.18 లక్షల కోట్లు, వీటిలో రూ.16.7 లక్షల కోట్లు ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడం విశేషం.
- గడిచిన ఐదేండ్లలో రెండో అతిపెద్ద పెట్టుబడి ఇది. 2018లో రూ.81 వేల కోట్లను తరలించుకుపోయిన ఎఫ్‌పీఐలు ఆ మరుసటి ఏడాది భారీగా చొప్పించారు. 2017లో రూ.2 లక్షల కోట్లు, రూ.2006లో రూ.23 వేల కోట్లను ఉపసంహరించుకున్నారు.
- వీటిలో ఈక్విటీల్లోకి రూ.97,250 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పీఐలు, గడిచిన ఆరేండ్లలో ఇదే గరిష్ఠం. 2018లో రూ.33 వేల కోట్లు చొప్పించారు.




అలాగే 2017లో రూ.51 వేల కోట్లు, 2016లో రూ.20,500 కోట్లు, 2015లో రూ.17,800 కోట్లు, 2014లో రూ.97,054 కోట్ల మేర పెట్టుబడులు పెట్టారు. అంతకుముందు 2013లో రూ.1.13 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పీఐలు..2012లో రూ.1.28 లక్షల కోట్లు పెట్టారు.

- అమెరికా వడ్డీరేట్లను తగ్గించడం, అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్యంపై సానుకూల వార్తలు, కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎఫ్‌పీఐల్లో పెట్టుబడుల జోష్‌పెంచింది.

# కన్స్యూమర్ డ్యూరబుల్స్ అదుర్స్

### ఈ ఏడాది పుంజుకున్న పరిశ్రమ • పెద్ద ఎత్తున ఏసీలు, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు

### టెలివిజన్లు, మైక్రోవేవ్ అవెన్లకు ఆదరణ కరువు

**కన్స్యూమర్** డ్యూరబుల్స్ ఇండస్ట్రీ.. ఈ ఏడాది స్థిరమైన వృద్ధిని సంతరించుకున్నది. దాదాపు రెండేండ్లుగా నిశ్చలంగా ఉన్న ఈ రంగం.. 2019లో తిరిగి పుంజుకున్నది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో కన్స్యూమర్ డ్యూరబుల్స్ పరిశ్రమ విలువను దాదాపు రూ.76,400 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈసారి వేసవికాలం ఎక్కువ రోజులుండటం, ఎండలు దంచి కొట్టడంతో ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్ల వంటి కంప్రెషర్ ఆధారిత కూలింగ్ ఉత్పత్తుల అమ్మకాలు పెద్ద ఎత్తున జరిగాయి. దీంతో సుమారు 10 శాతం వృద్ధిరేటు సాధ్యమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒక్క ప్రథమార్ధం లోనే ఏసీల విక్రయాలు 30 శాతానికిపైగా, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు 15 శాతానికిపైగా పెరిగాయని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లియెన్సెస్ తయారీదారుల సంఘం (సీఈఏఎంఏ) తెలిపింది. తాము 42 శాతం వృద్ధిని చూశామని వోల్టాస్ ఎండీ, సీఈవో ప్రదీప్ బక్షీ చెప్పారు. అయితే టెలివిజన్లు, మైక్రోవేవ్ ఉత్పత్తులకు ఆదరణ అంతంతమాత్రంగానే కనిపించింది. ఈ ఏడాది టీవీ ప్యానెళ్లకు డిమాండ్ లేదని పరిశ్రమ పేర్కొన్నది. కాగా, 2024-25 నాటికి అప్లియెన్సెస్ అండ్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ (ఏసీఈ) పరిశ్రమ పరిమాణం రూ.1.48 లక్షల కోట్లను తాకగలదన్న అంచనాలు కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతున్నాయి.



#### ప్రోత్సాహకాలు

ఈ ఏడాది కన్స్యూమర్ డ్యూరబుల్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నుంచి పలు ప్రోత్సాహకాలు లభించాయి. టీవీ ప్యానెళ్ల (ఓపెన్ సెల్స్) దిగుమతిపై కస్టమ్స్ సుంకం తగ్గింపు తదితర నిర్ణయాలు కలిసొచ్చాయి. దేశీయంగా టీవీల తయారీకి ఊతమిచ్చే సంస్కరణలనూ మోదీ సర్కారు ఈ ఏడాది ప్రవేశపెట్టింది. 'గత ఐదేండ్లలో తయారీదారులు దాదాపు రూ.7,500 కోట్ల పెట్టుబడులు పెట్టారు. ముఖ్యంగా సామర్థ్య విస్తరణ, కొత్త సాంకేతికత అభివృద్ధిపై దృష్టి సారించారు' అని గోద్రేజ్ అప్లియెన్సెస్ బిజినెస్ అధిపతి, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు కమల్ నంది తెలిపారు. పానసోనిక్ ఇండియా-దక్షిణాసియా అధ్యక్షుడు, సీఈవో మనీశ్ శర్మ సైతం ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

#### నగదు కొరత దెబ్బ

నగదు కొరత సమస్యలూ కన్స్యూమర్ డ్యూరబుల్స్ అమ్మకాలను దెబ్బతీశాయి. ముఖ్యంగా ద్వితీయార్ధం (జూలై నుంచి)లో విక్రయాలు ప్రభావితమైయ్యాయని హైయర్ ఇండియా అధ్యక్షుడు ఎరిక్ బ్రగంజా తెలిపారు. ప్రథమార్ధం (జనవరి-జూన్) బాగుందని, మొత్తంగా ఈ ఏడాది ఆశాజనకంగానే కొనసాగిందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ద్రవ్య వ్యవస్థలో తగ్గిన కరెన్సీ చలామణి అలాగే ఉంటే పరిశ్రమకు ఇబ్బందేనన్న ఆందోళనలు మెజారిటీ సంస్థల నుంచి వ్యక్తమవుతున్నాయి.

#### ఆర్థిక మందగమనం ఛాయలు

ప్రథమార్ధంలో ఎండల కారణంగా ఏసీలు, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలతో లాభించిన పరిశ్రమకు.. ద్వితీయార్ధంలో ఆర్థిక మందగమనం సెగ తాకింది. స్థూలంగా ఈ ఏడాది మొత్తం గత రెండేండ్లతో పోల్చితే మెరుగ్గానే ఉందన్న అభిప్రాయాలు ఆయా సంస్థల నుంచి వస్తున్నా.. మార్కెట్‌లో చోటుచేసుకున్న స్తబ్ధత భయపెడుతూనే ఉన్నది.

#### 2020 ఇబ్బందులే

మార్కెట్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను బట్టి వచ్చే ఏడాది కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగానికి ఇబ్బందులు తప్పవన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే 2020లోనూ ఎండలు మండిపోతే ఏసీలు, రిఫ్రిజిరేటర్లకు డిమాండ్ పెరుగవచ్చని, దీని వల్ల ఇండస్ట్రీ గట్టెక్కగలదన్న విశ్వాసమూ కనిపిస్తున్నది. 'వచ్చే ఏడాది ప్రథమార్ధం కూలింగ్ ఉత్పత్తులకు డిమాండ్ ఉండొచ్చు' అని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లియెన్సెస్ తయారీదారుల సంఘం (సీఈఏఎంఏ) అధ్యక్షుడు కమల్ నంది పీటీఐకి తెలిపారు. మందగమనం ఇలాగే కొనసాగితే విక్రయాలు క్షీణించడం ఖాయమని, ఇదే జరిగితే పెట్టుబడులు తగ్గిపోతాయని అంటున్నారు. వినియోగ సామర్థ్యం పెరిగితేనే పరిశ్రమ మనుగడ సాగిస్తుందని వ్యాఖ్యానించారు. గ్రామీణ భారతంలో ఆర్థిక పరిస్థితులు బలపడితే నిలకడైన వృద్ధి ఉంటుందని అభిప్రాయపడ్డారు.



నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి 1 నుంచి నుమాయిష్ ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ ఆదివారం అధికారులతోకలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది చోటుచేసుకున్న అగ్నిప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి 30 మీటర్లకు ఒక ఫైర్‌సేఫ్టీ, తొమ్మిది అత్యవసర ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలిరావాలని కమిషనర్ కోరారు. ఆయన వెంట సెంట్రల్ జోన్ డీసీపీ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ బాబు రావు, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు సురేందర్ తదితరులు ఉన్నారు.

- అబిడ్స్, నమస్తే తెలంగాణ



ఆదివారం రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహిస్తున్న కర్రసాము శిక్షణా శిబిరాన్ని సందర్శించిన అనంతరం కర్రసాము చేస్తున్న క్రీడలు, పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# మహిళలకు ఆత్మరక్షణ విద్యలు

### కర్రసాము శిక్షణా శిబిరాన్ని సందర్శించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**రవీంద్రభారతి:** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహిస్తున్న కర్రసాము శిక్షణా శిబిరాన్ని ఆబ్కారీ, క్రీడా, పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీ ఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పూర్తి భద్రత, స్వేచ్ఛ ఉన్నాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం కర్రసామును నేర్చుకోవాలన్నారు. మహిళలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని, ఏం చేయలేకపోతున్నామని బాధపడకుండా ధైర్యంగా అడుగు ముందుకు వేసేందుకే తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటుచేసినట్టు తెలిపారు. మహిళలు ధైర్యం, విశ్వాసం కలిగి ఉండాలన్నారు. బలవంతులను ఎదుర్కొన్నప్పుడే మహిళల్లోని శక్తి బయటపడుతుందని చెప్పారు. మహిళల్లో అద్భుతశక్తిని, ధైర్యాన్ని పెంచేందుకే ఇలాంటి శిక్షణ చేపట్టినట్టు తెలిపారు. కర్రసాము, కత్తిసాముతోపాటు రకరకాల ఆత్మరక్షణ పద్ధతులను నేర్పించేందుకు నిపుణుడు ఆకుల శ్రీధర్ ముందుకు రావటం అభినందనీయమన్నారు. మంత్రి వెంట సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా కర్రసాము చేసి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.



# ఇక 'స్లాట్' బుకింగ్‌లో సదరం

- దివ్యాంగుల ప్రదక్షిణలకు చెల్లు చీటీ
- నేటినుంచి అమలులోకి కొత్త విధానం
- ఆన్‌లైన్‌లోనే సమయం, వైద్యుల వివరాలు, సర్టిఫికెట్
- ఏడు నుంచి 21కి పెరిగిన వైకల్యాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దివ్యాంగులకు సదరం తిప్పలు తప్పనున్నాయి. సదరం క్యాంపుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులకు ప్రభుత్వం బ్రేక్ వేసింది. దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం.. సదరం క్యాంపుల్లో దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తున్నది. దీనిలో భాగంగా వైకల్య నిర్ధారణ కోసం 'స్లాట్ బుకింగ్' విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. రవాణాశాఖలో ప్రస్తుతం అమలులో ఉన్న స్లాట్ పద్ధతిని దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు సోమవారం నుంచి అమలులోకి రానున్నది. ఆయా రాష్ర్టాల్లో దీనిపై సమగ్రంగా పరిశీలన చేసిన అనంతరం స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తెస్తున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ విధానాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సదరం క్యాంపులు ఇక నుంచి ఉండవు. వీటి స్థానంలో జిల్లా సదరం కమిటీ ఆధ్వర్యంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్నారు. కలెక్టర్ నేతృత్వం వహించే ఈ కమిటీలో జిల్లా మెడికల్ బోర్డు, వికలాంగుల సంక్షేమశాఖతో పాటు పలువురు ఉన్నతాధికారులు జిల్లాస్థాయి కమిటీలో ఉంటారు. ముగ్గురు వైద్యుల బృందం వైకల్యాన్ని ధ్రువీకరించిన అనంతరం ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ జారీ చేయనున్నారు.

### స్లాట్ బుకింగ్ విధానం ఇదీ

మొదటిసారి దివ్యాంగ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకునేవారు మీసేవా కేంద్రాల్లో ఆధార్ నంబర్‌తోపాటు సంబంధిత వివరాలతో ఈకేవైసీ దరఖాస్తును నింపాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తును మీసేవా కేంద్రాల ద్వారా అప్‌లోడ్ చేయగానే స్లాట్‌లో తేదీలు



వస్తాయి. ఈ తేదీలను ఖరారు చేసుకొని సదరు దరఖాస్తుదారుడు రశీదుతో మెడికల్ బోర్డుకు హాజరుకావాల్సి ఉంటుంది. అక్కడ వారికి సదరం గుర్తింపు సంఖ్యను ఇచ్చి, వారి వైకల్యం శాతాన్ని అంచనా వేస్తారు. వైకల్యం శాతాన్ని గుర్తించిన వెంటనే ధ్రువీకరణ పత్రాన్ని జారీచేస్తారు. గతంలో సదరం క్యాంపునకు వచ్చిన వైకల్యం శాతం తక్కువగా ఉన్నవారి దరఖాస్తులు స్లాట్ బుకింగ్ దశలోనే తిరస్కరణకు గురికానున్నాయి. స్లాట్ బుకింగ్ కోసం రూ.35 చెల్లించాల్సి ఉంటుంది. కలెక్టర్ నేతృత్వంలోని జిల్లాస్థాయి సదరం కమిటీ ప్రతి మూడునెలలకోసారి సమావేశమై వీటిని పరిశీలించి, షెడ్యూల్‌ను విడుదల చేస్తుంది. స్లాట్ బుకింగ్ చేసుకొనే సమయంలోనే వైద్యుల వివరాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఏ రోజున, ఏ సమయంలో వైద్యులు ధ్రువీకరించాలి, ఎంత సమయంలో సర్టిఫికెట్ జారీచేస్తారనే విషయాలన్నీ స్లాట్ బుకింగ్ సమయంలోనే వెల్లడిస్తారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం 57 ఏండ్లకు పైబడినవారికి పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో దివ్యాంగుల వయస్సు 57 ఏండ్లకు పైబడి ఉంటే స్లాట్ అనుమతించదు.

### పెరిగిన వైకల్యాల సంఖ్య

సదరం వైకల్యాలను 21కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటివరకు కేవలం ఏడు వ్యాధులకే ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారు. ఇక నుంచి 21 వ్యాధులకు సంబంధించిన పత్రాలు జారీ చేయనున్నారు. అంధత్వం, తక్కువ దృష్టి, కుష్ఠువ్యాధి నయమైన వ్యక్తులు, వినికిడి లోపం, నరాల బలహీనత, పొట్టిగా ఉండటం, మానసిక వైకల్యం, మానసిక రుగ్మత, వినికిడి లోపంతో పాటు మాటలు సరిగా రాకపోవడం, మెదడు పక్షవాతం, ఎముకలు వాడిపోవడం, చాలాకాలంగా నరాలు పని చేయకపోవడం, నరాల బలహీనత, మల్టిపుల్ సిర్రోసిస్, నత్తి, తలసీమియా, హిమోఫీలియా, రక్తకణాల్లో లోపంతో వచ్చే వ్యాధులు (ఎనీమియా వంటివి), మల్టీపుల్ డెఫ్ బ్లైండ్‌నెస్, యాసిడ్ దాడిలో గాయపడిన వారు, మెదడులో నరాల బలహీనత (శరీరం ఊగడం) వంటి వ్యాధులకు సదరం ధ్రువీకరణపత్రాలను జారీచేయనున్నారు. 21 వ్యాధులకు సంబంధించి సదరం స్లాట్ ద్వారా ధ్రువీకరణపత్రాలు ఇవ్వాల్సి రావటంతో సాఫ్ట్‌వేర్ నవీకరణకు దివ్యాంగుల సంక్షేమశాఖ నుంచి నిధులు విడుదల చేశారు. సోమవారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లన్నీ పూర్తిచేశారు. సదరంలో స్లాట్ బుకింగ్ విధానంతో దివ్యాంగులకు ఇబ్బందులు తప్పనున్నాయని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బీ శైలజ తెలిపారు. సోమవారం నుంచి స్లాట్ బుకింగ్ అమలు చేస్తున్నామని, దీనికి సంబంధించిన నిధులు కూడా విడుదల చేశామన్నారు. మీసేవా కేంద్రాల్లో దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకోవాలని, ప్రభుత్వం నిర్ధారించిన రుసుం మాత్రమే చెల్లించాలని ఆమె సూచించారు.



గ్రీన్‌ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని బర్కత్‌పుర జీహెచ్‌ఎంసీ పార్కులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## మొక్కలునాటిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎంపీ సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్‌ఇండియా చాలెంజ్‌లో భాగంగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బర్కత్‌పురలోని జీహెచ్ ఎంసీపార్కులో ఆదివారం మొక్కలు నాటారు. రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. స్థానిక అరుణ ఫొటో స్టూడియోకు వచ్చే కస్టమర్లకు ఉచితంగా పారిజాతం మొక్కలు పంపిణీచేయడంపై స్టూడియో ఎండీ నిమ్మల సతీశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారి కృష్ణ, పార్కు అసోసియేషన్ అధ్యక్షుడు శేషనారాయణ, శ్యాం, వివేక్, లక్ష్మణరావు, రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ ధనుంజయరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆదివారం టీయూటీఎఫ్) రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి. చిత్రంలో బేవరేజెస్ కార్పొరేషన్ మాజీచైర్మన్ దేవీప్రసాద్ ఉన్నారు.

## స్వరాష్ట్రంలో ఉపాధ్యాయులకు గౌరవం

### ఇంగ్లిష్ మీడియంతో పాఠశాల విద్యలో సంస్కరణలు

### టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభలో టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్య ప్రవేశపెట్టడంతో సంస్కరణలు వస్తున్నాయని టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రాథమిక పాఠశాలస్థాయి నుంచే ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టాలని.. దీంతో హాజరుశాతం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం రామచంద్రాపురంలో నిర్వహించిన తెలంగాణ ఉపాధ్యాయ ఐక్యవేదిక ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం పెరిగిందన్నారు. సర్కారుబడుల్లో హాజరుశాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. సీఎం కేసీఆర్ త్వరలోనే పీఆర్సీని తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తారని కారం రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బేవరేజెస్ కార్పొరేషన్ మాజీచైర్మన్ దేవీప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో టీయూటీఎఫ్ మద్దతు ప్రశంసనీయమన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి టీయూటీఎఫ్ అధ్యక్షుడు డీ మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి తుమ్మ లచ్చిరాం, టీఎన్జీవో ప్రధానకార్యదర్శి మామిళ్ల రాజేందర్, టీయూటీఎఫ్ నేతలు శేషాద్రికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో 'కోడింగ్ స్కిల్స్'

### వనపర్తి జిల్లాలో టీటా కార్యాచరణ

### ముగ్గురుసభ్యుల బృందం అధ్యయనం

### జనవరి చివరినాటికి ప్రభుత్వానికి నివేదిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సర్కార్ పాఠశాలల విద్యార్థుల కోసం మరో నూతన కార్యాచరణను ప్రభుత్వం చేపట్టనున్నది. తెలంగాణ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా)తో కలిసి 'కోడింగ్ స్కిల్స్'పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖలు సంయుక్తంగా తీసుకున్న ఈ నిర్ణయంలో టీటాను భాగస్వామ్యంచేయడంతో ఆదివారం వనపర్తి జిల్లాలోని పలు పాఠశాలల్లో ముగ్గురు సభ్యుల బృందం పర్యటించి పైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు చర్యలుచేపట్టింది. జనవరి నెలాఖరుకు ప్రభుత్వానికి రిపోర్ట్ అందించేందుకు కమిటీ కసరత్తు చేస్తున్నది. ఇటీవల మంత్రి కేటీఆర్ పాఠశాల విద్యార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషిచేయాలని ఐటీ, విద్యాశాఖ అధికారులకు సూచించారు. దీంతో ఆ రెండుశాఖలు రౌండ్ టేబుల్‌సమావేశం నిర్వహించి 'కోడింగ్ ఇన్ స్కూల్స్' అంశాన్ని చేపట్టాలని నిర్ణయించాయి.

### ఆసక్తిసహా అన్నిఅంశాల అధ్యయనం

ఇప్పటికే డీజీథాన్ యాత్రను నిర్వహించిన వనపర్తి జిల్లాలో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టేందుకు టీటా సిద్ధమైంది. జిల్లాలోని ఆత్మకూరు, అమరచింత, మదనాపూర్, కొత్తకోట మండలాల్లో డీజీథాన్ యాత్ర నిర్వహించిన అనుభవంతో ఈ మండలాలనే 'కోడింగ్ ఇన్ స్కూల్స్' పైలట్ ప్రాజెక్ట్ కోసం ఎంపికచేసుకుని టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్‌కుమార్ మక్తాల నాయకత్వంలో భరత్ పట్టినేని, మునిపల్లి నరేశ్.. ఆయా పాఠశాలల్లో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇన్నోవేషన్ క్లబ్‌సభ్యులు, అధికారులకు పలు సూచనలుచేశారు. వీటిని పరిగణనలోకి తీసుకుని త్వరలో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించేందుకు టీటా ప్రణాళికలు సిద్ధచేస్తున్నది. ఆయాపాఠశాలల్లో 8, 9 తరగతులకు చెందిన ఒక్కో విద్యార్థిని పాఠశాల నుంచి ఒక టీచర్‌తో ఇన్నోవేషన్ క్లబ్ ఏర్పాటైంది. వారిని ఇండస్ట్రీ టూర్‌లో భాగంగా హైదరాబాద్‌కు తీసుకొచ్చి పరిశ్రమ పనితీరు గురించి వివరించింది. నాలుగు మండలాల్లోని 33 స్కూళ్లకు చెందిన ముగ్గురు చొప్పున ఇన్నోవేషన్ క్లబ్ సభ్యులకు కోడింగ్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటికే మొదటిస్థాయిలో బేసిక్ లెవల్ పూర్తయినందున స్క్రాచ్ ప్రోగ్రామింగ్‌పై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో కోడింగ్ స్కిల్స్‌పై అధ్యయనంచేస్తున్న టీటా బృందం

# నేడు ఎస్సెల్బీసీ సమావేశం

- రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చ
- రైతుల సంఖ్య, మాఫీ సొమ్ము, వడ్డీ తేల్చడమే ఉద్దేశం
- కటాఫ్ తేదీ నాటికి రూ.30 వేల కోట్లుగా అంచనా
- హాజరుకానున్న మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి?

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రుణమాఫీని అమలుచేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రుణమాఫీకి అర్హులైన రైతులు ఎంతమంది ఉన్నారు? వారు ఎంతరుణం తీసుకున్నారు? రుణమాఫీని అమలుచేస్తే ఎంత చెల్లించాలి? తదితర అంశాలపై సోమవారం ప్రభుత్వం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్సెల్బీసీ) సమావేశం ఏర్పాటుచేసింది. ఆర్థికమంత్రి టీ హరీశ్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు ఆయాశాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నట్టు తెలిసింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక మరోసారి రుణమాఫీ చేస్తామని టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు హామీఇచ్చింది. లక్ష రూపాయలలోపు వరకు మాఫీచేస్తానని ప్రకటించింది. గత రుణమాఫీకి ఇప్పటికీ రైతుల సంఖ్య పెద్దగాపెరిగే అవకాశం లేదని వ్యవసాయశాఖవర్గాలు తెలిపాయి. అయితే రుణమాఫీ సొమ్ముమాత్రం పెరిగే అవకాశముందని సమాచారం. ఎంత మొత్తంలో చెల్లించాల్సి ఉంటుందనేది ఈ సమావేశంలో బ్యాంకర్లు తెలిపే అవకాశమున్నదని వ్యవసాయశాఖవర్గాలు భావిస్తున్నాయి. కటాఫ్ తేదీ నాటికి తెలంగాణలో రైతులు రూ.30 వేల కోట్ల పంటరుణాలు తీసుకొని ఉంటారని అంచనావేస్తున్నారు. రైతుల సంఖ్య, గతంలో ఉన్నట్టుగానే దాదాపు అదేస్థాయిలో ఉండొచ్చని పేర్కొంటున్నారు.

### గత రుణమాఫీ లబ్ధిదారులు 35.29 లక్షల మంది

2014 ఎన్నికల్లోనూ లక్ష రూపాయలవరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక అమలుచేసింది. మొత్తం 35.29 లక్షల మంది రైతులకు రూ.16,138 కోట్ల రుణాలను మాఫీ చేసింది. మొత్తం నాలుగువిడుతలుగా నాలుగు బడ్జెట్లలో నిధులు కేటాయించి మాఫీచేసింది. 2014-15లో మొదటి విడుతగా రూ.4,040 కోట్లు, 2015-16లో రెండో విడుతగా రూ.4,040 కోట్లు, 2016-17లో మూడో విడుత రూ.4,025 కోట్లు, 2017-18లో నాలుగో విడుతగా రూ.4,033 కోట్లు మాఫీ చేసింది. ఈసారి కూడా నాలుగు విడుతలు మాఫీచేస్తామని ప్రకటించినప్పటికీ.. దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. వాస్తవంగా రుణమాఫీ ఎలా అమలుచేయాలన్న దానిపై విధివిధానాల ముసాయిదాను వ్యవసాయశాఖ ఇప్పటికే ఖరారుచేసినట్టు సమాచారం. ఆ ముసాయిదా నివేదికను సర్కారుకు కూడా అందజేసింది. కేంద్రం ప్రకటించినట్టుగానే బంగారంపై తీసుకున్న రుణాలను పంటరుణాలుగా గుర్తించడం లేదు. అయితే కటాఫ్ తేదీ గడిచి ఏడాదిఅవుతుంది. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 11 ముందున్న బకాయిలు తీర్చి తిరిగి బ్యాంకుల్లో కొత్త రుణాలు తీసుకోవాలని, రుణమాఫీ అమలు చేసినప్పుడు చెల్లించిన పాత బకాయిల సొమ్ము రైతులకు నేరుగా ఇస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇప్పటికే ప్రకటించారు.



వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట ఫాతిమానగర్ బిషప్‌బెరెట్టా పాఠశాలలో నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

## గిన్నిస్ రికార్డ్ కోసం చిన్నారుల నృత్యప్రదర్శన



నృత్య ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు

**సిద్ధార్థనగర్ (వరంగల్):** గిన్నిస్ వరల్డ్‌రికార్డ్ కోసం చిన్నారులు ప్రదర్శించిన లంబాడీ నృత్యప్రదర్శన ఆకట్టుకున్నది. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట ఫాతిమానగర్ బిషప్ బెరెట్టా పాఠశాల మైదానంలో శ్రీకృష్ణ మ్యూజిక్, డాన్స్‌స్కూల్ ఆధ్వర్యంలో వెయ్యిమంది చిన్నారులు ఆదివారం రాత్రి ఓరుగల్లు నృత్యోత్సవం- 2019 పేరుతో నృత్యప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. లంబాడీ సంస్కృతిని ప్రతిఒక్కరూ గౌరవించాలని సూచించారు. గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, కుడా చైర్మన్ మర్రియాదవరెడ్డి, నగర మేయర్ గుండా ప్రకాశ్‌రావు, మాజీ ఎంపీ సీతారాంనాయక్, గిన్నిస్ బుక్‌ఆఫ్‌రికార్డ్స్ పరిశీలకులు సత్యనారాయణ, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనలు.. ఆస్తుల దహనంతో సీఏఏ ఆగదు

### వీహెచ్‌పీ అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి సురేందర్‌జైన్‌జీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పౌరసత్వ సవరణ చట్టం.. ఆందోళనలు నిర్వహిస్తేనో, ఆస్తులు దహనం చేస్తేనో ఆగేదికాదని, పార్లమెంటులో తయారైన చట్టమని విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి సురేందర్‌జైన్‌జీ పేర్కొన్నారు. అనవసరంగా హింసకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, నేరస్థులను ఉపేక్షించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలిపారు. ఆదివారం రాత్రి కాచిగూడలోని జాగృతిభవన్‌లో పౌరసత్వ సవరణ చట్టంపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని తాము అమలు చేయబోమని కొన్ని రాష్ర్టాల ముఖ్యమంత్రులు ప్రకటించడం వారి అవివేకానికి నిదర్శనమని చెప్పారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మత దురహంకారానికి ఆస్తులు, ఆత్మీయులను కోల్పోయి ప్రాణాలతో వచ్చిన మైనారిటీలైన సిక్కులు, జైనులు, బౌద్ధులు, హిందువులకు పౌరసత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రధాని మోదీపై ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేశ్, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, కసిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు చెల్లింపుల్లో సంస్కరణలు

### ముందుగా దరఖాస్తు చేసుకొన్నవారికి తొలి ప్రాధాన్యం

### స్కాలర్‌షిప్ విధానంలో మార్పులు తెచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన పేదకుటుంబాల్లో విద్యాప్రగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపింది. చదువుతోనే పేదరికాన్ని తరిమివేయాలన్న ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు విద్యార్థుల ఫీజు చెల్లింపుల్లో నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా సంస్కరణలు తెచ్చి వాటి అమలుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని కళాశాలలన్నింటికీ సమాన ప్రాధాన్యం ఇచ్చేలా నిబంధనల్లో మార్పులు చేశారు. ఈ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపునకు సంబంధించిన ఈ-పాస్ సాఫ్ట్‌వేర్‌లో కొత్త ఆప్షన్లను ప్రవేశపెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ముందుగా అందిన దరఖాస్తులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడమే ఈ కొత్త విధానం ఉద్దేశం. వృత్తివిద్య సహా సాధారణ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజులు చెల్లించేందుకు రెండుపద్దుల విధానం రాష్ట్రంలో అమలుచేస్తున్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్నవారికి ముందుగా చెల్లింపులు జరిపేలా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ద్వారా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు తెచ్చారు. ఈ విద్యాసంవత్సరం నుంచే కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఈ-పాస్ విధానం ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. బీసీ సంక్షేమ వసతిగృహాల్లో ఈ-హాస్టల్ విధానం విజయవంతమైన నేపథ్యంలో ఎస్సీ సంక్షేమశాఖలోనూ అమలు చేయాలని నిర్ణయించారు.

### బడ్జెట్‌లో స్కాలర్‌షిప్‌లకు రూ.3,257 కోట్లు

ఆర్థిక స్థోమతలేక ఎవరూ చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలోని పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది బడ్జెట్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఆరునెలల వ్యవధిలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు రూ.1,46,492.30 కోట్ల బడ్జెట్ ప్రకటించగా.. అందులో స్కాలర్‌షిప్‌లు అందజేసేందుకు రూ.3,257 కోట్లు కేటాయించారు. ప్రతి పేద విద్యార్థికి స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు జరుపుతూ ప్రభుత్వం అండగా నిలుస్తున్నది.



ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్‌లోని సూరారం కాలనీకి చెందిన పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టాడు. మాంసం దుకాణాలకు టిఫిన్‌బాక్స్‌లతో వచ్చే వారికి బహుమతులు అందజేస్తున్నారు. ఆయా దుకాణాల్లో ఏర్పాటు చేసిన డబ్బాల్లో తమ ఫోన్ నంబర్ రాసిన చీటి వేస్తే.. పక్షం రోజులకోసారి డ్రా తీసి ఎంపికైన వారికి మొదటి బహుమతిగా అరకిలో మటన్, రెండో బహుమతి కింద కిలో చికెన్, మూడో బహుమతిగా కిలో బోటి, నాల్గో బహుమతి కింద మేక కాళ్లు అందజేస్తున్నారు. ఆదివారం కూడా పలువురిని సన్మానించి ఆ మేరకు మాంసాన్ని అందజేశారు. రవీందర్ ప్రయత్నాన్ని స్థానికులు స్వాగతిస్తున్నారు. - దుండిగల్, నమస్తేతెలంగాణ



మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు చెందిన చికెన్ వ్యాపారి గౌడికార్ రాజు ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. తన దుకాణానికి టిఫిన్ బాక్స్‌తో వచ్చే వారు కిలో చికెన్‌కు అదనంగా వంద గ్రాములు, అరకిలో తీసుకుంటే 50 గ్రాముల చికెన్ ఉచితంగా ఇస్తూ అందరిని ఆకట్టుకుంటున్నాడు. - చెన్నూర్, నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ
జిందగీ
సోమవారం 23 డిసెంబర్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi




రుచికరమైన ఆహార పదార్థాలను చూస్తే ప్రతి ఒక్కరికి నోరూరుతుంది. అది రోజూ తినే ఆహారం కావచ్చు లేకపోతే అప్పుడప్పుడు టేస్ట్ చేసే స్పెషల్ వంటకాలూ కావచ్చు. రుచికరంగా ఉంటే వాటిని తినకుండా ఉండలేం. తాజాగా, నాణ్యతతో ఉంటే ఏ పదార్థమైనా కస్టమర్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఇది ఫుడ్ఇండస్ట్రీలో చాలా అవసరం. కస్టమర్లు కోరుకునే రుచికరమైన, తాజా ఆహార పదార్థాలను అందిస్తూ బెంగళూరువాసుల మనసు దోచుకుంటున్నది ఫ్రెష్‌మెనూ. బెంగళూరు నగర వీధుల్లో ఫ్రెష్ మెనూతో గల్లీ గల్లీలో కొత్త వంటకాలను అందిస్తూ భోజన ప్రియులకు కొత్త రుచులను పరిచయం చేస్తున్నది ఈ సంస్థ. తక్కువ సమయంలోనే ప్రధాన నగరాలకు విస్తరించి వ్యాపారాన్ని వృద్ధి చేసుకున్నఫ్రెష్‌మెనూ సీఈఓ, ఫౌండర్ రష్మీ దాగా సక్సెస్‌మంత్ర.

## రుచికరమైన ఆహారం అందించడమే వ్యాపారం అంటున్న

# రష్మీ దాగా

రష్మీ దాగా 'ఫ్రెష్‌మెనూ'ను 2014లో ప్రారంభించారు. నిజానికి ఆమె కెరీర్‌లో ఎక్కువగా సేల్స్‌గర్ల్‌గానే పనిచేసింది. ఆ రంగమే తనకు నేర్చుకునే అవకాశాన్నిచ్చిందంటారామె. రష్మీ ఐఐఎం గ్రాడ్యుయేట్. చదువు పూర్తికాగానే సేల్స్ రంగంలోకి అడుగుపెట్టారు. పెద్ద పెద్ద కార్పొరెట్ కంపెనీల్లో పని చేసిన తర్వాత సొంతంగా ఏదైనా సంస్థను స్థాపించాలనుకున్నారు.

### తొలి అపజయం

సొంతంగా ఒక సంస్థను ప్రారంభించాలనుకున్నపుడు రష్మికి కనిపించింది కళారంగం. దీంతో ఆమె తను సంపాదించిన మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టి afday.com ను ప్రారంభించారు. కళలు, కళారంగాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఇదో వేదిక. అయితే ఈ ప్రయోగం ఆమె అనుకున్నంత సక్సెస్ సాధించలేదు. దీంతో ఆ సంస్థను మూసేసి మరోసారి ఓ కంపెనీలో చేరారు. ఏడాదిన్నరపాటు బ్లూస్టోన్, ఓలా క్యాబ్ సంస్థలకు సేల్స్ హెడ్‌గా పనిచేశారు. అక్కడ పని చేస్తున్నప్పుడే అనేక ఆలోచనలు చేశారు. అలా మరో ప్రయత్నంగా ఫుడ్ బిజినెస్‌లోకి ప్రవేశించారు.



### మార్కెట్‌కు షెఫ్‌లు

ఫ్రెష్ మెనూ కోసం మంచి పదార్థాలను అందించే వ్యాపారుల ఎంపిక అంత సులభం కాదు. అందుకోసం ఆమె ఎంతో కష్టపడ్డారు. పదార్థాల ఎంపిక కోసం షెఫ్‌లనే స్వయంగా మార్కెటుకు తీసుకెళ్లారు. మొదట్లో మార్కెటుకు వచ్చేందుకు వారు అంగీకరించలేదు. అయితే ఆ తర్వాత ఆమె పట్టుదలను చూసి వారు అంగీకరించారు. ఫంక్షన్‌లకు కిచెన్‌ను ఏర్పాటు చేయడం, పర్ఫెక్ట్ ప్యాకేజీ డిజైన్, పర్ఫెక్ట్ డెలివరీ చైన్‌ను ఆమె ఏర్పాటు చేసుకున్నారు. 'కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా పూర్తి పనితనం లేకపోతే, మంచి బ్రాండ్‌గా గుర్తింపు పొందడం కష్టం. మార్కెట్లో పట్టు సాధించాలాంటే ఇది చాలా అవసరంకూ డా' అని అంటారు రష్మీ.

### కొత్తరుచుల మెనూ

రుచికరమైన ఆహార పదార్థాలంటే చాలామందికి నోరూరుతుంది. రష్మీ కూడా భోజన ప్రియురాలు. అందుకే ఈ రంగంలోకి ప్రవేశించానంటారామె. రెస్టారెంట్ లాంటి వ్యాపారం అంత ఉపయోగకరం కాదని ఆమె నిర్ణయానికొచ్చేశారు. దీంతో వెస్టన్ మార్కెట్‌ను కొన్నాళ్లపాటు పరిశీలించారు. ఫ్రెష్ పేరుతో తయారు చేసే తాజా, రుచికరమైన భోజనాన్ని అందిస్తే ఎలా ఉంటుంది అనే ఐడియా ఆమె మదిలో మెదిలింది. 'ఓ ఫంక్షన్‌లో కిచెన్‌ను ఏర్పాటు చేసి కొత్త కొత్త రుచులను టేస్ట్ చేయడం ఆరంభించాం. మార్కెట్లో మంచి స్పందన వచ్చింది' అని రష్మీ చెప్పారు. సంస్థను ప్రారంభించినప్పటి నుంచి ఆహార పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకున్నారామె. ఇందుకోసం మొత్తం చెయిన్‌ను సొంతంగా చూసుకున్నారు. మెనూలో ఏం ఉండాలి, దానికి కావాల్సిన పదార్థాలు, ప్యాకింగ్, డెలివరీ, ఇలా ప్రతి అడుగులోనూ సొంతముద్ర కనిపించేలా పనిచేశారు.

### దినదినాభివృద్ధి

నాణ్యమైన పదార్థాలను అందిస్తే ఏ వ్యాపారమైనా దినదినాభివృద్ధి చెందుతుంది. నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రతిరోజూ చర్యలు తీసుకోవడం, అంతర్గత చెకింగ్స్ ఎప్పటికప్పుడు నిర్వహిస్తుంటారు ఫ్రెష్ మెనూలో. ప్రతి ఒక్క కస్టమర్‌ను సంతృప్తి పర్చడం అంత కష్టమైన పనేమీ కాదన్నది రష్మీ భావన. అందులో ఫుడ్ ఇండస్ట్రీలో విభిన్న రుచులు కోరుకునే కస్టమర్లను ఆకట్టుకోవడంలోనే మజా ఉంటుందనేది ఆమె ధీమా. కస్టమర్ల అభిప్రాయాలకే ఫ్రెష్ మెనూ పెద్ద పీట వేస్తున్నది. కస్టమర్ల ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఎప్పటికప్పుడు పనితీరును మార్చుకుంటున్నది. 'ప్రతి రోజూ ఒకే మెనూ కాకుండా ఎప్పటికప్పుడూ మార్చేస్తున్నాం. కస్టమర్ల ఫీడ్ బ్యాక్‌కు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం. వారి అభిప్రాయాల ఆధారంగానే మమ్మల్ని మెరుగుపర్చుకుంటూ అభివృద్ధి చెందుతున్నాం' అని రష్మీ వివరించారు.

### అవసరమైన చోట..

హబ్ అండ్ స్పోక్ మోడల్‌ను ఫ్రెష్‌మెనూ ఫాలో అవుతున్న. అంటే ఏ ప్రాంతం నుంచైతే ఆర్డర్ వస్తుందో, అదే ప్రాంతం నుంచి పదార్థాలను సరఫరా చేస్తారు. ఉదాహరణకు హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ నుంచి ఆర్డర్ వస్తే, అక్కడి కిచెన్‌లో తయారైన ఆహార పదార్థాలనే సప్లయ్ చేస్తారు. అలా చేయడం వల్ల పదార్థాలు తాజాగా ఉండడమే కాకుండా, త్వరగా కూడా కస్టమర్లకు చేరుతాయి. ఫ్రెష్‌మోనూ సిబ్బంది నిర్వహించిన రీసెర్చ్, సర్వేల ఆధారంగా వివిధ ప్రాంతాల్లో కిచెన్ సెటప్‌లను ఏర్పాటు చేశారు. కిచెన్లను ఏర్పాటు చేసిన తర్వాత ఆ ప్రాంతాల్లో మార్కెటింగ్ వ్యవహారాలు నిర్వహించారు. బెంగళూరులో వివిధ ప్రదేశాల్లో పది ఆపరేటింగ్ కిచెన్స్ ఉన్నాయి సంస్థకు. మరికొన్ని రోజుల్లో ఈ కిచెన్ల సంఖ్యను పెంచాలన్న ఆలోచనా ఉంది. ముంబై, ఢిల్లీల్లో కూడా ఇలాంటి నమూనాతో వ్యాపారం మొదలుపెట్టారు.

### ప్యాకేజింగ్ ప్రత్యేకం

కస్టమర్లను ఆకర్షించాలంటే రుచికరమైన భోజనం అందించడం ఒక్కటే సరిపోదని రష్మీ భావన. అలాగే ఇందుకోసం ఎవరితోనైనా ఒప్పందం చేసుకోవడం కూడా అన్ని సందర్భాల్లో వర్కవుట్ కాదని ఆమె అనుకుంటూ ఉంటారు. ఆహార పదార్థాలను బట్టి ప్యాకేజింగ్ కూడా డిఫరెంట్‌గా మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా సిబ్బంది రూపొందిస్తుంటారని రష్మీ చెప్పారు. స్టార్టప్



కంపెనీలో ప్రతిఒక్కరి లక్ష్యం ఒక్కటే.. వేగంగా ఎలా వృద్ధి చెందాలి అని. అందుకు ఆమె కొన్ని సూచనలు కూడా ఇస్తారు. సరైన మార్గంలో పయనిస్తూ, పరిష్కారాలు కనుక్కోవాలంటారామె. సిబ్బంది వ్యవహారాలను సరిగ్గా పర్యవేక్షిస్తే ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కావని, ఒకవేళ సమస్యలు వచ్చినా పరిష్కారమవుతాయని అంటారామె. 'మంచి దూరదృష్టి, పనిచేసే ఆలోచన ఉన్నవారిని ఎంపికచేసుకోవడమే ముఖ్యం' అంటారామె. నిధులకు కూడా కొరత లేకపోవడంతో మరింత పటిష్ఠమైన బృందాన్ని తయారు చేస్తామని రష్మీ ధీమాగా చెప్తున్నారు. ప్రారంభంలో ప్రతి నెలా వ్యాపారంలో 30 నుంచి 40 శాతం వృద్ధి కనిపించింది.

ఫ్రెష్‌మెనూలో పనిచేసే ప్రతీ ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే కాదు.. వాటిని పరిష్కరించేందుకు కూడా ప్రయత్నిస్తారు. ప్రతీ సారీ వేర్వేరు ఉద్యోగులు మార్కెటింగ్ విధులు నిర్వర్తించి సమస్యలు తెలుసుకుంటారు. అంతేకాదు షెఫ్‌లు సైతం ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో కస్టమర్ల అభిప్రాయాలు తెలుసుకుని, వారు ఎక్కువగా కోరుకునే రుచులనే వారికందిస్తారు.

## ఒక్కో వీడియోకు రూ.18 లక్షలు!

**టిక్‌టాక్.. కొందరిని వివాదాల్లోకి నెడితే.. ప్రతిభావంతుల్ని స్టార్‌లుగా మలిచింది. అరచేతిలో టెక్నాలజీ సెల్‌ఫోన్ రూపంలో వచ్చాక తమ ప్రతిభకు పదునుపెడుతున్నారు. కొత్తగా, క్రియేటివ్‌గా చేసేవారు మాత్రమే చాలా పాపులారిటీని సంపాదించుకుంటున్నారు. అంతేకాదు.. తమ ప్రతిభతో బడా కంపెనీలను సైతం తమవైపు తిప్పకుంటున్నారు. వారిలో ఒకరు హోలీ హార్న్.**



హోలీహార్న్.. లండన్ టిక్‌టాక్ స్టార్. ఈ సామాజిక మాధ్యమం ద్వారా ఒక్కో వీడియోకు ఈ యువతి తీసుకునే పారితోషికం రూ.18 లక్షలు. హోలీతో యాడ్స్ చేయించేందుకు అమెరికాలోని పెద్ద పెద్ద కంపెనీలే క్యూ కడుతున్నాయి తెలుసా? హోలీహార్న్ వయసు కేవలం 23 సంవత్సరాలే. కేవలం టిక్‌టాక్ వీడియోల మీద పాపులర్ అయి 1.6 కోట్ల మంది అభిమానులను సంపాదించుకున్నది. ఈమె బయటికి వెళుతుంటే మన బాలీవుడ్ స్టార్‌లకు మాదిరే.. పక్కన భారీసైజు బాడీగార్డులు కూడా ఉంటున్నారు. గత ఏడాది హోలీ టిక్‌టాక్‌లో అప్‌లోడ్ చేసిన ఒక వీడియో ఏకంగా 7.7 కోట్ల వ్యూస్ సంపాదించడంతో రాత్రికి రాత్రే సూపర్ స్టార్ అయిపోయింది. అప్పటి నుంచి ఆమెతో యాడ్స్ చేయించేందుకు పెద్ద కంపెనీల నుంచి ఆఫర్లు వస్తున్నాయి. కంపెనీ యాడ్స్ అయితే ఒక్కో వీడియోకు రూ.18 లక్షలు డిమాండ్ చేస్తున్నదట హోలీ హార్న్. ఇంకేంటి అంతగా డబ్బులు వచ్చి పడుతుండటంతో ఉన్న ఉద్యోగం కూడా మానేసి షూటింగ్ ఉన్నప్పుడు వీడియోలు, చేసుకుంటూ.. ఖాళీగా ఉన్నప్పుడు టిక్‌టాక్ వీడియోలు చేసుకుంటూ బతుకుతున్నది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే హోలీ అభిమానుల్లో 80 శాతం మంది అమ్మాయిలే. మిగతా 20 శాతం మాత్రమే అబ్బాయిలు. డబ్బులు కూడా బాగా వస్తుండడంతో హోలీ తన తల్లితోనూ ఉద్యోగాన్ని మాన్పించేసింది. హోలీ పియానో బాగా వాయిస్తుంది. ఈమె జంతు ప్రేమికురాలు కూడా. ఓ కుక్క, పిల్లిని పెంచుకుంటున్నది. 2003లో 'హైస్కూల్ రీ-యూనియన్' అనే టీవీ సీరియల్‌లో నటించింది. తర్వాత పలు టీవీ షోలలో ప్రదర్శనలు ఇచ్చింది. 2015లో 'వినే' అనే యాప్‌లో అకౌంట్ క్రియేట్ చేసి, కేవలం ఆరు సెకన్ల వీడియోలు అప్‌లోడ్ చేసేది హోలీ. అలా ఆమె కొద్దిరోజుల్లోనే 20 లక్షల మంది అభిమానులను సంపాదించుకున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే హోలీ దెబ్బకు 'వినే' యాప్ హ్యాంగ్ అయింది. దీంతో చేసేది లేక ఆమె అకౌంట్‌ను ఆ యాప్ ప్రతినిధులు తొలగించారు. తనకున్న పాపులారిటీని గుర్తించిన హోలీ.. టిక్‌టాక్‌లో వీడియోలు చేయడం మొదలు పెట్టింది. పాటలు పాడుతూ, డాన్స్ చేస్తూ.. లిప్‌సింక్ వీడియోలు చేస్తూ చాలామంది అభిమానులను సంపాదించింది. స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న తర్వాత బీబీసీ నిర్మించే కొన్ని సినిమాల్లో నటించింది హోలీ. ఈ క్రమంలోనే ఓ యూట్యూబ్ చానెల్‌ను కూడా ప్రారంభించి.. వైవిధ్యమైన వీడియోలు, కొత్త కంటెంట్‌తో అభిమానులను అలరిస్తున్నది. తన యూట్యూబ్ చానెల్‌కు దాదాపు 2,50,000 మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. హోలీ ఫేమస్ టిక్‌టాక్ వీడియో 'సేవ్ డాట్ మనీ'. హోలీ ఓ వీడియోకు వచ్చిన వ్యూస్ 77.8 మిలియన్స్.

### వంటింటి చిట్కాలు

- దోశలు వేసేటప్పుడు పెనంపై ఉల్లిగడ్డతో రుద్దితే దోశలు అంటుకోకుండా వస్తాయి.
- దోశలు నానబెట్టేటప్పుడు పప్పు, బియ్యంతో పాటు 1/2 స్పూన్ మెంతులు వేస్తే, దోశలు రుచిగా ఉంటాయి. ఆరోగ్యానికీ మంచిది.
- దోశపిండి పుల్లగా అయితే అందులో ఓట్స్ పౌడర్ కలిపి వేసుకోవాలి.
- చలికాలంలో పెరుగు తోడుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆ గిన్నెను వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచితే పెరుగు తొందరగా తోడుకుంటుంది.
- పెరుగు గట్టిగా తోడుకోవాలంటే అందులో ఒక పచ్చిమిరపకాయ వేయాలి.
- చపాతీలను రెండువైపులా వేడి చేసిన తర్వాత నూనె వేస్తే మెత్తగా వస్తాయి.
- చికెన్‌లో వేసే ఉల్లిముక్కలను లేత గోధుమరంగులో వేయించిన తర్వాత చికెన్ ముక్కలను ఫ్రై చేస్తే కూర రుచిగా ఉంటుంది.
- ఎగ్ ఉడికించడానికి 5 నిమిషాల ముందు చల్లటి నీటిలోఉంచితే ఉడికిన తర్వాత పెంకు ఒలవడం సులువవుతుంది.

## మూగజీవాలకు అమ్మ



**మనుషుల్లో చెవిటి, మూగ ఉన్నట్లే జంతువుల్లోనూఅం గవైకల్యం కలిగినవిఉ ంటాయి.అటు వంటి వాటితో ఏదైనా ప్రయోజనం ఉంటేనే వాటిని సాదుకుంటూ ఉంటారు కొందరు. ఒకవేళ వాటి వల్ల ఎటువంటి లాభంలే కపోతే నిర్దాక్షిణ్యంగా రోడ్లపైవది లేస్తుంటారు. అటువంటి మూగజీవులనుస ంరక్షిస్తున్నది ఓ మహిళ.**

ఢిల్లీకి చెందిన అంజలిగోపాలన్ అనే ఆవిడ ఎయిడ్స్ బాధితులు, అనాథ పిల్లలకు సేవలందిస్తుండేది. 'నాజ్ ఫౌండేషన్' పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. ఈ సంస్థ ద్వారా వారి ఆలనా, పాలనా చూస్తుండేది. మానవహక్కులు, జంతు హక్కులను కాపాడడానికి ఆమె ఎన్నోసార్లు ఉద్యమాలు చేసింది. ఓ రోజు అంజలీ వెళ్తుండగా రోడ్డుపై కాలు విరిగిన కుక్కను చూసింది. దానిని ఎవరూ పట్టించుకోపోవడంతో తానే వైద్యుని దగ్గరకు తీసుకెళ్లి చికిత్స చేయించింది. ఆ సమయంలోనే అంజలికి మూగజీవాలను కాపాడాలనే ఆలోచన కలిగింది. హర్యానాలోని గ్రామీణ ప్రాంతంలో రెండున్నర ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అందులో జంతువుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. చిన్నప్పటి నుంచి అంజలికి జంతువులంటే ఎంతో ప్రేమ. డాక్టర్ జేమ్స్ హెరియోట్ అనే బ్రిటన్ రచయిత జంతువుల గురించి ఓ పుస్తకం రాశాడు. దానికి చదివిన అంజలి తాను మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన కేంద్రానికి 'ఆల్ క్రియేచర్స్ గ్రేట్ అండ్ స్మాల్(ఏసీజీఎస్)' అని పేరు పెట్టింది. అడవి జంతువులతోపాటు రోడ్లపై తిరిగే ఆవులు, కుక్కలు, పక్షులను ఆమె దత్తత తీసుకుని వాటిని సంరక్షిస్తున్నది. ఇప్పటి వరకూ ఆమె నిర్వహిస్తున్న పునరావాసకేంద్రంలో 700లకుపైగా జంతువులున్నాయి. పుట్టుకతో వైకల్యం ఉన్న వాటితోపాటు పలు రకాల వ్యాధుల బారిన పడిన జంతువులు, కాళ్లు, చేతులు విరిగిన మూగజీవాలకు అంజలి సేవలందిస్తున్నది. తన కేంద్రంలో జంతువుల ఆలనా పాలన చూసుకునేందుకు ప్రత్యేకంగా కొంతమంది వలంటీర్లను నియమించింది. రోడ్డు ప్రమాదాలకు గురైన జంతువులను తీసుకువచ్చేందుకు నాలుగు వాహనాలను ఏర్పాటు చేసింది. వ్యాధుల బారిన పడిన, ప్రమాదాలకు గురైన మూగజీవాలకు చికిత్స అందించేందుకు నిపుణులైన పశువైద్యులను కూడా నియమించింది అంజలిగోపాలన్. ఎయిడ్స్ బాధితులకు ఆమె చేసిన సేవలకుగాను ఎన్నో అవార్డులు వచ్చాయి. టైమ్ మ్యాగజైన్ 2012లో ప్రపంచంలోని 100మంది శక్తిమంతుల జాబితాలో అంజలిగోపాలన్‌కు స్థానం లభించింది.

## వాయుకాలుష్యంతో సంతానలేమి కలుగుతుందా?

### అడుగండి చెబుతా



**సంతానలేమి సమస్యకు కాలుష్యం కారణమని విన్నాను. చలికాలంలో ఎక్కువయ్యే పొగమంచు ఈ సమస్యను మూడు నాలుగు రెట్లు పెంచుతుందంటున్నారు. నిజమేనా? నేను గృహిణిని. నా వయసు 36 సంవత్సరాలు. నా భర్త ఒక మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. మేము అయిదేండ్లుగా సంతానం కోసం ప్రయత్నిస్తున్నాం. కాని విఫలమవుతున్నది. మా విషయంలో సరైన సలహా ఇవ్వగలరు.**

**- నివేదిత, హైదరాబాద్**

వాయు కాలుష్యం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు అందరికీ తెలిసినవే. ఇది సంతానోత్పత్తి సమస్యలకు కూడా కారణమవుతుందని చాలామందికి తెలియదు. గాలి కలుషితమైనప్పుడు దానిలో ఆక్సీజన్ తక్కువగా ఉంటుంది. అది వీర్యకణాలను దెబ్బతీస్తుంది. దీర్ఘకాలం కాలుష్యానికి గురైతే వీర్యకణాల నాణ్యత క్షీణిస్తుంది. మహిళల ప్రత్యుత్పత్తి ఆరోగ్యం కూడా కలుషితమైన గాలి వల్ల దెబ్బతింటుంది. అండాల ఉత్పత్తిపై ప్రభావం చూపిస్తుంది. ఎక్కువసేపు వాయు కాలుష్యానికి గురైతే అండాలుగా అభివృద్ధి చెందే ఫోలికిల్స్ నాణ్యతే కాకుండా అండాల జన్యు నిర్మాణంపై కూడా ప్రభావం చూపిస్తుంది. దీని బారినుంచి రక్షణ పొందాలంటే మాస్కులు ధరించాలి. ఇళ్లల్లో కూడా ఎయిర్ ప్యూరిఫయర్లను ఏర్పాటు చేసుకోవాలి. వాహనాల్లో కూడా వీటిని అమర్చుకోవాలి. వీలైనంత వరకు బయట కాలుష్యంలో తిరగకుండా చూసుకోవాలి. కాలుష్యాన్ని పూర్తిగా నివారించలేక పోయినప్పటికీ, జీవనశైలి, ఆహారంలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవాలి.



**డాక్టర్ శిల్పారెడ్డి**
గైనకాలజిస్ట్,
ఐవీఎఫ్ నిపుణులు
ఇందిరా ఐవీఎఫ్
హాస్పిటల్
హైదరాబాద్

## మెహందీ మరకపోవాలంటే?



- టూత్‌పేస్ట్‌కు మెహందీ రంగును తొలగించే లక్షణాలు ఉన్నాయి. పేస్ట్‌ను మెహందీపై పొరలా అప్లై చేయాలి. ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా చేస్తే త్వరగా ఆ మరకలు పోతాయి.
- యాంటీ బ్యాక్టీరియల్ సోప్స్‌లోనూ మెహందీని పోగొట్టే లక్షణాలు ఉన్నాయి. వీటిని చేతులకు రాసి 8 నుంచి 10 నిమిషాత తర్వాత చేతులను కడిగేయాలి.
- ఒక పాత్రలో కొద్దిగా నీరు తీసుకొని అందులో ఉప్పు వేసి బాగా కలపాలి. ఆ నీటిలో చేతులు మునిగేలా ఉంచాలి. 20 నిమిషాల తర్వాత బయటకు తీయాలి. ఇలా చేస్తే మెహందీ పోతుంది.
- వంట సోడాలోనూ బ్లీచింగ్ గుణాలు ఉంటాయి. వంట సోడాను వాడడం వల్ల మెహందీ మరకలు తేలికగా పోతాయి. అందుకోసం వంటసోడాలో నిమ్మరసం కలిపి మెహందీపై రాయాలి. ఇది ఆరిన తర్వాత నీటితో కడిగేయాలి.

## సిరిముగ్గు

17 చుక్కలు
సరిచుక్క
1 వచ్చే వరకు



**ముగ్గులు పంపాల్సిన మా చిరునామా:**

సిరి ముగ్గు, నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9,
కృష్ణాపురం, బంజారాహిల్స్,
రోడ్ నం-10, హైదరాబాద్
-500034.
zindagi.nt@gmail.com



**కమ్మగోని పద్మ**
బీరెల్లి గ్రామం,
మంచిర్యాల జిల్లా

II.

నమస్తే తెలంగాణ

నిపుణ

[ కరీంనగర్ ]

సోమవారం 23 డిసెంబర్ 2019



# ఇంజినీరింగ్ ఎంట్రెన్స్‌లు-2020

**దేశవ్యాప్తంగా 10+2 తర్వాత ఎక్కువమంది చేరే కోర్సు ఇంజినీరింగ్. లక్షలాది మంది విద్యార్థులు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పలు ఎంట్రెన్స్‌లు రాస్తుంటారు. అయితే వాటిలో ఎక్కువగా పేరుగాంచిన విద్యాసంస్థలకు సంబంధించిన ఎంట్రెన్స్ వివరాలు సంక్షిప్తంగా నిపుణ పాఠకుల కోసం.....**

- **ఇంజినీరింగ్:** దేశంలో ఇంజినీరింగ్ విద్యకు పేరుగాంచిన సంస్థలు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఐటీలు. వీటిలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్స్ రాయాలి. దీనిలో అర్హత సాధించిన వారిలో టాప్ 2.45 లక్షల మందికి జేఈఈ అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్‌కు అనుమతిస్తారు. అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్‌లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా ఐఐటీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. వీటితోపాటు మరికొన్ని జాతీయస్థాయి విద్యాసంస్థల్లో కూడా ప్రవేశాలు కల్పిస్తారు. జేఈఈ మెయిన్ స్కోర్‌తో నిట్ (ఎన్ఐటీ), ఐఐఐటీ, జీఐఎఫ్‌టీలలో ప్రవేశాలు కల్పిస్తారు. అయితే అన్ని జాతీయ విద్యాసంస్థల్లో సుమారు 40 వేలలోపే సీట్లు ఉండటం వల్ల చాలామందికి తాము కోరుకున్న కోర్సులో సీటు దొరకకపోవచ్చు. అభ్యర్థులు నిరాశ చెందకుండా ఐఐటీ, ఎన్ఐటీలలాగే ఇంజినీరింగ్ విద్యలో పేరుగాంచిన మరికొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందవచ్చు. వాటిలో ముఖ్యమైనవి బిట్, కళింగ, విఐటీ, ఎంఈటీ, ఎల్‌పీ,ఎస్ఆర్ఎం, అమృత తదితర సంస్థలు ఉన్నాయి.
- **జేఈఈ మెయిన్:** ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. ఏటా రెండుసార్లు (జనవరి, ఏప్రిల్)లో జేఈఈ మెయిన్‌ను నిర్వహిస్తారు. దీనిలో వచ్చిన ర్యాంక్ ఆధారంగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక, నిట్‌లలో ప్రవేశాలను కల్పిస్తారు. జనవరి 2020 ఎగ్జామ్ మరో పదిహేను రోజుల్లో జరుగనున్నది. ఏప్రిల్ 2020 దరఖాస్తులు ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమవుతాయి. పరీక్ష ఏప్రిల్ 3 నుంచి 9 వరకు నిర్వహించనున్నారు.
- **బిట్‌శాట్:** బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) దేశంలో అత్యంత పేరుగాంచిన విద్యాసంస్థ ఇది. ఏటా సుమారు రెండులక్షల మందికి పైగా ఈ పరీక్షను రాస్తారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీతోపాటు ఇంగ్లిష్‌పై కూడా ఈ పరీక్షలో ప్రశ్నలు ఇస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ జనవరి మొదటి వారంలో విడుదలవుతుంది. మార్చిలో దరఖాస్తు గడువు ముగుస్తుంది. పరీక్ష మేలో నిర్వహిస్తారు. ఫలితాలు జూన్ మూడోవారంలో విడుదల చేస్తారు. బిట్స్‌కు పిలానీ, గోవా, హైదరాబాద్‌లలో క్యాంపస్‌లు ఉన్నాయి.

## మణిపాల్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఎంఈటీ)



- మణిపాల్ యూనివర్సిటీ బీ.టెక్ కోర్సులో ప్రవేశాల కోసం మణిపాల్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎంఇటి) నిర్వహిస్తుంది. ఈ పరీక్షను ఆన్‌లైన్ మోడ్‌లో, ఏప్రిల్, మే నెలల్లో నిర్వహిస్తారు. MET 2020 రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. https:// info. manipal.edu ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్, కెమిస్ట్రీ / బయోటెక్నాలజీ / బయాలజీ / ఏదైనా సాంకేతిక వృత్తిపరమైన విషయాలతో 10 + 2 ఉత్తీర్ణులైనఅ భ్యర్థులందరూ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఏఈఈఈ–2020

- అమృత విశ్వ విద్యాపీఠం లేదా అమృత యూనివర్సిటీగా పేరుగాంచిన ఈ సంస్థలో బీటెక్ ప్రవేశాల కోసం అమృత ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్– ఇంజినీరింగ్ 2020 (ఏఈఈఈ 2020)ని నిర్వహించనున్నది. ఏఈఈఈ ద్వారా 70 శాతం సీట్లను, జేఈఈ మెయిన్ 2020 స్కోర్‌తో 30 శాతం ప్రవేశాలను కల్పిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. చివరితేదీ 2020, మార్చి 31. స్లాట్ బుకింగ్ 2020, ఏప్రిల్ 6. కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్‌ను 2020, ఏప్రిల్ 23–27 మధ్య నిర్వహిస్తారు. పెన్ అండ్ పేపర్ పద్ధతిలో కేవలం తమిళనాడులో మాత్రమే నిర్వహిస్తారు. అమృత క్యాంపస్‌లు: అమృతపురి, బెంగళూరు, కోయంబత్తూర్, చెన్నై, అమరావతి (ఏపీ). పూర్తి వివరాల కోసం https://www.amrita.edu/admissions/btech-2020 చూడవచ్చు.

## కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ ఎంట్రన్స్ ఎగ్జామ్ (KIITEE) :

- కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ (KIIT) BTech తో సహా వివిధ కోర్సులలో ప్రవేశానికి సాధారణ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం 2020 మార్చి 31 వరకు kiitee.kiit.ac.in లో అందుబాటులో ఉంటుంది. ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు రుసుము వసూలు చేయని అతికొద్ది సంస్థలలో KIIT ఒకటి. ఈ పరీక్ష 2020 ఏప్రిల్ 14 నుంచి 23 వరకు జరుగుతుంది. బీటెక్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోగోరె అర్హత ఏమిటంటే, అభ్యర్థులు 2018/2019 లేదా 2020 లో 10 + 2 అర్హత కలిగి ఉండాలి, ఎంపీసీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి.

## లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పీయూ)



- లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ (LPU) బీటెక్ ప్రవేశాల కోసం NEST (ఎల్‌పీయూ నేషనల్ ఎంట్రన్స్ అండ్ స్కాలర్‌షిప్ టెస్ట్ ) నిర్వహిస్తుంది.
- జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ర్యాంక్ హోల్డర్లకు ప్రవేశం, స్కాలర్‌షిప్ అనే రెండు ప్రయోజనాలను దీని ద్వారా ఎల్‌పీయూ అందిస్తుంది. అలాగే, పరీక్ష సంవత్సరానికి ఒకటి కంటే ఎక్కువసార్లు జరుగుతుంది. మొదటిదశ పరీక్ష 2020 జనవరి 10 నుంచి 25 వరకు, రెండోదశ 2020 ఏప్రిల్ 10 నుంచి 25 వరకు నిర్వహిస్తుంది. మొదటిదశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 2020, జనవరి 09. ఈ పరీక్ష షెడ్యూల్ జనవరి 10 నుంచి 25 వరకు ఉంటుంది. రెండోదశ కోసం దరఖాస్తు ఫారం 2020, జనవరి 10 నుండి ప్రారంభమవుతుంది. అభ్యర్థులు https://www.lpu.in/studygrant/ nest.ipu.in నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు

## వీఐటి ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (VITEEE)

- వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ)లలో ప్రవేశాల కోసం వీఐటీఈఈఈ పరీక్షను నిర్వహిస్తుంది. దీనిద్వారా బీటెక్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ ఏడాది 2020 ఏప్రిల్ 13 నుంచి 19 వరకు పరీక్షను వీఐటీ నిర్వహించనున్నది. ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ / బయాలజీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించిన అభ్యర్థులు మాత్రమే వీఐటిఈఈఈ రాయడానికి అర్హులు. వీఐటీ ఎగ్జామ్ కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది. దరఖాస్తు చేసుకోవడానికి చివరితేదీ 2020, ఫిబ్రవరి 29. ఆఫ్‌లైన్ దరఖాస్తు ఫారాలను నియమించబడిన పోస్టాఫీసుల నుంచి పొందవచ్చు. స్లాట్ బుకింగ్ 2020, మార్చి మూడోవారంలో చేసుకోవాలి. ఫలితాలను 2020, ఏప్రిల్ 30న ప్రకటిస్తారు. వీఐటీ క్యాంపస్‌లు వెల్లూర్, చెన్నై, అమరావతి (ఏపీ), భోపాల్‌లో ఉన్నాయి.
- **వెబ్‌సైట్:** https://viteee.vit.ac.in




## ఎస్ఆర్ఎం జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఇంజనీరింగ్ (SRMJEEE UG)

- బీటెక్ కోర్సులలో ప్రవేశం కల్పించడానికి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో SRMJEEE పరీక్షను నిర్వహిస్తుంది. దీనిద్వారా కట్టన్‌కులతుర్, రామపురం, వడపళని, ఘజియాబాద్, అమరావతి, హర్యానాలోని ఎస్ఆర్ఎం క్యాంపస్‌లలో ప్రవేశం కల్పిస్తారు.
- ప్రవేశ పరీక్ష 2020 ఏప్రిల్ 12 నుంచి 20 వరకు నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రారంభమైంది. చివరితేదీ 2020 మార్చి 30. ఆఫ్‌లైన్ దరఖాస్తు ఫారం ఎస్ఆర్ఎం క్యాంపస్‌లలో లభిస్తుంది. 2020 ఫిబ్రవరి 29 వరకు సమర్పించవచ్చు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ https://www.srmist.edu.in చూడవచ్చు.

**నోట్:** వీటితోపాటు ఐఐఐటీ హైదరాబాద్, బెంగళూరు, యూపీఈఎస్, కేఎల్, గీతం, విజ్ఞాన్, సత్యభామ, కారుణ్య, జైన్ యూనివర్సిటీ తదితర మరికొన్ని ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. వాటి వివరాలు ఆయా సైట్‌లలో చూడవచ్చు.

... ✍ కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

# GATE-2020

## Short Term Preparation



**Short Term Preparation Tips (30 – 40 days before examination)**

- Graduate Aptitude Test in Engineering (GATE), which started more than 30 years ago, has today emerged as one of the bench mark tests for engineering and science aptitude in facilitating admissions for higher education (M.Tech./Ph.D.) in IITs, IISc and various other Institutes/Universities/ Laboratories in India. During the last few years, GATE score has been used as one of the criteria for recruitment in some Public Sector Undertakings (PSUs ) in India. GATE exams are conducted by the IITs and IISc as a computer-based test having multiple choice questions and numerical answer type questions.
- Organizing institute for GATE 2020 is IIT Delhi. GATE 2020 shall hold examinations for candidates in other countries such as, Ethiopia, Bangladesh, Nepal, Sri Lanka, Singapore and United Arab Emirates. GATE examination provides with a GATE score to all qualified candidates, which is valid for three years. GATE is one of the opportunities to make career advancement and to improve core competencies.

**Important Dates:**

- GATE 2020 online examination: February 1-2, 2020 and February 8-9.
- GATE 2020 results: March 16

**GATE 2020 question paper pattern:**

- In all the papers, there will be a total of 65 questions carrying 100 marks and duration is 3 hrs, out of which 10 questions carrying a total of 15 marks will be on General Aptitude.
- The questions will be of Multiple Choice (MCQ) and Numerical Answer Type (NAT) questions.
- **General Aptitude:** There will be 10 questions (both MCQ and NAT). 1 – 5 questions will carry one mark and 6 – 10 will carry two marks.
- **Engineering Discipline:** There will be 55 questions (both MCQ and NAT) from respective specialized subjects. 1 – 25 questions will carry one mark and 26 – 55 questions will carry two marks.
- **Negative Marking:** There will be 1/3rd negative for one mark MCQ and 2/3rd negative for two marks MCQ. No negative marks for NAT questions.

**Design of Questions:**

i. **Recall:** These are based on facts, principles, formulae or laws of the discipline of the paper.The candidate is expected to answer to able to obtain the answer either from his/her memory of the subject or at most a one-line computation.

ii. **Comprehension:** These questions will test the candidates understanding of the basics of his/her field, by requiring him/her to draw simple conclusions from fundamental ideas.

iii. **Application:** In these questions, the candidate is expected to apply his/her knowledge either through computation and logical reasoning. The questions may be a mix of single standalone statement/phrase/data type questions, combination of option codes type questions or match items type questions.

iv. **Analysis and Synthesis:** In these questions, the candidate is presented with data, diagrams, images etc. that require analysis before a question can be answered. A synthesis question might require the candidate to compare two or more pieces of information. Questions in this category could, for example, involve candidates in recognizing unstated assumptions, or separating useful information from irrelevant information.

**GATE 2020:** Important points to remember

- GATE 2020 examination will be conducted in 25 papers and candidate is allowed to choose ONLY ONE paper. Candidate should choose the paper carefully.
- GATE 2020 score will be considered for 3 years for PG admissions and 1 or 2 years for PSUs recruitment process.
- Most of the students will give lot of importance for their specialized subjects only and will neglect English, Mathematics and Aptitude. Candidate should remember that these topics are good scoring with little efforts (up to 30 marks) and will be the deciding factor for best rank/score.
- GATE 2020 paper will have Numerical Answer Type (NAT) questions and will be given for marks around 40 to 45 out of 100. There will not be any multiple choices for NAT questions. Candidate should enter the numerical answer through virtual key board after performing some calculations. Answer will be considered correct if it is in the accepted range. In the recent past, it has been observed that students are struggling a lot to answer NAT type questions even though they are not difficult.

**Short term preparation tips for GATE 2020**

- The effective preparation and mental attitude of the student in the last month before the final exam will play a key role in the success of the candidate in any examination in general and GATE 2020 in particular. In this regard, some of the useful tips are given below to help the students to mould their last month preparation in a proper way.

1. **Avoid studying new topics:** It is not advisable to start studying new topics before two weeks of time. It may require some additional time which may not be possible. Moreover, you may not be able to grasp it 100% and it may result in some pressure on you. Therefore, utilize this time for effective revision instead of going to new topics. Be strong in fundamental concepts.
2. **Strengthen the key concepts and formulae of each subject:** Recall and revise all the formulae and main concepts which you have already studied so far and consolidate it. If you have prepared any short notes/micro notes containing all the important formulae and key concepts of each subject, it may be referred to. It is also useful if you can write a couple of times the formulae on a rough paper for effective recitation.
3. **Finalize your strategy to be followed in the exam:** If you have already tried the previous year's question papers or taken the full-length mock test papers, you would have come to know about the importance of time in exam. In GATE 2020, answering all the questions within the scheduled time is difficult unless you are very good in subject and had a thorough practice of the similar kind of question papers earlier. If you have not done it so far, don't worry. At least now solve four to five sets of previous year's papers/full length mock papers to learn about the time management in the exam. Accordingly, you need to evolve a strategy to be followed in the exam to answer as many questions as possible and maximize your marks.
4. **Strategy in the exam:** Your examination strategy should include the following.
   - Solve the easy and well-known questions, in the first round.
   - If you don't know any question or if any question is time consuming, leave it in the first round and mark it suitably so that you can come back later to it.
   - If you find time after first round then attempt the left-over questions in the second round. Like that, you can follow.
   - Please remember that GATE exam is to test the engineering aptitude of the candidate but not the research exam. Most of the calculations does not require calculator in GATE exam but they are tricky. Try to do with hand and at last you can depend on the virtual calculator as all the features are not available.
   - Get familiarity with colour coding of questions in GATE online paper.
5. **Have a positive mental attitude:** You need to have a burning desire and optimism which give you the required energy and enthusiasm to prepare rigorously and do well in the exam. Never get discouraged by seeing your marks in the mock exams or the left over syllabus to be revised. Though you prepared well, you may feel that something is still left over. There is no end for it. Try to put your best efforts and work hard in a smart manner till the last minute within the resources available. Never lose hope. Be optimistic. Don't allow any distraction come in your way in the crucial stage of preparation. Be focused on the preparation only.
   - Try to maintain good health. Light exercise/walking will keep you fit physically.
   - Listen to light music or do meditation after long hours of preparation to have stress relief.
   - Try to utilize the entire day for your preparation and avoid late night studies.
   - Eat properly and avoid oily food. Don't neglect your sleep.
   - The most important thing is to have a good sleep (6 – 7 hours per day).
   - Away from time wasting things like excess chatting, facebook, whatsapp and social media. Thorough knowledge, more and more practice will lead you to success With best wishes for a pleasant GATE 2020 preparation and great success



**BNSS Shankar,**
Expert faculty
OHM Institute, Hyderabad
www.ohminstitue.com
9515694053

epaper.ntnews.com

# పాకిస్థాన్‌కు ఎఫ్‌ఏటీఎఫ్ తాఖీదు

- నిషేధిత ఉగ్రవాద సంస్థల అనుబంధ మదర్సాలపై తీసుకున్న చర్యలేమిటి?
- జనవరి 8లోగా వివరణ ఇవ్వాలి
- పాక్‌కు 150 ప్రశ్నలు సంధించిన అంతర్జాతీయ ఆర్థిక నియంత్రణ సంస్థ

**ఇస్లామాబాద్, డిసెంబర్ 22:** ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సాయాన్ని నిరోధించేందుకు ఏర్పాటైన అంతర్జాతీయ ఆర్థిక నియంత్రణ సంస్థ (ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్-ఎఫ్ఏటీఎఫ్) తాజాగా 150 ప్రశ్నలకు సమాధానాలివ్వాలని పాకిస్థాన్‌ను కోరింది. నిషేధిత సంస్థల ఆధ్వర్యంలో సాగుతున్న మదర్సాలకు వ్యతిరేకంగా తీసుకున్న చర్యలపై వివరణలు ఇవ్వాలని ఆదేశించింది. ఈ విషయాన్ని పాక్ ప్రభుత్వ వర్గాలు ధ్రువీకరించాయి. తాజాగా పంపిన 150 ప్రశ్నలకు 2020 జనవరి ఎనిమిదో తేదీలోగా జవాబు ఇవ్వాలని ఎఫ్ఏటీఎఫ్ ఆదేశించిందని పాక్ అధికారి ఒకరు శనివారం తెలిపారు. తదుపరి ఎఫ్ఏటీఎఫ్ సమావేశం చైనాలోని బీజింగ్‌లో జనవరి 21-24 తేదీల మధ్య జరుగనున్నది. ఈ సమావేశంలో ఉగ్రవాదులకు ఆర్థిక సాయాన్ని నిరోధించేందుకు తీసుకున్న చర్యలను పాకిస్థాన్ వెల్లడించవచ్చని తెలుస్తున్నది. అయితే ఫిబ్రవరిలో జరిగే ప్లీనరీ సమావేశంలో పాకిస్థాన్‌కు మరో విడుత వచ్చే ఏడాది జూన్ వరకు ఉపశమనం లభించే అవకాశాలు ఉన్నాయి. ఇంతకుముందు 'ఎఫ్ఏటీఎఫ్' కోరిన 27 ప్రశ్నలకు ఈ నెల ఆరో తేదీన పాక్ సమాధానమిచ్చింది. కానీ వాటిలో 22 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని 'ఎఫ్ఏటీఎఫ్' స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని నిరోధించే విషయమై సంతృప్తికర సమాధానాలిచ్చేందుకు పాకిస్థాన్‌కు 2020 ఫిబ్రవరి వరకు గడువు విధించింది. అప్పటి వరకు పాకిస్థాన్‌ను 'గ్రే' లిస్ట్‌లో కొనసాగిస్తామని, సరైన సమాధానాలివ్వకపోతే 'బ్లాక్ లిస్ట్'లో పెడతామని ఇంతకుముందే ఎఫ్ఏటీఎఫ్ స్పష్టం చేసింది. ముంబై ఉగ్రదాడి సూత్రధారి హాఫీజ్ సయీద్ సారథ్యంలోని జమాత్ ఉద్ దవా (జుద్) పరిధిలో 300 సెమినరీలు, స్కూళ్లు నడుస్తున్నాయి. పంజాబ్‌లో జుద్, దాని అనుబంధ ఫలాహ్ ఏ ఇన్సానియత్ ఫౌండేషన్ (ఎఫ్ఐఎఫ్) నిర్వహిస్తున్న 160 మదర్సాలు, 32 స్కూళ్లు, రెండు కాలేజీలు, నాలుగు దవాఖానలు, 178 అంబులెన్స్‌లు, 153 డిస్పెన్సరీలను ఈ ఏడాది మార్చిలో ఆ రాష్ట్ర ప్రభుత్వం జప్తు చేసింది. సింధ్ రాష్ట్రంలో జుద్ ఆధ్వర్యంలో 56 మదర్సాలు, నడుస్తున్నాయి.

# బంపర్ లాటరీతో బన్‌గయా కరోడ్‌పతి

రూ.2.84 కోట్లు గెలిచిన స్పెయిన్‌కు చెందిన ఓ వ్యక్తి

**బార్సిలోనా:** క్రిస్మస్ పండుగ సందర్భంగా స్పెయిన్‌లో బంపర్ లాటరీ ఫలితాలు విడుదలయ్యాయి. అన్ని లాటరీల బహుమతులు కలిపి మొత్తం రూ.17,284 కోట్లుగా ఉన్నాయి. ఆదివారం ప్రకటించిన నేషన్స్ బంపర్ క్రిస్టమస్ లాటరీలో ఎన్ గోర్డో అనే వ్యక్తి ఏకంగా 4.36 లక్షల డాలర్లు (సుమారు రూ.2,84,51,200) గెలుచుకొన్నాడు. ఈ బంపర్ డ్రాను లైవ్ టెలికాస్ట్ ద్వారా నిర్వహించారు. 20 యూరోలు పెట్టి టికెట్ కొన్న కొందరు 20,000 యూరోలు (రూ.14,22,560) బహుమతిగా పొందారు. ఇతర లాటరీల్లో కూడా పెద్ద బహుమతులు ఉన్నాయి. ఏటా డిసెంబర్ 22న ప్రకటించే పెద్ద మొత్తంలో బహుమతి డబ్బు అందజేస్తున్న లాటరీ సంస్థ ఇది. మ్యాడ్రిడ్‌లోని టీట్రో రియల్ ఒపేరా హౌస్ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో శాన్ ఇల్డేఫోన్స్ పాఠశాల విద్యార్థులు పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు. 20 వేల యూరోలకు లోపల ఉన్న బహుమతులకు పన్నుల నుంచి మినహాయింపు ఉంటుంది.



# మయన్మార్‌కు వెళ్లలేం

## అక్కడికి తిరిగి వెళ్తే.. డెత్ వారెంట్ తెచ్చుకున్నట్టే!

- సీఏఏ అమలుపై రోహింగ్యా ముస్లిముల ఆందోళన
- రోహింగ్యాలకు పౌరసత్వం ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన కేంద్ర

'ప్రతీరోజు ఉదయం లేచినప్పుడు బతికే ఉన్నందుకు దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకునేవాళ్లం. భారత్‌లో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. సీఏఏ పేరిట ఇప్పుడు మమ్మల్ని వెనక్కి పంపేస్తామంటున్నారు. అక్కడికి(మయన్మార్‌కి) వెళ్తే మా డెత్ వారెంట్‌ను మేము తెచ్చుకున్నట్టే'.. మయన్మార్ నుంచి భారత్‌కు వలస వచ్చిన రోహింగ్యా ముస్లింల ఆవేదన ఇది.

**న్యూఢిల్లీ:** పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా దేశంలో పలు చోట్ల నిరసన ప్రదర్శనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ చట్టాన్ని అమలుచేయబోతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో మయన్మార్ నుంచి వలస వచ్చిన రోహింగ్యా ముస్లింలు ఆందోళన చెందుతున్నారు. మయన్మార్‌లో హింస నేపథ్యంలో భారత్‌కు వలస వచ్చామని, ఇప్పుడు ఇక్కడ తమకు స్థానం లేదంటే ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. దక్షిణ ఢిల్లీలోని శరణార్థి క్యాంపుల్లో తలదాచుకుంటున్న 18 ఏండ్ల రోహింగ్యా ముస్లిం రహీమా మాట్లాడుతూ.. 'ఆరేండ్ల క్రితం బంగ్లాదేశ్ మీదుగా భారత్‌కు వలస వచ్చాం. భారత్ క్రమంగా మా ఇల్లుగా మారింది. ఓ కిరాణా దుకాణంలోని రేడియోలో భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏ గురించి విని ఆందోళన చెందాను. భారత పౌరసత్వం లభించని వాళ్ల కంటే మా పరిస్థితి ఇంకా దారుణంగా ఉన్నది. హింసను తట్టుకోలేక మేము ఎక్కడి నుంచి అయితే వచ్చామో మళ్లీ అక్కడికే మమ్మల్ని తిరిగి పంపివేస్తాం అంటున్నారు. అక్కడికి వెళ్తే, మా డెత్ వారెంట్‌ను మేము తెచ్చుకున్నట్టే. రాజకీయాల గురించి నేను మాట్లాడటం లేదు. అయితే, ప్రస్తుతం ఇక్కడ నెలకొన్న పరిస్థితులు మాకు చాలా కష్టసాధ్యంగా ఉన్నాయి' అని ఆవేదన వ్యక్తం చేశారు.

రోహింగ్యాలు (ఫైల్)



తిరిగి వెళ్లాలని లేదు

క్యాంపులో తలదాచుకున్న మరో రోహింగ్యా సలాం (22) మాట్లాడుతూ.. 'ఒక రోజు ఆర్మీవాళ్లు మా ఇంట్లోకి చొరబడి మా కుటుంబసభ్యులందరినీ చంపేశారు. తర్వాత చంపేది నిన్నేనంటూ బెదిరించారు. మా ఇండ్లను తగులబెట్టారు. ఈ ఘటనతో మా ఊళ్లో ఉన్న 35 మందితో కలిసి కట్టుబట్టలతో బంగ్లాదేశ్ మీదుగా ఇండియాకు వచ్చాను. మాకు మయన్మార్‌కు తిరిగి వెళ్లాలని లేదు. అక్కడికి వెళ్తే మమ్మల్ని ఖచ్చితంగా చంపేస్తారు. కానీ, ఇక్కడ పరిస్థితులు చూస్తుంటే మమ్మల్ని బలవంతంగా వెళ్లగొట్టేలా ఉన్నాయి' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. 'ప్రత్యేక దేశమంటూ లేని మేము మళ్లీ అక్కడికి(మయన్మార్) వెళ్తే అది మాకు చాలా ప్రమాదకరం' అని మరో రోహింగ్యా కుల్సుమ్ వెల్లడించాడు. రోహింగ్యాలకు పౌరసత్వం ఇచ్చే ప్రసక్తే లేదని ఈ నెల ప్రారంభంలో హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. భారతదేశంలో తలదాచుకున్న రోహింగ్యాల సంఖ్య దాదాపు 40 వేలు ఉంటుంది. వీరంతా ఐక్యరాజ్యసమితి ద్వారా జారీ చేయబడిన శరణార్థి కార్డులు కలిగి ఉన్నారు. రోహింగ్యాలను ప్రపంచంలోనే తమకంటూ దేశం లేని అతిపెద్ద మైనార్టీ తెగగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. కాగా, బౌద్ధుల మెజారిటీ కలిగిన మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలోని రోహింగ్యాలు తమ దేశ పౌరులు కాదని, వారంతా బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన తెగ అంటూ ఆ దేశం వారికి పౌరసత్వం నిరాకరించింది. ఈ నేపథ్యంలో స్థానికంగా నివాసమున్న రోహింగ్యాలను హత్య చేయడం, వాళ్ల ఇండ్లను తగులబెట్టడం, రోహింగ్యా మహిళలపై లైంగిక దాడుల వంటి హింసాత్మక పరిస్థితుల వల్ల సదరు రోహింగ్యాలు ఇతర దేశాలకు వలస బాట పట్టారు.

# సింగరేణిపై విషప్రచారం

- కార్మికుల శ్రమశక్తిని అవమానించేలా ఆరోపణలు
- సంస్థ నష్టాల్లో ఉన్నదంటూ తప్పుడు ప్రచారం
- కార్మికులకు ఇచ్చిన లాభాల వాటా కూడా అబద్ధమేనా?
- మండిపడుతున్న కార్మికలోకం



### తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం



సింగరేణి లాభాల బాటలో దూసుకుపోతున్నది. కార్మికులు లాభాల్లో వాటా అందుకొని సంతోషంగా ఉన్నారు. సగటున ఒక్కొక్కరికి రూ.లక్ష వరకు వచ్చింది. ఇలాంటి సమయంలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోల్ ఇండియాలో లేనటువంటి ఫలాలు కార్మికులకు దక్కుతున్నాయి. సింగరేణి నష్టాల్లో ఉన్నదంటే అది వారి అజ్ఞానానికి నిదర్శనం. కనీసం బుద్ధి ఉండాలి. దీనిపై చర్చించేందుకు ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ బొగ్గుగని మీదనైనా మేం సిద్ధం. దమ్ముంటే చర్చకు రావాలి. ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే నవ్వులపాలవుతారు. ఏ ఒక్క కార్మికుడు తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేడు.

– వెంకట్రావ్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** బొగ్గు ఉత్పత్తి పెరిగితే సంస్థకు నష్టాలు వస్తాయట. రవాణా గణనీయంగా పెరిగితే సంస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందట. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణిపై కొందరు నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టించే ప్రయత్నంపై కార్మికలోకం మండిపడుతున్నది. ప్రతి ప్రభుత్వరంగ సంస్థ లెక్కలపై కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీచేసిన మార్గదర్శకాలను అనుసరించి వార్షిక లెక్కలను చట్టబద్ధమైన ఆడిటర్లు, ప్రభుత్వ ఆడిటింగ్ నిర్వహిస్తారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి రూ.1700 కోట్లకుపైగా లాభాలు వచ్చాయని ఆడిటింగ్ అనంతరం ప్రకటించారు. 2011-12 వార్షిక అకౌంటింగ్ అనంతరం దాదాపు ఏడేండ్ల తర్వాత సింగరేణి సంస్థ 2018-19 వార్షిక అకౌంటింగ్‌పై కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవటం గమనార్హం. పారదర్శకంగా సంస్థ వార్షిక లెక్కల నిర్వహణ జరుగుతుందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం ఉండదని కార్మికులు అంటున్నారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 50 మిలియన్ టన్నులు ఉన్న బొగ్గు ఉత్పత్తి, 2018-19 నాటికి 64 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇదేకాలంలో బొగ్గు రవాణా 47.94 టన్నుల నుంచి 67.67 మిలియన్ టన్నులకు చేరింది. దీంతోపాటు సింగరేణి థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉత్పత్తయిన విద్యుత్ అమ్మకం వల్ల సంస్థ మరిన్ని లాభాలను ఆర్జించిందని కార్మికులు గణాంకాలతోపాటు వివరిస్తున్నారు. సంస్థలో నిధులు పక్కదారి పడుతున్నాయనడంలో వాస్తవంలేదని స్పష్టంచేస్తున్నారు. 2008 నుంచి పర్యావరణ పరిరక్షణకోసం భవిష్యత్ అవసరాల నిమిత్తం సింగరేణి సంస్థ ప్రత్యేక ఏర్పాట్లుచేసింది. 2013-14లో రూ. 871 కోట్లు, 2017-18లో రూ.1016 కోట్లు కేటాయించగా, 2018-19 నాటికి అది రూ.1130.71 కోట్లుగా ఉన్నదని కార్మికులు చెప్తున్నారు. బ్యాక్ ఫిల్లింగ్ కోసం ఎప్పుడూ ప్రత్యేక నిధి ఏర్పాటు అన్నది జరుగలేదని, అలాంటి భూగర్భగనుల మూసివేత పనుల నిమిత్తం నిబంధనలకు అనుగుణంగా ఏటా ఎస్క్రో అకౌంట్ నిధుల జమ చేస్తున్నారని పేర్కొంటున్నారు. గత మార్చి 31వ తేదీ వరకు రూ.716.47 కోట్లను ఇలా డిపాజిట్ చేయడం జరిగిందని, ఇలాంటి నిధులను ఎప్పుడూ పక్కదారి పట్టించలేదని అంటున్నారు.

**నష్టాలుంటే కార్మికుల వాటా ఎలా..**

సంస్థ లాభాల బాటలో దూసుకుపోతుండటం వల్లనే సీఎం కేసీఆర్ 28% లాభాల వాటాను ప్రకటించారు. దాదాపు రూ.480 కోట్ల లాభాలను కార్మికులతో పంచుకున్న ఏకైక సంస్థగా సింగరేణి నిలిచింది. ఇదంతా తప్పని.. 2018-19లో సింగరేణి సంస్థకు రూ.511 కోట్ల నష్టం వచ్చిందని కొందరు నేతలు చేస్తున్న వితండవాదనపై సింగరేణి కార్మికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. లాభాలు బోగస్ అయిఉంటే.. కార్మికులకు లాభాల వాటా ఎలా సాధ్యమైందని ప్రశ్నిస్తున్నారు. కార్మికులకు ఇచ్చిన లాభాల వాటాను వెనక్కి తీసుకోవాలని కోరుకుంటున్నారా అని అడుగుతున్నారు.

## ఎంపీ ప్రజ్ఞాసింగ్ నిర్వాకంతో

# 'స్పైస్‌జెట్' విమానం ఆలస్యం

సీటు మారేందుకు నిరాకరించడమే కారణం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** నిత్యం ఏదోఒక వివాదానికి కేంద్రబిందువుగా నిలిచే బీజేపీ ఎంపీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ తాజాగా మరో వివాదంలో చిక్కుకొన్నారు. శనివారం ఢిల్లీ నుంచి భోపాల్‌కు వెళ్లాల్సిన 'స్పైస్‌జెట్' విమానం ప్రజ్ఞాసింగ్ తీరువల్ల ఆలస్యంగా బయలుదేరిందని, వీల్‌చైర్‌లో ఉన్న ప్రజ్ఞాసింగ్‌ను నాన్-ఎమర్జెన్సీ వరుసలోని సీటులోకి మారాల్సిందిగా విమాన సిబ్బంది చేసిన విజ్ఞప్తిని ఆమె తిరస్కరించడమే ఇందుకు కారణమని ఆ విమానయాన సంస్థ ఆదివారం వెల్లడించింది. వీల్‌చైర్‌లో ఉండే ప్రయాణికులకు కేటాయించని ఎమర్జెన్సీ వరుసలోని సీటు నుంచి నాన్-ఎమర్జెన్సీ వరుసలోని సీటుకు మారాల్సిందిగా కొందరు ప్రయాణికులు ప్రజ్ఞాసింగ్‌ను కోరారని, ఈ విజ్ఞప్తికి ప్రజ్ఞాసింగ్ తిరస్కరించడంతో ఆమెను విమానం నుంచి దింపేయాల్సిందిగా సదరు ప్రయాణికులు విమాన సిబ్బందిని కోరారని 'స్పైస్‌జెట్' అధికార ప్రతినిధి తెలిపారు. చివరకు ప్రజ్ఞాసింగ్ శాంతించి నాన్-ఎమర్జెన్సీ వరుసలోని సీటుకు మారడంతో వివాదం సద్దుమణిగిందని, ఈ వివాదం వల్ల విమానం దాదాపు 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరిందని వివరించారు. కాగా, ఆ విమానంలో తాను బుక్‌చేసుకొన్న సీటును తనకు ఇచ్చేందుకు 'స్పైస్‌జెట్' సిబ్బంది నిరాకరించారని ప్రజ్ఞాసింగ్ ఫిర్యాదుచేశారు. 'ప్రయాణికుల పట్ల స్పైస్‌జెట్ సిబ్బంది సముచితంగా ప్రవర్తించలేదు. ఆ విమానం (ఎస్జీ-2489)లో నేను ముందుగా బుక్‌చేసుకొన్న 1-ఏ సీటును నాకు ఇవ్వకపోవడంతో నిబంధనలు చూపించాలని నిలదీశా. ఈ విషయమై భోపాల్ విమానాశ్రయ డైరెక్టర్‌కు ఫిర్యాదుచేశా' అని ప్రజ్ఞాసింగ్ శనివారం రాత్రి భోపాల్ విమానాశ్రయం వెలుపల విలేకర్లతో అన్నారు. సీటు కేటాయింపు విషయమై ప్రజ్ఞాసింగ్ నుంచి ఫిర్యాదు అందిందని, దీన్ని సోమవారం పరిశీలిస్తామని భోపాల్ విమానాశ్రయ డైరెక్టర్ అనిల్ విక్రమ్ పీటీఐ వార్తాసంస్థకు తెలిపారు.



## ఈఎంఈ కమాండెంట్‌గా సందీప్ భల్లా

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** భారత సైన్యంలో అత్యంత కీలకమైన శిక్షణ సంస్థ ఈఎంఈ సెంటర్-1 (ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్) సికింద్రాబాద్ కమాండెంట్‌గా బ్రిగేడియర్ సందీప్ భల్లా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రస్తుత కమాండెంట్ బ్రిగేడియర్ సరబ్జిత్‌సింగ్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. సందీప్ భల్లా 1990లో భారత సైన్యంలో చేరారు. మిలిటరీ సాంకేతిక విభాగాల్లో ఆయనకు విశేష అనుభవం ఉంది.

# లైంగికదాడి బాధితురాలి ఆత్మహత్య

- పోలీసులు ఫిర్యాదును తిరస్కరించారని అఘాయిత్యం
- మధ్యప్రదేశ్‌లో ఘటన

**ఖార్గోన్, డిసెంబర్ 22:** లైంగికదాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే ఆరోపణలతో ఓ బాలిక (16) ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో చోటుచేసుకున్నది. బాలిక మృతి తర్వాత నిందితుడు బచ్చూ సుఖ్‌రాం బుందేలా (28)ను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ నెల 16న ఖార్గోన్ జిల్లాకేంద్రానికి 75 కి.మీ. దూరంలో ఉన్న మహేశ్వర్ నుంచి బాలిక.. గ్రామానికి వెళ్తుండగా బుందేలా ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి ఈడ్చుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడని ఏఎస్పీ శశికాంత్ కాంకనే తెలిపారు. బాలిక శుక్రవారం ఇంట్లోనే పురుగుమందు తాగిందని, జిల్లాకేంద్రంలోని దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిందని చెప్పారు. పాక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు బుందేలాను అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. మరోవైపు, లైంగికదాడి జరిగిందని, నిందితుడిపై ఫిర్యాదు చేసేందుకు మూడుసార్లు పోలీస్



స్టేషన్‌కు వెళ్లినా పోలీసులు పట్టించుకోలేదని బాలిక తండ్రి ఆరోపించారు. ఫిర్యాదు తీసుకోకుండా, కుమార్తె ప్రవర్తన గురించి ప్రశ్నించారని అన్నారు. వాంగ్మూలాన్ని రికార్డు చేసుకొనేందుకు ప్రయత్నించిన మహిళా పోలీసులకు.. బాలిక, ఆమె తండ్రి సహకరించలేదని ఏఎస్పీ చెప్పారు. బాలిక మరణ వాంగ్మూలం ప్రకారం కేసు విచారణ చేపడుతున్నామని ఎస్పీ ఎస్కే పాండే తెలిపారు. బాలిక కుటుంబసభ్యులు పోలీసులపై చేసిన ఆరోపణల మీద కూడా దర్యాప్తు చేస్తామని పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

**కొత్తగూడెం క్రైం:** ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో ఇన్ఫార్మర్ నెపంతో ఓ గ్రామస్తుడిని హతమార్చినట్టు తెలుస్తున్నది. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా బాందే పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉలియాకు చెందిన రంజిత్ నిమ్మ అనే వ్యక్తిని మావోయిస్టులు శనివారం గ్రామం నుంచి అపహరించారు. హత్య చేసి, అదే గ్రామ సమీపంలోని రోడ్డు పక్కన మృతదేహాన్ని వదిలివెళ్లారు. ఇన్ఫార్మర్ నెపంతో మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు ధ్రువీకరించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 23 సంస్థలపై ఇప్పటికీ పేచీ

- పునర్విభజనచట్టం స్ఫూర్తికి భిన్నంగా ఏపీ వైఖరి
- షెడ్యూల్డ్ సంస్థల విభజనపై అడుగడుగునా అడ్డంకులు
- 'దిల్' ఎస్ఎఫ్‌సీ భూముల్లో వాటా కావాలని పట్టు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర విభజన నాటినుంచి ఏపీ ప్రభుత్వం పునర్విభజన చట్టం-2014 స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నది. చట్టాన్ని తనకు తోచిన రీతిలో సూత్రీకరిస్తూ మడతపేచీలు పెడుతుండటంతో ఐదున్నరేండ్లుగా విభజన సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. దీంతో పలు విషయాలపై తెలంగాణ ప్రభుత్వానికి విధానపరమైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితి తలెత్తుతున్నది. ప్రజలతో దగ్గర సంబంధాలు ఉండే 9వ షెడ్యూల్‌కు చెందిన 23 సంస్థల విభజన కొలిక్కిరాలేదు. ఏపీ పునర్విభజన చట్టం-2014 పార్లమెంట్‌లో ఆమోదంపొందాక అపాయింటెడ్ డేకు ముందు 2014 మే 30న షెడ్యూల్ 9 సంస్థల విభజనపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి షీలాభిడే అధ్యక్షతన ఏకే గోయల్, కే నరసింహమూర్తి, కేవీ రావు సభ్యులుగా ఉమ్మడి ఏపీ ప్రభుత్వం కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ షెడ్యూల్ 9 లోని 89 సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాలను పూర్తిచేయాలి. 2015 ఆగస్టు 31 నాటికి 59 సంస్థలను విభజిస్తూ ఇరురాష్ట్రాలకు తెలియజేసింది. షీలాభిడే కమిటీ ఆస్తులు, అప్పుల పంపకాలు మాత్రమేచేస్తే తాము అంగీకరించబోమని, ఉద్యోగులను కూడా విభజించాలంటూ లేఖరాసి అప్పటి ఏపీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు కమిటీ పనికి అడ్డుతగిలారు. వాస్తవానికి ఉద్యోగుల విభజనపై అప్పటికే కమలానాథన్ కమిటీ ఏర్పాటై పనిచేస్తున్నది. ఏపీ సీఎస్ పేచీతో కొంతకాలం ఆయా సంస్థల విభజన పని నిలిచిపోయింది. విభజన వివాదాలు తలెత్తిన నేపథ్యంలో నాటి తెలంగాణ సీఎస్ రాజీవ్‌శర్మ.. ప్రతి అంశాన్ని చట్టం వెలుగులో చూసి, ఏపీ కొర్రీలకు అడుగడుగునా చెక్‌పెట్టారు. సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలకు ముందు బోర్డులను ఏర్పాటుచేయాలని, ఇందులో తెలంగాణ నుంచి 2, ఏపీ నుంచి ఇద్దరు, కేంద్రం నుంచి ఒకరిని నామినేట్ చేయాలని కేంద్రాన్ని కోరారు. సెక్షన్ 71 కింద బోర్డు సభ్యులను నియమించడానికి అవకాశం ఉన్నప్పటికీ కేంద్రం ముందుకు రాలేదు. దాదాపు ఏడాదికాలం హోల్డ్‌లో ఉన్న షీలాభిడే కమిటీకి కేంద్రం ఉద్యోగుల విభజన బాధ్యతను కూడా అప్పగించింది. ఏపీకి చెందినవారే డైరెక్టర్లుగా ఉన్న ఆర్టీసీ, స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ తదితర సంస్థల విభజనపై షీలాభిడే కమిటీ ఇచ్చిన రికమండేషన్లు పూర్తిగా వ్యతిరేకంగా ఉండటంతో తెలంగాణ అంగీకరించలేదు.

**హెడ్‌క్వార్టర్‌కు విపరీతార్థాలు**

హెడ్‌క్వార్టర్ అంటే సంస్థ చైర్మన్, ఎండీ కూర్చునే కార్యాలయం మాత్రమేనని విభజన చట్టంలో స్పష్టంగా ఉన్నది. కానీ ఏపీ మాత్రం ఆ పదానికి విపరీతార్థాలు తీస్తూ ఆయా సంస్థలకు హైదరాబాద్‌లోఉన్న ఆస్తులన్నీ హెడ్‌క్వార్టర్ కిందకే వస్తాయంటూ పేచీపెట్టింది. సెక్షన్ 53 ప్రకారం హెడ్‌క్వార్టర్ అంటే కేవలం శాఖాధిపతి కూర్చొని విధులు నిర్వహించే కార్యాలయమేనని కేంద్రం ఆ తర్వాత కూడా స్పష్టం చేసింది. 68 సంస్థలను విభజిస్తూ షీలాభిడే కమిటీ 2019 జనవరి 31వ తేదీ నాటికి రికమండేషన్స్ చేస్తే.. ఏపీ ఇందులో కేవలం 44 సంస్థల విభజనను మాత్రమే అంగీకరించింది. వివాదంలో ఉన్న సింగరేణికి చెందిన ఏపీ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ పూర్తిగా తమకే చెందుతుందని ఏకపక్షంగా జీవో కూడా విడుదలచేసింది. విలువైన భూములు, ఆస్తులు ఉన్న సంస్థలపై ఏపీ కావాలని పేచీలు పెడుతున్నది. ముఖ్యంగా దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (దిల్) ఆధీనంలో హైదరాబాద్‌లో దాదాపు 5 వేల ఎకరాల విలువైన భూముల్లో తమకు వాటా కావాలంటూ నాటి చంద్రబాబు ప్రభుత్వం కావాలని కొర్రీలు పెట్టింది. అలాగే ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్‌భవన్, ఆర్టీసీకి హైదరాబాద్‌లో ఉన్న ఆస్తులన్నింటిలో వాటా కావాలని డిమాండ్ చేస్తున్నది. ఇలా ఏకంగా 14 సంస్థలపై ఈ తరహాలో పేచీలు పెట్టి కూర్చున్నది. అలాగే విద్యుత్ సంస్థల విభజనను అడ్డుకుంటున్నది. స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన దాదాపు 600 ఎకరాల భూమిలో, ఏవియేషన్ కార్పొరేషన్‌లో తెలంగాణకు చెందిన ఎల్ఐసీ నిధుల్లో వాటా కావాలంటున్నది. ఆదాయం వచ్చేలా కన్పిస్తే తనకు చెందుతుందని, అప్పులు అయితే తెలంగాణవి అంటూ ఏపీ వితండవాదం చేస్తూ విభజన సమస్యలను జఠిలం చేస్తున్నది.

## 5,000 కోట్లు ఎగ్గొట్టిన సంగతి తేల్చండి!

రాజధాని మార్పు విషయంలో చంద్రబాబు, సుజనాచౌదరి తీరుపై ఎంపీ విజయసాయి ట్వీట్

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం చంద్రబాబు, బీజేపీ ఎంపీ సుజనాచౌదరిపై వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా మరోసారి మండిపడ్డారు. 'అమరావతిలో రాజధాని నిర్మాణాన్ని ఎంత సాగదీస్తే భూముల విలువ అంత పెరుగుతుందని చంద్రబాబు స్కెచ్ వేశారు. అందుకే ఐదేండ్లలో నాలుగు తాత్కాలిక భవనాలు నిర్మించి, గ్రాఫిక్స్‌తో కాలం వెళ్లబుచ్చారు. ఇప్పుడు ప్రపంచస్థాయి రాజధాని తరలిస్తే ఎలా అని పెడబొబ్బలు పెడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు' అంటూ బాబు తీరును తప్పుపట్టారు. 'రాజధాని మార్పు అంత తేలిక కాదని సుజనాచౌదరి సణుగుతున్నారు. బ్యాంకులకు ఎగ్గొట్టిన 5,000 కోట్ల సంగతి ముందుతేల్చి, రాజధాని గురించి మాట్లాడితే బాగుంటుందని ప్రజలు అంటున్నారు. అమరావతిలో కొన్న 300 ఎకరాలకు పాత ధర కూడా వచ్చే అవకాశం లేదని నిద్రపట్టడం లేదు కాబోలు' అంటూ బీజేపీ ఎంపీ సుజనాచౌదరిని ట్విట్టర్‌లో విజయసాయిరెడ్డి విమర్శించారు.

# యువతికి నిప్పుపెట్టిన ప్రియుడి కుటుంబం

- 80 శాతం కాలినగాయాలతో దవాఖానలో చికిత్స
- ఛత్తీస్‌గఢ్‌లో ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి

**రాయపూర్:** ఓ యువతిపై ఆమె ప్రియుడి కుటుంబసభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించిన ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు 80 శాతం కాలినగాయాలతో దవాఖానలో జీవన్మరణ పోరాటం చేస్తున్నది. 20 ఏండ్ల సరస్వతి సోన్వాణి, లల్లు సత్నామి ప్రేమికులు. ఏదో విషయంపై మాట్లాడాలంటూ ప్రియురాలు సరస్వతిని ఈ నెల 18న ఖొల్వా గ్రామంలోని ఇంటికి రావాలని ప్రియుడు పిలిచాడని రాయపూర్ గ్రామీణ ఏఎస్పీ తర్కేశ్వర్ పటేల్ తెలిపారు. ప్రియుడి ఇంటికి చేరుకోగా, ఆ సమయంలో సత్నామి లేడని, అతని తల్లిదండ్రులు, అన్నావదిన కలిసి యువతిని కొట్టారని చెప్పారు. ఆ తర్వాత కిరోసిన్ పోసి నిప్పంటించినట్టు యువతి సోదరుడు ఫిర్యాదుచేశారని పేర్కొన్నారు. సరస్వతికి 80 శాతం వరకు కాలినగాయాలు కావడంతో అభన్‌పూర్ పట్టణంలోని ఓ దవాఖానకు తరలించినట్టు తెలిపారు. శనివారం అక్కడనుంచి రాయపూర్ దవాఖానకు తరలించగా, హాస్పిటల్‌వర్గాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటకొచ్చిందని ఏఎస్పీ వివరించారు. యువతి సోదరుడి ఫిర్యాదుమేరకు సత్నామితోపాటు అతని తల్లిదండ్రులు, అన్నావదినపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేశామని, వారిని అరెస్టు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు.



# రెండోసారి అధ్యక్ష పీఠంపై అష్రఫ్‌ఘనీ

- మెజార్టీ సాధించినట్టు ప్రకటించిన ఆఫ్ఘనిస్థాన్ ఎన్నికల అధికారులు
- ఆమోదించేది లేదంటున్న ప్రధాన ప్రత్యర్థి అబ్దుల్లా అబ్దుల్లా

**కాబూల్:** ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు అష్రఫ్‌ఘనీ గెలుపు సొంతం చేసుకొన్నారు. రెండోసారి ఆఫ్ఘన్ అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకొనేందుకు కావాల్సిన మెజార్టీ సాధించినట్టు ఆ దేశ ఎన్నికల అధికారులు ఆదివారం ప్రాథమిక ఫలితాలను ప్రకటించారు. అష్రఫ్‌ఘనీకి 50.64%ఓట్లు రాగా, ప్రధాన ప్రత్యర్థి అబ్దుల్లా అబ్దుల్లాకు 39.52 శాతం ఓట్లు పోలయ్యాయని ఆఫ్ఘనిస్థాన్ స్వతంత్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అధ్యక్ష పదవికి సెప్టెంబర్ 28 న ఎన్నికలు జరిగాయి. తుది ఫలితాలు ప్రకటించడానికి ముందుగా ఎన్నికలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతిపక్ష అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ సమయం ఇచ్చింది. తుది ఫలితాలు మరికొన్ని వారాల్లో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఫలితాలు ప్రకటించిన వెంటనే స్పందించిన అబ్దుల్లా అబ్దుల్లా.. ఎన్నికలపై ఫిర్యాదు చేయనున్నట్టు ప్రకటించారు. 'మా చట్టబద్ధమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ మోసపూరిత ఓటు ఫలితాన్ని మా బృందం అంగీకరించదని ప్రజలు, మద్దతుదారులు, ఎన్నికల కమిషన్‌తోపాటు మా అంతర్జాతీయ మిత్రులకు మరోసారి స్పష్టంచేయాలనుకొంటున్నామ'ని పేర్కొన్నారు. ప్రాథమిక ఫలితాలు అక్టోబర్ 19న విడుదల చేయాల్సి ఉండగా, సాంకేతిక సమస్యలతోపాటు పలువురు అభ్యర్థుల ఆరోపణల మధ్య వాయిదాపడ్డాయి. నిజాయితీ, విధేయత, బాధ్యత, విశ్వాసంతో మా విధులను పూర్తిచేశామని ఐఈసీ చైర్మన్ వుమన్ హవా ఆలం నురిస్తాని చెప్పారు. ప్రజాస్వామ్యం బలపడాలని కోరుకొంటున్నందున ప్రతీ ఓటును గౌరవించామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాథమిక ఫలితాలు అమెరికా-తాలిబన్ల మధ్య చర్చల ఫలితం కోసం ఇప్పటివరకు ఆత్రంగా ఎదురుచూస్తున్న ఆఫ్ఘన్లపై అదనపు అనిశ్చితిని పెంచాయని చెప్పవచ్చు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు, ఒక ఓటర్ ఒకటి కన్నా ఎక్కువ ఓట్లు వేయకుండా అడ్డుకొనేందుకు జర్మన్ సంస్థ బయోమెట్రిక్ యంత్రాలను సరఫరా చేసింది.

# కేసీఆర్ లౌకికవాది

మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణకు కేసీఆర్‌లాంటి లౌకికవాది ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టమని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్ పేర్కొన్నారు. పౌరసత్వ చట్ట సవరణపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని కాంక్షిస్తూ.. ఆదివారం తన నివాసంలో అక్బర్ హుస్సేన్.. 'గైర్వీ షరీఫ్, బుర్దాషరీఫ్, అయతా-ఉ-కరీమా' ప్రార్థనలను నిర్వహించారు. సీఏఏ విషయంలో తెలంగాణ సమాజం, ముఖ్యంగా ముస్లింలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అన్నారు.కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్, మైనార్టీ కమిషన్ చైర్మన్ కమరుద్దీన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, వక్ఫ్‌బోర్డు సభ్యుడు అఢ్వావహీద్, టీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అహ్మద్‌హుస్సేన్, సత్తార్, షాహిద్, బాబా, గౌస్, సయ్యద్ అఫ్జల్ హుస్సేన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
చిత్రం
[కరీంనగర్]
సోమవారం 23 డిసెంబర్ 2019

# హ్యాట్రిక్ కోసం..


జీఆర్ కృష్ణ, దిల్‌రాజు, రాజ్‌తరుణ్

రాజ్‌తరుణ్, షాలినిపాండే జంటగా నటిస్తున్న చిత్రం 'ఇద్దరిలోకం ఒకటే'. దిల్ రాజు సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. జీఆర్ కృష్ణ దర్శకుడు. ఈ నెల 25న విడుదల చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ 'దర్శకుడు కృష్ణ చెప్పిన ఐడియా బాగా నచ్చింది. తొలుత కొందరి హీరోల పేర్లు అనుకున్నాం. ఈ కథ రాజ్‌తరుణ్‌కు నచ్చిందని దర్శకుడు నాతో చెప్పడంతో అతన్ని తీసుకున్నాం. కథానాయిక షాలిని పేరును శిరీష్ సూచించాడు. ఆమె చేరికతో ఈ సినిమాకు కొత్త లుక్ వచ్చింది. ఫస్టాఫ్ చూసిన తర్వాత చిన్న మార్పులు చేయమనిదర్శ కుడికి చెప్పాను. అదే విధంగా చేసి చూపించాడు. ఫైనల్ కాపీ చూసి దర్శకుడికి షేక్ హ్యాండ్ ఇచ్చి బయటకు వచ్చేశాను. కథానుగుణంగా సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. క్లైమాక్స్ ఘట్టాలుహృదయాన్ని స్పృశిస్తాయి. ఎఫ్-2, మహర్షి తర్వాత ఈ సినిమా సక్సెస్ అయితే మా సంస్థ హ్యాట్రిక్ సాధించినట్లే' అన్నారు. 'అందమైన ప్రేమకథా చిత్రమిది. హృదయాన్ని తడిమే భావోద్వేగాలుంటాయి.థి యేటర్‌లో సినిమా చూసి ఆనందించండి. పైరసీని ప్రోత్సహించవొద్దు' అని రాజ్‌తరుణ్‌తెలిపా రు. పుట్టుక నుంచి చివరి వరకు ఇద్దరు వ్యక్తుల ప్రయాణమే ఈ చిత్ర కథ అని దర్శకుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.


శ్రీసింహా, కీరవాణి, రాజమౌళి, రితేష్‌రానా, అతుల్యచంద్ర, చెర్రి, కాలభైరవ

# 'మత్తువదలరా' అందరికీ నచ్చుతుంది

'కొత్తగా దర్శకత్వం చేయాలనుకునే వారందరికి 'మత్తు వదలరా' చిత్రం ఓ మంచి ఉదాహరణ. నిర్మాత నమ్మి డబ్బులు పెట్టాలంటే మీ మీద వాళ్ళకు కాన్ఫిడెన్స్ కలగాలి. ఈ సినిమా దర్శకుడు రితేష్‌రానా నిర్మాతకు నమ్మకం కలిగించి ఈ చిత్ర దర్శకత్వ అవకాశాన్ని సంపాదించాడు. రితేష్ ఐడియా నాకు బాగా నచ్చింది' అన్నారు ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి. సంగీత దిగ్గజం కీరవాణి తనయుడు శ్రీసింహా కథానాయకుడిగా అరంగేట్రం చేస్తున్న చిత్రం 'మత్తు వదలరా'. రితేష్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మాతలు. కీరవాణి పెద్ద కుమారుడు కాలభైరవ స్వరాల్ని అందిస్తున్నారు. ఈ నెల 25న చిత్రం ప్రేక్షకులముందుకురానుంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ ' ఈ సినిమా చూశాను. తీపి కారం ఒకేసారి తిన్నట్లు అనిపించింది. చూస్తున్న కొద్దీ సినిమా ఎంతో నచ్చేసింది. ప్రతి ఫ్రేము నన్ను ఆకట్టుకుంది. సింహా, కాలభైరవకు చక్కటి భవిష్యత్తు వుంది. ఈ నెల 25న ప్రేక్షకులతో కలిసి మరోసారి ఈ సినిమా చూస్తాను. ఈ చిత్ర నిర్మాత చెర్రి ఎంతో ప్లానింగ్ వున్న వ్యక్తి. ఎలాంటి సమస్యకైనా పరిష్కారం చూపిస్తాడు. అందుకే చెర్రి అంటే నాకు చాలా ఇష్టం' అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ 'మా పిల్లల్ని నేను ఎప్పుడూ తిడుతూ ఎంకరేజ్ చేస్తుంటాను. కానీ ఇప్పుడు నా తనయులను చూస్తుంటే గర్వంగా వుంది' అని తెలిపారు. కాలభైరవ మాట్లాడుతూ ' ఎప్పటి నుంచో సంగీత దర్శకుడిని కావాలనేది నా డ్రీమ్. ఈ సినిమాతో నా కల తీరింది' అన్నారు. నిర్మాత చెర్రి మాట్లాడుతూ 'దర్శకుడు కథ చెప్పగానే నచ్చింది. 'రంగస్థలం' షూటింగ్‌లో బిజీగా వుండటం వల్ల ఈ సినిమా పట్టాలెక్కడం ఆలస్యమైంది. తప్పకుండా చిత్రం చూసిన వాళ్లంతా కొత్తదనంతో కూడిన థ్రిల్ ఫీలవుతారు' అన్నారు. శ్రీసింహా మాట్లాడుతూ 'అందరూ కొత్తవాళ్లం కలిసి నిర్మించిన సినిమా ఇది. మాపై నమ్మకం వుంచిన నిర్మాతకు కృతజ్ఞతలు అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో పాటలు, హీరో, హీరోయిన్స్, రొమాన్స్ లేకున్నా నిర్మాత కథ నచ్చి, కథలో ఎటువంటి మార్పు లేకుండా నిర్మించారు' అన్నారు. ఈ కార్యకమంలో గుణ్ణం గంగరాజు, నరేష్ ఆగస్త్య, అతుల్య చంద్ర, సత్య, సినిమాటోగ్రఫర్ సురేష్ సారంగం, క్రియేటివ్ హెడ్: థోమస్‌జై సాహిత్యం: రాకేందుమౌళి, లైన్ ప్రొడ్యూసర్: పి.టి.గిరిధర్ రావుతదిత రులు పాల్గొన్నారు.

# ఆది సస్పెన్స్ థ్రిల్లర్


ఆదిసాయికుమార్

యువ హీరో ఆదిసాయికుమార్ జన్మదినం నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన కొత్త సినిమా వివరాల్ని ప్రకటించారు. మహంకాళి మూవీస్ పతాకంపై మహంకాళి దివాకర్ నిర్మించనున్న ఈ చిత్రానికి జి.బి.కృష్ణ దర్శకత్వం వహిస్తారు. 'సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కనున్న చిత్రమిది. జనవరిలో షూటింగ్ మొదలుపెడతాం. ఆదిసాయికుమార్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసి వేసవి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం' అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి నిర్మాణ, నిర్వాహణ: శంకర్, రచన-దర్శకత్వం: జీబీ కృష్ణ.

అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్ మొదలుకొని అగ్రనటీనటులందరితో సినిమాలు చేశారు దర్శకనిర్మాత బొకాడియా. సల్మాన్‌ఖాన్, ప్రియాంకచోప్రాతో పాటు ఎందరో స్టార్స్‌ను చిత్రసీమకు పరిచయం చేశారాయన. ఆజ్‌కా అర్జున్, త్యాగీ, మేరే సజ్‌నా సాత్ నిభానాతో పాటు పలు విజయవంతమైన చిత్రాల రూపకర్తగా పేరుప్రఖ్యాతుల్ని సొంతం చేసుకున్నారు. తొలిసారి తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేస్తూ స్వీయ దర్శకత్వంలో బొకాడియా రూపొందిస్తున్న చిత్రం 'నమస్తే నేస్తమా'. శ్రీరామ్, ఈషానియా మహేశ్వరి, బ్రహ్మానందం కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. జనవరి 3న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో బొకాడియా పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..


బొకాడియా

# తెలుగులో నవ్యమైన సినిమాలు నిర్మిస్తాను

బాలీవుడ్‌లో అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్, షారుఖ్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అజయ్‌దేవ్‌గణ్ శ్రీదేవి, ఐశ్వర్యరాయ్‌తో పాటు అగ్ర తారాగణంతో అరవైకి పైగా చిత్రాల్ని నిర్మించాను. రజనీకాంత్‌తో హిందీలో 'ఫూల్ బనే అంగారే, త్యాగీ, ఇన్‌సానియత్ కా క్యా హోగాతో పాటు మరో రెండు సినిమాల్ని రూపొందించాను. నాకున్న మంచి స్నేహితుల్లో ఆయన ఒకరు. దర్శకుడిగా నా తొలి సినిమా 'ప్యార్ జుక్తా నహీ'ని అమితాబ్‌బచ్చన్‌తో రూపొందించాను. నేను ఎవరి దగ్గర అసిస్టెంట్‌గా పనిచేయలేదు. కథ, డైరెక్టర్ వివరాలు అడగకుండానే నాతో అమితాబ్ సినిమా చేయడానికి ఒప్పుకున్నారు. 'బీవీ హోతో హైసీ' సినిమాతో సల్మాన్‌ఖాన్‌ను మా సంస్థ ద్వారానే పరిచయం చేశాను. దక్షిణాదికి చెందిన మణివణ్ణన్, బాపయ్య, చంద్రశేఖర్‌తో పలువురు దర్శకులు మా సంస్థలో సినిమాలు చేశారు. అత్యంత వేగంగా యాభై సినిమాలు పూర్తిచేసిన నిర్మాతగా నాకు గుర్తింపు ఉంది.

**తేరీ మెహర్బానియా స్ఫూర్తితో**

దర్శకనిర్మాతగా తెలుగులో ఇదే నా తొలి సినిమా. నటులతో రూపొందించిన సినిమాలు పరాజయం పాలయ్యాయి కానీ జంతు ప్రధాన కథాంశాలతో తెరకెక్కిన చిత్రాలు ఎప్పుడూ ఫెయిలవ్వలేదు. కుక్కను విశ్వాసం గల జంతువుగా భావిస్తుంటారు. గతంలో కుక్క ప్రధాన పాత్రలో హిందీలో 'తేరీ మెహర్బానియా' సినిమా చేశాను. ఆ సినిమా స్ఫూర్తితో 'నమస్తే నేస్తమా' చిత్రాన్ని రూపొందించాను. ఓ నిజాయితీపరుడైన పోలీస్ అధికారి మరణానికి కుక్క ఎలా సాక్షిగా నిలిచింది? ఒకే చోట పుట్టి విడిపోయిన రెండు కుక్కలు ఎలా కలుసుకున్నాయి? పోలీస్‌ను చంపినవారిపై అవి ఏ విధంగా ప్రతీకారం తీర్చుకున్నాయన్నదే ఈ చిత్ర ఇతివృత్తం. బ్రహ్మానందం, నాజర్, తాగుబోతు రమేష్, షాయాజీషిండేతో పాటు పలువురు సీనియర్ నటులు కీలక పాత్రల్ని పోషించారు. డాగ్ ట్రైనర్‌గా బ్రహ్మానందం పాత్రచిత్రణ, నటన ప్రధానాకర్షణగా నిలుస్తాయి. కుక్కలపై చిత్రీకరించిన సన్నివేశాలు, అవి చేసే సాహసాలు ఆకట్టుకుంటాయి. సీనియర్ సంగీత దర్శకుడు బప్పిలహరి అందించిన రెండు పాటలు అలరిస్తాయి. చరణ్ అర్జున్ మరో రెండు గీతాల్ని స్వరపరిచారు.

**తెలుగు సినిమాలు చేస్తా..**

ఇతర ఇండస్ట్రీలతో పోలిస్తే నిర్మాణం, విజయాలు, థియేటర్ల పరంగా తెలుగు సినీ పరిశ్రమ మంచి స్థితిలో ఉంది. కథ, కథనాలు అడగకుండానే తెలుగు సినిమాల్ని ఇతర భాషల్లో రీమేక్ చేయడానికి సిద్ధపడుతున్నారు. భవిష్యత్తులో నవ్యమైన ఇతివృత్తాల ఆధారంగా తెలుగులో నూతన దర్శకులతో సినిమాలు చేస్తాను. ఏడాదికి మూడు, నాలుగు సినిమాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

**స్టార్స్‌తో సినిమా కష్టం**

అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్‌తో పాటు అగ్ర నటీనటులందరితో ఇప్పటికీ మంచి అనుబంధం కొనసాగుతున్నది. వారు నన్ను గౌరవిస్తుంటారు. వారితో సినిమాలు చేయడానికి సిద్ధమే. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం నటుల పారితోషికాలు పెరిగాయి. స్టార్స్‌తో సినిమాలంటే సంవత్సరాలు సమయం పడుతుంది. ఈ కొత్త పంథాలో నేను సినిమాలు చేయలేను. ప్రస్తుతం హిందీలో మా సంస్థపై రెండు చిత్రాల్ని నిర్మిస్తున్నాను.


సుశాంత్

# ఇచ్చట వాహనములు నిలుపరాదు

సుశాంత్ కథానాయకుడిగా 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' పేరుతో ఓ చిత్రం తెరకెక్కనుంది. ఎస్.దర్శన్ దర్శకుడు. యథార్థ సంఘటనలను ఆధారంగా చేసుకొని రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్ర టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను శనివారం చిత్ర బృందం విడుదల చేసింది. ఇందులో ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సైన్‌బోర్డ్‌తో పాటు ఓ బైక్, దానిపై గులాబీ పువ్వు కూడా ఉంది. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుంది. ఏఐ స్టూడియోస్, శాస్త్రా మూవీస్ పతాకాలపై రవిశంకర్‌శాస్త్రి, హరీష్ కోయిలగుండ్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్నందిస్తున్నారు. ఎం.సుకుమార్ సినిమాటోగ్రఫీ సమకూర్చుతున్నాడు.


సి.కల్యాణ్, బాలకృష్ణ, వేదిక

# వినోదంతో పాటు విజ్ఞానం

'కథను నమ్మి మేము చేసిన మంచి ప్రయత్నాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తుండటం ఆనందంగా ఉంది. హీరోగా నేను ఈ సినిమాలో కొత్తగా కనిపించానని ప్రశంసిస్తున్నారు. సకుటుంబసపరివార సమేతంగా చూడదగ్గ సినిమా ఇదని అభినందిస్తున్నారు' అని అన్నారు బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'రూలర్'. కె.ఎస్. రవికుమార్ దర్శకుడు. హ్యాపీ మూవీస్ పతాకంపై సి.కల్యాణ్ నిర్మించారు. వేదిక, సోనాల్ చౌహాన్ కథానాయికలు. ఇటీవల ఈ చిత్రం ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం విజయోత్సవ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ 'భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు చేయడానికి ఈ విజయం ప్రోత్సాహాన్ని అందించింది. 'పరమవీరచక్ర', 'జైసింహా' తర్వాత సి.కల్యాణ్‌తో నేను చేసిన మూడో సినిమా ఇది. కమర్షియల్ సినిమాలకు ఆదరణ పెరుగుతున్న ఈ రోజుల్లో విలువలతో కూడిన మంచి కథల్ని ప్రేక్షకులకు అందించడానికి ప్రయత్నిస్తుంటారాయన. మా కలయికలో వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించాలనే తపనతో చేసిన ఈ చిత్రం ఆబాలగోపాలాన్ని అలరిస్తుంది' అని చెప్పారు. ''జై సింహా' తర్వాత అదే కాంబినేషన్‌లో మేము చేసిన సినిమా ఇది. ఆ సినిమాకు మించి విజయాన్ని అందుకోవాలనే ఆలోచనతో రాజీపడకుండా రూపొందించాం. ప్రేక్షకులు పెద్ద విజయాన్ని అందించడం ఆనందంగా ఉంది. సినిమా బాగుందని చాలా మంది ఫోన్ చేసి అభినందిస్తున్నారు' అని సి.కల్యాణ్ చెప్పారు. నటుడిగానే కాకుండా బాలకృష్ణ వ్యక్తిత్వానికి తాను అభిమానినని, రైతుల గురించి మంచి సందేశంతో ఈ సినిమాను రూపొందించామని వేదిక చెప్పింది. బాలకృష్ణతో నటించాలనే తన కల ఈ సినిమాతో తీరిందని రఘు కారుమంచి అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి మురళి, నాగినీడు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


విక్కి, తమన్, సుకుమార్, సాయితేజ్, రాశీఖన్నా, మారుతి, బన్నీవాస్

# నవ్వుల పండగ!

''సినిమా అంత బాధ కనిపిస్తుంది. కానీ ప్రేక్షకులు మాత్రం నవ్వుతూ ఆ ఎమోషన్‌ను ఎంజాయ్ చేస్తారు' అని బన్నీవాస్ నాతో అన్నారు. అతడు చెప్పిన మాట వాస్తవమేనని సినిమా చూసిన తర్వాత అర్థమైంది. నవ్విస్తూనే హృదయాల్ని హత్తుకున్నది' అని అన్నారు ప్రముఖ దర్శకుడు సుకుమార్. సాయితేజ్, రాశీఖన్నా జంటగా నటించిన చిత్రం 'ప్రతి రోజూ పండగే'. మారుతి దర్శకుడు. బన్నీవాస్ నిర్మించారు. ఈ చిత్ర విజయోత్సవ వేడుక ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 'మారుతి పరిణితితో కూడిన కథతో అద్భుతంగా సినిమాను రూపొందించారు. మేనమామల పోలికలు సాయితేజ్‌లో ఎక్కువగా కనిపిస్తాయి. మెగాఫ్యామిలీకి చక్కటి రిప్రజెంటెటివ్ అతడు' అని అన్నారు.సాయితేజ్ మాట్లాడుతూ ' కెరీర్‌లో నిలిచిపోయే మంచి సినిమాను మారుతి నాకు ఇవ్వడం ఆనందంగా ఉంది. నిడివి గురించి ఆలోచించకుండా కథను నమ్మి ఈ సినిమా చేశాను' అని తెలిపారు. 'సుకుమార్ ప్రారంభించిన జీఏ2 సంస్థ విజయాలతో దూసుకుపోతున్నది. ఈ సినిమాలోని కథ, కథనాలు పాత్రలు, భావోద్వేగాలతో ప్రతి ఒక్కరూ సహానుభూతి చెందుతున్నారు' అని బన్నీ వాస్ అన్నారు. మారుతి మాట్లాడుతూ 'థియేటర్‌లలో ప్రేక్షకుల స్పందన చూస్తుంటే నవ్వించాలనే కసి ఇంకా పెరుగుతున్నది'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమన్, రావురమేష్, పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




